V3 NEWS



www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

శనివారం
05-10-2024

సంపుటి : 01 | సంచిక : 153 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ
CMD



2

## భౌగోళిక అనిశ్చితుల వేళ

- భారత్ 7 శాతం వృద్ధి రేటు నమోదు
- దేశంలో పెట్టుబడులకు ఇదే సరైన సమయం
- కౌటిల్య ఆర్థిక సదస్సులో ప్రధాని మోదీ

మరిన్ని తాజా వార్తల కోసం **స్కాన్** చేయండి



## నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 114 | ₹ 136 |
| **స్కిన్** | **స్కిన్ లెస్** |
| ₹ 197 | ₹ 224 |



### స్కిల్ యూనివర్సిటీ తరహాలో

# స్పోర్ట్స్ వర్సిటీ

**2036 ఒలింపిక్స్ ను దృష్టిలో పెట్టుకొని పాలసీని సిద్ధం చేయాలి**

- హైదరాబాదులోని అన్ని ప్రధాన స్టేడియాలను ఒకే హబ్ గా తీర్చిదిద్దాలి
- ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీ సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

**విశ్వంభర, హైదరాబాద్:**

అద్భుతమైన క్రీడాకారులను తీర్చిదిద్దటంతో పాటు, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తెచ్చేలా కొత్త స్పోర్ట్స్ పాలసీని తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. 2036 ఒలింపిక్స్ ను దృష్టిలో పెట్టుకొని కొత్త స్పోర్ట్స్ పాలసీలో లక్ష్యాలను నిర్దేశించుకోవాలని చెప్పారు. అధికారులు తయారు చేసిన కొత్త పాలసీ ముసాయిదాపై ముఖ్యమంత్రి శుక్రవారం సచివాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వివిధ దేశాలు, ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను ప్రధానంగా చర్చించారు. మిగతా2లో...

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్ కౌంటర్

36 మంది మావోయిస్టులు మృతి

దండకారణ్యంలో ఎదురు కాల్పులు

ఏకే 47 రైఫిల్, ఆయుధాలు స్వాధీనం



2



2

### శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు దంపతులు

దొడ్డు వడ్లకూ రూ.500

## బోనస్ చెల్లించాలి

బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ

2



6

రేవంత్ రెడ్డి మొనగాడు కాదు..

## మోసగాడు అని తేలిపోయింది

- రాహుల్ గాంధీ ఇంటి ముందు ధర్నా చేసి.. రుణమాఫీ చేయిస్తా
- తొర్రూరు రైతు ధర్నాలో హరీశ్‌రావు



9


## రూ. వెయ్యి కోట్ల రుణం తీసుకుని.. మూసీ ప్రక్షాళన వద్దంటారా?

రాష్ట్రప్రగతికి అడ్డుపడే రాజకీయాలతో ప్రజలకు నష్టం

పదేళ్ల విధ్వంసాన్ని సరిదిద్దుతున్నాం..

సమ్మిళత అభివృద్ధి దిశగా సాగుతున్నాం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

విశ్వంభర V3 NEWS

## శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు దంపతులు

**విశ్వంభర, తిరుమల:** తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. తిరుమలలోని బేడీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న అనంతరం వెండి పళ్లెంలో పట్టు వస్త్రాలు తీసుకుని శ్రీవారి ఆలయానికి చేరుకున్నారు. పట్టు వస్త్రాలు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. టీటీడీ ఈవో శ్యామలరావు తదితరులు సీఎం వెంట ఉన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్ కౌంటర్

**దంతెవాడ:** ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మరోసారి తుపాకీల మోత మోగింది. నారాయణ్‌పూర్- దంతెవాడ జిల్లాల సరిహద్దుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఈ ఎదురుకాల్పుల్లో ఇప్పటివరకు మృతి చెందిన మావోయిస్టుల సంఖ్య 36కి చేరినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం ఎదురు కాల్పులు కొనసాగుతున్నట్లు సమాచారం. బస్తర్ రేంజ్‌లోని దంతెవాడ- నారాయణ్‌పూర్ జిల్లాల సరిహద్దుల్లో ఉండే అబూజ్‌మాడ్ దండకారణ్యంలోని తుల్‌తులి, నెందూర్ గ్రామాల మధ్య శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఎదురు కాల్పులు జరిగినట్లు బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ మీడియాకు తెలిపారు. అక్కడ మావోయిస్టులు నక్కి ఉన్నారన్న సమాచారంతో చేపట్టిన ఆపరేషన్‌లో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

**బస్తర్ ప్రాంతంలో 170 మందికి పైగా!**


ఈ ఎన్‌కౌంటర్ అనంతరం 30 మంది మావోయిస్టుల మృతదేహాలతో పాటు ఏకే 47 రైఫిల్, ఇతర ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికీ ఆ ప్రాంతంలో అడపాదడపా ఎదురు కాల్పులు కొనసాగుతున్నట్లు ఐజీ తెలిపారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు బస్తర్ ప్రాంతంలో 170 మందికి పైగా మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసులు పేర్కొంటున్నారు.

**17 వేల మంది బలి**

మావోయిస్టుల హింస ప్రజాస్వామ్యానికి సవాలుగా మారిందని ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇప్పటి వరకు 17 వేల మంది బలయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే నక్సల్స్ అంతానికి బలమైన, పకడ్బందీ వ్యూహం అవసరమన్నారు. 2004-14 వ్యవధితో పోలిస్తే 2014-24 మధ్యకాలంలో నక్సల్స్ సంబంధిత ఘటనల్లో 53 శాతం తగ్గుదల నమోదైనట్లు కేంద్రమంత్రి తెలిపారు. 2026 మార్చి నాటికి వామపక్ష తీవ్రవాదం నుంచి దేశాన్ని విముక్తి చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు కేంద్రం కృషి చేస్తోందని చెప్పారు. ఏకకాలంలో భద్రతా కార్యకలాపాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఎన్ఐఏ, ఈడీ వంటి కేంద్ర సంస్థలు మావోయిస్టు హింస నిర్మూలనకు కృషి చేస్తున్నాయని తెలిపారు.

## ప్రభుత్వాన్ని విమర్శిస్తే జర్నలిస్టులపై క్రిమినల్ కేసు పెట్టొద్దు

- ఇది భావ ప్రకటనా స్వేచ్ఛకు విఘాతం
- జర్నలిస్టుపై కేసు విచారణలో సుప్రీం కోర్టు



**ఢిల్లీ:** ప్రభుత్వంపై విమర్శనాత్మక కథనాలు రాసినంత మాత్రన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టడం సరికాదని భారత సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. అలా చేస్తే భావ ప్రకటనా స్వేచ్ఛకు విఘాతం కలిగించినట్లే అవుతుందని స్పష్టం చేసింది. తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ ఓ జర్నలిస్టు వేసిన పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో ఎటువంటి బలవంతపు చర్యలు తీసుకోకుండా మధ్యంతర రక్షణ కల్పించింది. ప్రభుత్వ పాలనా విభాగంలో కుల సమీకరణాలకు సంబంధించి ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన అభిషేక్ ఉపాధ్యాయ్ ఓ కథనం రాశారు. దీనిపై యూపీ పోలీసులతో పాటు వివిధ ప్రాంతాల్లో కేసులు నమోదయ్యాయి. దీనిని కొట్టివేయాలని కోరుతూ అభిషేక్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టీలతో కూడిన ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ''ప్రజాస్వామ్య దేశాల్లో భావవ్యక్తీకరణ స్వేచ్ఛను గౌరవించాలి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) ప్రకారం జర్నలిస్టుల హక్కులకు రక్షణ ఉంటుంది. కేవలం జర్నలిస్టులు రాసిన కథనాలను విమర్శలుగా భావించి, వారిపై క్రిమినల్ కేసులు పెట్టకూడదు'' అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఈ క్రమంలో ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన న్యాయస్థానం.. తదుపరి విచారణ నవంబర్ 5కు వాయిదా వేసింది.

## హరియాణా పోలింగ్‌కు సర్వం సిద్ధం

- నేడు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్

**చండీఘర్:** హరియాణా శాసనసభ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. శనివారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ ఓటింగ్ జరుగుతుంది. ఇందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. మొత్తం 90 అసెంబ్లీ స్థానాలు ఉండగా 1031మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వారిలో 101 మంది మహిళలు ఉన్నారు. హరియాణా సీఎం సైనీలాడ్వా నుంచి పోటీచేస్తుండగా ప్రతిపక్ష నేత భూపిందర్‌సింగ్ హుడా-గర్హి సంప్లాకిలోయి స్థానం నుంచి బరిలో ఉన్నారు. ఎల్లెనాబాద్ నుంచి ఐ ఎన్ ఎల్ డీ అధినేత అభయ్‌సింగ్ చౌతాలా, ఉచనా కలాన్‌లో జేజేపీ చీఫ్ దుష్యంత్ చౌతాలా, జులానాలో మాజీ రెజ్లర్, కాంగ్రెస్ అభ్యర్థి వినేశ్ ఫొగట్ పోటీ చేస్తున్నారు. రెండు కోట్లకు పైగా ఓటర్లు ఉండగా, వారి కోసం 20629 పోలింగ్ కేంద్రాలను ఈసీ ఏర్పాటు చేసింది. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీగా బలగాలను మోహరించారు. ఒకే విడతలో పోలింగ్ జరగనుండగా 8న ఓట్ల లెక్కింపు జరగనుంది. 2019 శాసనసభ ఎన్నికల్లో బీజేపీ 40 స్థానాలు, కాంగ్రెస్ 31 సీట్లు గెలుపొందాయి. అయితే జేజేపీ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బీజేపీకి దాదాపు స్వతంత్రులందరూ మద్దతు తెలిపారు.



# స్కిల్ యూనివర్సిటీ తరహాలో స్పోర్ట్స్ వర్సిటీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ వివిధ ఆటల్లో ప్రతిభ ఉన్న యువతను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడే క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంగా ఎంచుకుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు అనుసరించాల్సిన అత్యుత్తమ విధానాలను క్రీడా పాలసీలో పొందుపరచాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నెలకొల్పనున్న స్పోర్ట్స్ యూనివర్సిటీని యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సూచించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తరహాలోనే స్పోర్ట్స్ యూనివర్సిటీని పీపీపీ మోడల్లో నిర్వహించాలన్నారు. ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేసి ఛైర్మన్‌ను నియమించాలని, యూనివర్సిటీకి స్వయం ప్రతిపత్తి ఉండేలా బాధ్యతలు అప్పగించాలని సూచించారు. స్పోర్ట్స్ యూనివర్సిటీలో దాదాపు 13 కోర్సులు నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. క్రికెట్, హాకీ, ఫుట్బాల్, బాస్కెట్ బాల్, స్విమ్మింగ్, టెన్నిస్, బ్యాడ్మింటన్, షూటింగ్, బాక్సింగ్, రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, అక్వాటిక్స్ లాంటి 14 క్రీడలను స్పోర్ట్స్ హబ్ లో పొందుపరిచారు.

గచ్చిబౌలి స్పోర్ట్స్ స్టేడియం ప్రాంగణంలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించాలని చెప్పారు. దాదాపు 70 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాంగణంలో ఇప్పటికే వివిధ క్రీడలకు రెడీమేడ్ సదుపాయాలున్నాయని, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా వాటిని అధునాతనంగా అప్ గ్రేడ్ చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న ప్రముఖ క్రీడా మైదానాలు, స్టేడియంలు అన్నింటినీ స్పోర్ట్ హబ్ పరిధిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎల్బీ స్టేడియం, హకీంపేట స్పోర్ట్స్ స్కూల్, కోట్ల విజయ భాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియం, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ సైక్లింగ్ వెలోడ్రమ్ లాంటివన్నింటినీ గుర్తించి.. ఒకే గొడుగు కిందకి తీసుకురావాలని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ క్రీడల్లో ప్రతిభావంతులను గుర్తించటం నుంచి వారికి చదువులకు ఆటంకం లేకుండా.. అటు జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయి పోటీలకు అవసరమైన ప్రావీణ్యం నేర్పించే క్రమంలో ఎదురయ్యే ఆటుపోట్లన్నీ పరిష్కరించేలా కొత్త పాలసీ ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మన ప్రాంతంలో ఉన్న భౌగోళిక పరిస్థితులతో పాటు.. మన ప్రాంత యువతకు ఆసక్తి ఉన్న క్రీడలకే ప్రాధాన్యమివ్వాలని అప్రమత్తం చేశారు. దేశ విదేశాల్లో ఉన్న కోచ్లను రప్పించాలని, అక్కడున్న యూనివర్సిటీల సహకారం తీసుకునేలా ఎంవోయూలు చేసుకోవాలని చెప్పారు.

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు ఇచ్చే ప్రోత్సాహకాలకు స్పష్టమైన విధానాన్ని అనుసరించాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఏ స్థాయి పోటీల్లో విజయం సాధించిన వారికి ఎంత ప్రోత్సాహకం అందించాలి, ఎవరికి ఉద్యోగం ఇవ్వాలి.. అనే మార్గదర్శకాలను ఖరారు చేయాలని అధికారులను ఆదేశించారు. ముసాయిదాకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజంటేషన్లను పరిశీలించిన సీఎం పలు మార్పులు చేర్పులను సూచించారు. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, జితేందర్ రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, క్రీడలు, యువజన అభ్యున్నతి శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీం ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# దొడ్డు వడ్లకూ రూ.500 బోనస్ చెల్లించాలి

**విశ్వంభర, హైదరాబాద్:**

రైతులు పండించిన దొడ్డు వడ్లకు కూడా రూ. 500 బోనస్ వెంటనే చెల్లించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం కేవలం సన్న వడ్లకే రూ. 500 బోనస్ ఇస్తామని ప్రకటించడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి. మూసీ ప్రక్షాళన కోసం రూ. లక్షా 50 వేల కోట్లు అంటున్న ముఖ్యమంత్రికి రైతులకు రైతు భరోసాకు, దొడ్డు వడ్ల బోనస్‌కు పైసలు లేవా అని నిలదీశారు. లక్షలాది మంది రైతులకు పంగనామాలు పెడతామంటే ఊరుకోం. వానాకాలం సీజన్ పూర్తవుతున్న రైతుభరోసా ఊసేలేదు. మీ ముదుపుల మూసీ కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఉంటయ్? రైతులకు ఇచ్చేందుకు డబ్బులు లేవా? అని నిలదీశారు. ఇప్పటికైనా అవినీతి ఆలోచనలు మానేసి...రైతులకిచ్చిన హామీలపై దృష్టి పెట్టు. రైతు రుణమాఫీ విషయంలో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరిగినా ఊరుకోం అని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ హెచ్చరించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన హామీల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహారిస్తోందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికలకు ముందు రైతులు పండించే ప్రతి క్వింటాలు ధాన్యానికి రూ. 500 బోనస్ చెల్లిస్తామని ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నిన్న జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలోనూ దొడ్డు వడ్లకు 500 రూపాయల బోనస్, ఈ వర్షా కాలానికి సంబంధించి రైతు భరోసా సాయం పైన తేల్చకుండా కప్పదాటు వైఖరి అనుసరించిన ముఖ్యమంత్రిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కేటీఆర్ నిలదీశారు. అదే విధంగా వానాకాలం సీజన్ పూర్తవుతున్నప్పటికీ ఇప్పటికీ రైతు భరోసా ఊసే ఎత్తటం లేదని ప్రశ్నించారు. వెంటనే దొడ్డు వడ్లకు బోనస్‌తో పాటు రైతు భరోసా చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ బోనస్ విషయంలో ఇచ్చిన హామీని గుర్తు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో చాలా స్పష్టంగా రైతులు పండించే ధాన్యం ప్రతి క్వింటాలుకు రూ. 500 అదనంగా బోనస్ ఇస్తామని ప్రకటించారని కేటీఆర్ గుర్తు చేశారు. గత సీజన్ లో రైతులకు బోనస్ ను చెల్లించకుండా వారిని ఈ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఈ సీజన్ లో కూడా ఇప్పటి వరకు దొడ్డు వడ్లకు బోనస్ కు సంబంధించి ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన లేకపోవటంతో రైతులు అయోమయంలో ఉన్నారని కేటీఆర్ చెప్పారు. గురువారం ధాన్యం కొనుగోలుకు సంబంధించి ముఖ్యమంత్రి సమీక్షలోనైనా ఈ అంశంపై స్పందిస్తారని ఆశించినప్పటికీ దాని గురించి ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయలేదన్నారు. కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ అంటూ ముఖ్యమంత్రి మాట్లాడటం చూసి రైతులంతా ఆందోళనలో ఉన్నారని చెప్పారు. ఎన్నికలకు ముందు రైతులు పండించిన ధాన్యం మొత్తానికి క్వింటాకు రూ. 500 బోనస్ అంటూ మీ మేనిఫెస్టోలో స్పష్టంగా చెప్పటం జరిగింది. దానికి అనుగుణంగా ఈ సీజన్ రైతులు పండించిన ధాన్యం మొత్తానికి క్వింటాకు రూ. 500 బోనస్ చెల్లించాల్సిందేనని కేటీఆర్ డిమాండ్ చేశారు. గత సీజన్ బకాయిలను కూడా ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ప్రకటిస్తామంటే అది మొత్తం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమేనని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 80 శాతానికి పైగా రైతులు పండించేవి దొడ్డు వడ్లేనన్న సంగతి కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా తెలుసు అని చెప్పారు. సన్నలు, దొడ్డు వడ్లు రెండింటికి బోనస్ ఇస్తామన్న మీ మాటలు నమ్మే రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారన్న విషయాన్ని మార్చిపోవద్దని కేటీఆర్ సూచించారు. ఇప్పుడు సన్న వడ్లకే బోనస్ అంటూ సన్నాసి నొక్కులు నొక్కటమంటే అది ముమ్మాటికీ రైతులను నిలువునా మోసం చేసే కుట్రనేనని అన్నారు. వెంటనే రైతులకు బోనస్ ను చెల్లించాలని లేఖలో కేటీఆర్ డిమాండ్ చేశారు. లేదంటే రైతుల తరఫున బీఆర్ఎస్ పోరాటం తప్పదని హెచ్చరించారు.



### రైతు భరోసా ఊసేదీ?

వానాకాలం సీజన్ పూర్తయినప్పటికీ ఇప్పటి వరకు రైతు భరోసా సంగతి తేల్చటం లేదు. ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు భరోసా పేరిట ఎకరాకు రూ. 7500 ఇస్తామంటూ స్వయంగా పీసీసీ అధ్యక్షుడి హోదాలో మీరే మాట్లాడారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ గత సీజన్ లో రైతులకు రైతుబంధు పైసలు మాత్రమే వేశారు. ఈ సీజన్ కు సంబంధించి ఇప్పటి వరకు అసలు రైతు భరోసా సంగతే తేల్చటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు నాట్లు వేసే నాడు వేయాల్సిన పెట్టుబడి సాయాన్ని పంట చేతికొచ్చే వరకు కూడా ఇవ్వకపోవటమంటే రైతు పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతోందన్నారు. మూసీ ప్రక్షాళన కోసం రూ. లక్షా 50 వేల కోట్లు అంటూ తహతహలాడుతున్న ముఖ్యమంత్రికి రైతులకు రైతు భరోసా వేసేందుకు పైసలు లేవా అని ప్రశ్నించారు. మూసీ పేరుతో చేసే అవినీతి ఆలోచనలను మానేసి...రైతులకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని కేటీఆర్ హితవు పలికారు. రైతును రాజును చేయాలన్న గట్టి సంకల్పంతో కేసీఆర్ గారు దేశంలో ఎక్కడ లేని విధంగా రైతుబంధు పేరిట రైతన్నలకు పెట్టుబడి సాయం అందించే కార్యక్రమాన్ని చేపట్టారని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా తెలంగాణ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పు వచ్చిందన్నారు. దేశ వ్యాప్తంగా రైతుబంధు పథకానికి ప్రశంసలు అందాయన్న విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ ఏటా రూ. 10 వేలు ముష్టి వేస్తున్నాడని, మేము అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 15 వేలు ఇస్తామంటూ మీరు చేసిన ప్రకటనలు విని రైతులు పెట్టుబడి సాయం పెరుగుతుందని ఆశపడ్డారన్నారు. రూ. 15 వేల సంగతేమో గానీ గతంలో ఇచ్చిన ఎకరాకు రూ. 10 వేలు కూడా దక్కని పరిస్థితి తీసుకొచ్చి రైతును గోస పెడుతున్నారు. గత సీజన్ లో కూడా రైతుబంధు విషయంలో తీవ్ర గందరగోళం సృష్టించారు. ఈ సీజన్ దాదాపు పూర్తయిపోతున్న సరే ఇప్పటికీ రైతులకు పెట్టుబడి సాయం అందలేదన్నారు. రైతు భరోసా ఇస్తారో లేదా ప్రభుత్వం స్పష్టం చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### 20 లక్షల మందికి రైతులకు నయా పైసా రాలే

వందశాతం రుణమాఫీ అయ్యిందంటూ విర్రవీగిన ముఖ్యమంత్రి బండారం వ్యవసాయ మంత్రి ప్రకటనతో బట్టబయలైందని కేటీఆర్ అన్నారు. 20 లక్షల మంది రైతులకు ఇంకా రుణమాఫీ జరగలేదని స్వయంగా వ్యవసాయ మంత్రే ప్రకటన చేశాడంటే ముఖ్యమంత్రివన్నీ డొల్లమాటలేనని తేలిపోయింది. డిసెంబర్ 9 రోజే ఏకకాలంలో రూ. 2లక్షలు రుణమాఫీ చేస్తామని చెప్పి 10 నెలలైనా 20 లక్షల మంది రైతులకు నయా పైసా రాలేదంటే రైతులను నయవంచన చేయడం కాకపోతే ఏంటీ అని కేటీఆర్ ప్రశ్నించారు. అధికారిక లెక్కల ప్రకారమే...20 లక్షల మంది రైతులకు రుణమాఫీ కాలేదంటే అనధికార లెక్కల ప్రకారం ఇంకా ఎంతమంది రైతులు ఉంటారో అర్థం చేసుకోవచ్చన్నారు. రైతులకు చేయాల్సిన రుణమాఫీ పక్కన పెట్టి మూసీ పేరుతో వేలకోట్లు దోపిడి చేయాలనుకుంటున్న ఈ రాబందుల ప్రభుత్వం ఉండి రైతులకు ఏం లాభమని కేటీఆర్ నిలదీశారు. రేవంత్ చేతకానితనం.. అన్నదాతలకు కోలుకోలేని శాపంగా మారిందన్నారు. వెంటనే రైతులందరికీ రుణమాఫీ చేయకపోతే ఊరుకునేది లేదని కేటీఆర్ హెచ్చరించారు.

## భౌగోళిక అనిశ్చితుల వేళ

**ఢిల్లీ:** ప్రపంచ వ్యాప్తంగా భౌగోళిక అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతున్నా భారత్ 7 శాతం వృద్ధిని నమోదు చేస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్‌లో పెట్టుబడులకు ఇదే సరైన సమయమని పెట్టుబడిదారులు భావిస్తున్నారని చెప్పారు. ఈ అనిశ్చితి వేళ పెట్టుబడులకు భారత్ స్వీట్ స్పాట్‌గా మారిందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి పథాన్ని కొనసాగించే దిశగా పరివర్తన మార్పులు కొనసాగుతున్నాయని చెప్పారు. కౌటిల్య ఆర్థిక సదస్సులో ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలంటే వ్యవస్థీకృత సంస్కరణలు అవసరం అని అభిప్రాయపడ్డారు. మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత ఉద్యోగాలు, నైపుణ్యం, సుస్థిరాభివృద్ధి, వేగవంతమైన విస్తరణ వంటి అంశాలపై దృష్టి సారించినట్లు ప్రధాని మోదీ చెప్పారు. భౌగోళిక అత్యవసర పరిస్థితులు నెలకొన్న వేళ ప్రపంచమంతా భారత్ గురించి మాట్లాడుతుందంటే.. ఆయా దేశాలకు మన దేశం పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనమని చెప్పారు. గడిచిన పదేళ్లలో చేపట్టిన సంస్కరణలే అందుకు కారణమన్నారు. ప్రపంచంలోనే భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఉందని, ప్రస్తుతం ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతున్నామన్నారు. అత్యధికంగా ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు తయారయ్యే దేశం మనదేనని ప్రధాని మోదీ అన్నారు. మొబైల్ ఫోన్ల తయారీలో రెండో స్థానంలో ఉన్నామన్నారు. సంస్కరించు, పనితీరు మెరుగుపరుచు, రూపాంతరం చెందు అనేది తమ ప్రభుత్వం నిత్యం పటించే మంత్రమని చెప్పారు. 140 కోట్ల మంది భారతీయుల విశ్వాసమే మన బలమని పేర్కొన్నారు. భారత అభివృద్ధి కోసం మరిన్ని నిర్మాణాత్మక సంస్కరణలు తీసుకురావడానికి తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. గడిచిన పదేళ్లలో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం; జీఎస్టీని తీసుకురావడం; దివాలా స్మృతి; గనులు, రక్షణ రంగాల్లో ప్రైవేటు పెట్టుబడులకు ప్రోత్సాహం; ఎఫ్‌డీఐ నిబంధనలు సరళీకరించడం వంటివి తమ ప్రభుత్వ విజయాలుగా ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## నాకెలాంటి మినహాయింపులూ వద్దు

**సీఎం రేవంత్‌కు కేవీపీ లేఖ**

**విశ్వంభర, హైదరాబాద్:** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. కూల్చివేతల విషయంలో కాంగ్రెస్ పార్టీ నేతగా తనకు ఎలాంటి మినహాయింపులు వద్దని అందులో పేర్కొన్నారు. సాధారణ పౌరుడి విషయంలో చట్టం ఎలా ఉంటుందో అలాగే వ్యవహరిస్తే చాలన్నారు. ''మీరు, నేను కలుగజేసుకోకుండా చట్టాన్ని తన పని తాను చేసుకుని పోనిద్దాం. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మూసీ ప్రక్షాళన, సుందరీకరణను స్వాగతిస్తున్నా. పార్టీ శ్రేయోభిలాషులు కొందరు మొదటి దశలో మూసీ ప్రక్షాళన చేయాలన్నారు. రెండో దశలో సుందరీకరణ చేపడితే బాగుంటుందని మీకు సూచించాలని కోరారు. మూసీ సుందరీకరణపై మీ ఆసక్తి, సమర్థతను గమనించే.. ఇవి మీ దృష్టికి తీసుకురాలేదు. పేదలకు నష్టం లేకుండా మన ప్రభుత్వం చేపట్టే అన్ని పనులు స్వాగతిస్తున్నా. కొంత మంది నేతలు వారి స్వప్రయోజనాల కోసమే విమర్శలు చేస్తున్నారు. మూసీ విషయంలో ప్రతిపక్షాలది మొసలి కన్నీరేనని ప్రజలందరికీ తెలుసు. మీ ఆశయాలను దెబ్బతీసే కొంతమంది ప్రయత్నాలను నేను ఖండిస్తున్నా'' అని కేవీపీ రామచంద్రరావు లేఖలో పేర్కొన్నారు.



## సాఫ్ట్ వేర్ ఉద్యోగిని
# హత్య కేసును ఛేదించిన పోలీసులు

- హత్య చేసింది స్నేహితుడే
- నిందితుడి అరెస్టు




**విశ్వంభర, మియాపూర్:** హైదరాబాద్ మియాపూర్ లో దారుణ హత్యకు గురైన సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని హత్య కేసును పోలీసులు ఛేదించారు. స్పందనను హత్య చేసింది ఆమె స్నేహితుడేనని పోలీసుల దర్యాప్తులో తేలింది. దీంతో శుక్రవారం నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

నాలుగు రోజుల క్రితం మియాపూర్‌లో ఓ వివాహితను పదునైన ఆయుధంతో ఆమె ఇంట్లోనే హత్య చేసిన ఘటన సంచలనం సృష్టించింది. దీప్తిశ్రీనగర్ సీబీఆర్ ఎస్టేట్ 3ఏ బ్లాక్‌లో ఉండే ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయురాలు నమ్రత కుమార్తె బండి స్పందన (29) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఇంటర్ చదువుతున్న సమయంలోనే అదే కాలనీకి చెందిన వినయ్‌కుమార్‌ను ప్రేమించింది. 2022 ఆగస్టులో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. భర్త ఓ ప్రైవేట్ కంపెనీలో అకౌంటెంట్. 2023లో భర్త తనను వేధిస్తున్నాడంటూ మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అతనిపై కేసు నమోదైంది. విడాకుల కేసు కోర్టులో ఉంది. ఈ క్రమంలో తల్లి వద్దే ఉంటోంది. సోమవారం తల్లి తాను పనిచేస్తున్న పాఠశాలలో విధులకు వెళ్లగా స్పందన ఇంట్లో ఉంది. సాయంత్రం పాఠశాల నుంచి తిరిగి వచ్చిన తల్లి కాలింగ్ బెల్ నొక్కినా, కుమార్తె సెల్‌ఫోన్‌కు కాల్ చేసినా స్పందించకపోవడంతో స్థానికుల సాయంతో తలుపు బద్దలు కొట్టి చూడగా అప్పటికే హత్యకు గురై ఉంది. పదునైన ఆయుధంతో విచక్షణారహితంగా పొడిచినట్లు కనిపిస్తున్నా.. అక్కడ ఎటువంటి ఆయుధం లభించలేదు. సీసీ ఫుటేజీ, సెల్‌టవర్ లోకేషన్ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. స్పందనను హత్య చేసింది మనోజ్ అలియాస్ బాలుగా గుర్తించారు.

మృతురాలు స్పందన, మనోజ్ ఇద్దరూ ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. ఎప్పటి నుంచో క్లాస్‌మేట్ కావడంతో మనోజ్ ఆమెపై ఇష్టం పెంచుకున్నాడు. మధ్యలో ఆమెకు పెళ్లి జరగడంతో మనస్థాపానికి గురయ్యాడు. భర్తతో వివాదాలు రావడంతో స్పందన ఓ ఇల్లు అద్దెకు తీసుకుని తల్లితో కలిసి ఉంటోంది. మనోజ్ ప్రేమ మళ్లీ చిగురించింది. తనను ప్రేమించాలంటూ ఆమెపై ఒత్తిడి చేశాడు. స్పందన తన ప్రేమను తిరస్కరించడం, సాటి ఉద్యోగులతో స్నేహంగా ఉండటాన్ని చూసి తట్టుకోలేకపోయాడు. పలుమార్లు ఇద్దరి మధ్య గొడవ జరిగింది. పగ పెంచుకున్న మనోజ్ .. ఆమె నివసిస్తున్న సీబీఆర్ ఎస్టేట్‌లోని అపార్ట్‌మెంట్‌లోకి చొరబడి తీవ్రంగా దాడి చేశాడు. బండరాయితో మోదీ, స్క్రూడ్రైవర్‌తో విచక్షణారహితంగా పొడిచాడు. దీంతో స్పందన అక్కడికక్కడే మృతి చెందింది. మనోజ్‌పై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్టు మియాపూర్ పోలీసులు తెలిపారు.



రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో పదిహేను సంవత్సరాలుగా మండపాన్ని ఏర్పాటుచేసి దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈ సంవత్సరం కూడా నిర్వాహకులు శోభాయమానంగా మండపాన్ని ఏర్పాటు చేసి అమ్మవారికి అంగరంగ వైభవంగా పూజలు చేస్తున్నారు. ఈ సందర్భంగా దుర్గామాత మాలధారణ చేసిన యువత తొమ్మిది రోజులు నిష్టంగా ఉంటూ అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నవరాత్రుల్లో రెండవ రోజు అమ్మవారి పూజలో గ్రామప్రజలు భక్తులు పాల్గొన్నారు.

- విశ్వంభర, మాడ్గుల

### బాచుపల్లి నారాయణ జూనియర్ కాలేజీలో తెలంగాణ మహిళా కమిషన్ చైర్ పర్సన్ శారద



**విశ్వంభర, హైదరాబాద్:** తమ సమస్యలను పలు విద్యార్థినులు , తల్లిదండ్రులు దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరళ్ల శారద బాచుపల్లి లోని నారాయణ కాలేజీలో ఆకస్మిక తనిఖీలు చేశారు. కాలేజీ ప్రాంగణంలోనూ విద్యార్థినుల హాస్టళ్లు, మెస్ లను తనిఖీ చేశారు. నాసిరకమైన ఆహారాన్ని, సౌకర్యాల లేమిని గుర్తించి కాలేజీ నిర్వాహకులపై సీరియస్ అయ్యారు , అదే విధంగా అక్కడి విద్యార్థినులతో కాసేపు మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు .

## కేబీఆర్ పార్కు చుట్టూ
# అభివృద్ధి పనులకు రూ. 826 కోట్లు విడుదల

- హెచ్ సిటీ-1 ప్రతిపాదనలకు ఆమోదం

**విశ్వంభర, హైదరాబాద్:** బీఆరెస్ సర్కారు హయాంలో జూబ్లీ హిల్స్ లోని కేబీఆర్ పార్కు చుట్టూ ప్రతిపాదించిన పనులకు ఎట్టకేలకు మోక్షం కల్గింది. జీహెచ్ఎంసీ హెచ్ సిటీ 1 లోకి బదలాయించిన ప్రతిపాదనలకు రూ. 826 కోట్లను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.కే బి అర్ చుట్టూ ట్రాఫిక్ క్రమద్ధీకరణ కు రూ.826 కోట్ల వ్యయం తో 6 జంక్షన్ అభివృద్ధితో పార్కు రూపురేఖలు మారనున్నాయి. ఈ పనులు పూర్తయితే ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా జంక్షన్ లో అండర్ పాస్ తో పాటు ఫ్లై ఓవర్ నిర్మాణాలు రానున్నాయి.

**మొదటి దశలో రూ. 421 కోట్ల వ్యయం తో చేపట్టే పనులు**

* జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్ వద్ద వై ఆకృతిలో రోడ్డు నంబర్ 45 నుండి కేబీఆర్ మీదుగా యూసఫ్ గూడ వరకు గ్రేడ్ సపరేటర్
* కే బి అర్ పార్కు ఎంట్రెన్స్ జంక్షన్ నుంచి రోడ్డు 36 వైపు నాలుగు లైన ఫ్లై ఓవర్.
* యూసఫ్ గూడ సైడ్ నుండి 45 జంక్షన్ వైపు 2 లైన్ల ఫ్లై ఓవర్.
* కే బి అర్ ఎంట్రెన్స్ , ముగ్ధ జంక్షన్, జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్ నుంచి క్యాన్సర్ హాంటల్ జంక్షన్ వైపు రెండు లేన్ల అండర్ పాస్
* మూడు లైన్ల యూని డైరెక్షన్ లో పంజాగుట్ట వైపు నుంచి జూబ్లీ చెక్ పోస్టు వైపు
* కేబీఆర్ పార్క్ పార్క్ ఎంట్రెన్స్ జంక్షన్ నుండి పంజాగుట్ట వైపు మూడు లైన్ల అండర్ పాస్.

**రెండో దశ లో రూ.405 కోట్ల వ్యయం తో చేపట్టే పనులు**

* రోడ్డు నంబర్ 45 జంక్షన్ఫిల్మ్ నగర్ జంక్షన్ నుండి జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్ వైపు 2 లేన్ల అండర్ పాస్
* జూబ్లీహిల్స్ చెక్పోస్ట్ నుండి రోడ్ నెంబర్ 45 వైపు 2 లేన్ల ఫ్లై ఓవర్




Flyover and Underpass at Film Nagar Jn

* ఫిల్మ్ నగర్ జంక్షన్ మహారాజ అగ్రసేన్ జంక్షన్ నుండి రోడ్ నెంబర్ 45 జంక్షన్ వైపు రెండు లేన్ల అండర్ పాస్
* ఫిలింనగర్ జంక్షన్ నుండి మహారాజ అగ్రసైన్ జంక్షన్. వైపు రెండు లైన్ల ఫ్లైఓవర్
* మహారాజ అగ్రసేన్ జంక్షన్ క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ నుండి ఫిలింనగర్ జంక్షన్ వైపు 2 లేన్ల అండర్ పాస్,
* ఫిలింనగర్ జంక్షన్ నుండి రోడ్ నెంబర్ 12 వైపు రెండు లేన్ల ఫ్లైఓవర్ క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్
* కే బి అర్ పార్కు సైడ్ నుండి మహారాజ అగ్రసెన్ వైపు 2 లేన్ల అండర్ పాస్
* మహారాజ అగ్ర సెన్ నుండి రోడ్డు నంబర్ 10 వైపు రెండు లేన్ల ఫ్లై ఓవర్
* క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ కేబీఆర్ పార్కు సైడ్ నుండి మహారాజ అగ్రసేన్ వైపు 2 లేన్ల ఫ్లై ఓవర్,
* మహారాజ అగ్రాసెన్ జంక్షన్ రోడ్డు నంబర్ 10 వైపు 2 లేన్ల ఫ్లైఓవర్.

# 7 ప్రశ్నలపై పీటముడి

- గ్రూప్-1 నోటిఫికేషన్‌పై హైకోర్టులో తీర్పు రిజర్వ్

**విశ్వంభర, హైదరాబాద్:** గ్రూప్1 నోటిఫికేషన్‌పై హైకోర్టు ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది. గ్రూప్1 నోటిఫికేషన్‌తో పాటు ప్రిలిమ్స్ కీ ని సవాల్ చేస్తూ ఉన్నత న్యాయస్థానంలో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై జస్టిస్ పుల్లా కార్తీక్ విచారణ చేపట్టారు. 2022లో జారీ చేసిన నోటిఫికేషన్ రద్దు చేయకుండా మరో నోటిఫికేషన్ జారీ చేయడం చెల్లదని, ప్రాథమిక కీలో తప్పులున్నాయని వాటిని సవరించాలన్న అభ్యంతరాలను కూడా పట్టించుకోలేదని పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. గతంలో గ్రూప్1 నియామక పరీక్షల్లో అవకతవకలు జరిగాయంటూ ఇదే హైకోర్టు పరీక్షను రద్దు చేసిందని గుర్తుచేశారు. వందల పోస్టులను భర్తీ చేయడానికి నిర్వహిస్తున్న పరీక్షలకు లక్షల మంది ప్రిలిమ్స్ రాశారని,




టీజీపీఎస్సీ వెలువరించిన తుది 'కీ'లో కూడా 7 ప్రశ్నలకు సమాధానాలు తప్పుగా ఉన్నాయని పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదించారు. ఈ ప్రశ్నలను తొలగించి తాజా 'కీ'ని రూపొందించి అభ్యర్థుల జాబితా సిద్ధం చేయాలని కోరారు.

గ్రూప్1 ప్రిలిమ్స్ రాసిన 3 లక్షల మంది అభ్యర్థుల నుంచి అభ్యంతరాలు కోరగా 721 మంది భౌతికంగా, 6470 అభ్యంతరాలను ఆన్‌లైన్‌లో స్వీకరించినట్లు టీజీపీఎస్సీ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అభ్యంతరాలన్నింటినీ సబ్జెక్టుల వారీగా నిపుణుల కమిటీకి పంపించి వాళ్ల ఆమోదం తర్వాతే ఫలితాలు విడుదల చేసినట్లు తెలిపారు.

ఒకరిద్దరికి అర్థం కానంత మాత్రాన అవి తప్పులు కాదు : ప్రస్తుతం పిటిషన్లు దాఖలు చేసిన అయిదుగురిలో ఒక్కరు మాత్రమే కమిషన్‌కు అభ్యంతరాలు తెలిపారని టీజీపీఎస్సీ న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రశ్నలకు విశ్లేషణాత్మకంగా సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుందని, ఒకరిద్దరికి అర్థం కానంత మాత్రాన అవి తప్పులు కాదని చెప్పారు. త్వరలో మెయిన్స్ పరీక్షలు జరగనున్నందున ఈ దశలో కోర్టులు జోక్యం చేసుకోరాదని, దీనివల్ల అభ్యర్థులకు తీవ్రం నష్టం వాటిల్లుతుందన్నారు. పరీక్షలను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, ఏ నిర్ణయమైనా తీసుకునే అధికారం టీజీపీఎస్సీకి ఉంటుందని న్యాయవాది కోర్టుకు వివరించారు. ఈ పిటిషన్లను కొట్టేయాలని హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది.









# స్త్రీలపై అత్యాచారాలకు నిరసనగా బహుజన బతుకమ్మను ఆడుదాం



> తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో భాగంగా బాటలో బతుకమ్మగా 2010లో మొదలైన బహుజన బతుకమ్మ "పార్లమెంట్ బిల్లు- ప్రజా వనరుల సంరక్షణ" అనే జంట లక్ష్యాలతో 2014 వరకు పనిచేసింది. నవధాన్య సాంస్కృతిక పునాదులపై ఆధారపడి స్వరాష్ట్రంలో నవ తెలంగాణ నిర్మాణ లక్ష్యంగా నిరాఘాటంగా పనిచేస్తోంది. ఈ దశాబ్దన్నర కాలంలో మూడు పుస్తకాలను ముద్రించి, వందల పాటలను-రూపకాలను రూపొందించి లక్షలాది కరపత్రాలను ప్రచురించి ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యం చేస్తూ వస్తోంది. ఈసారి స్త్రీలపై సాగుతున్న అత్యాచారాలను-హత్యాకాండను ఖండిస్తూ "బహుజన బతుకమ్మను బతుకు పోరాటంగా జరుపుకుందామని "ప్రజలకు పిలుపునిస్తోంది. SAVE WOMEN SAFE NATURE అంటూ చాటుతోంది. బతుకు అమ్మ అంటే రాజ్యాంగం లోని 21వ అధికరణ ప్రకారం స్వేచ్ఛగా, గౌరవంగా బతకడం అంటూ స్త్రీల జీవించే హక్కును బతుకమ్మతో మిళితం చేస్తుంది.

"సంసారం ఈదితే సాగరాన్నయినా ఈదవచ్చు" అనే నానుడి మన అందరికీ తెలిసిందే. ప్రతిరోజు అలాంటి సంసార సాగరాన్ని ఈదుతూ, వ్యవసాయిక ,పారిశ్రామిక ఉత్పత్తిలో భాగమవుతూ, విద్యా-వైజ్ఞానిక రంగాల్లో, సేవా వృత్తుల్లో రాణిస్తుంది కూడా స్త్రీలే. పునరుత్పత్తికి ఆద్యులై, ప్రసవ వేదనలో మరణం అంచుదాక పోయి కొత్త తరానికి వెలుగునిస్తుంది మహిళలే. అంతేకాదు నవజాత శిశువులను సాది, సవరించి, విద్యాబుద్ధులు నేర్పించే మాతృమూర్తులు ఆడవాళ్లే. ఆంక్షల సంకెళ్లు దాటి స్త్రీ విముక్తే కాదు, సమాజ విముక్తి పోరాటంలో మొక్కవోని ధైర్యసాహసాలు ప్రదర్శించిన వీరనారీమణులు ఐలమ్మలు, కొదురుపాక రాజమ్మలు కూడా మహిళలే. అందుకే ఇలాంటి త్యాగధనుల కృషిని ఎత్తిబడుతూ బతుకమ్మను తెలంగాణ పంటల పండుగగా బహుజన బతుకమ్మ చాటి చెబుతూ వస్తున్నది. స్త్రీలపై అన్ని రకాల హింస, వివక్ష, అత్యాచారాలు అంతం కావాలని పోరాడుతుంది.

పంటలకు మూలమైన మట్టిని బొడ్డెమ్మలుగా చేసి, పూలతో అలంకరించే ఈస్థటిక్ సెన్స్ (సౌందర్యాత్మక దృష్టి) బాల్యం నుండే ఆడపిల్లలకు అభ్యాసమవుతుంది. ఆ తర్వాత ఆ మట్టి నుండి పండిన పంటలకు పూలతో స్వాగతమిచ్చి, నవధాన్యాలకు చిహ్నంగా 9 రోజులు ఊరు వాడల్లో బతుకమ్మలు ఆడి-పాడి నీళ్లలో నిమజ్జనం చేస్తారు. ఇలా తొమ్మిది రోజులు తొమ్మిది రకాల పిండితో చేసిన తినుబండారాలను ఇచ్చిపుచ్చుకునే మహిళలు చివరి రోజును సద్దుల బతుకమ్మగా పిలుస్తారు. సద్ది అంటే తినుబండారాల మూటనే. ఇది పంటల పండుగ అని చెప్పడానికి ఇంతకంటే పెద్ద ఉదాహరణ మరొకటి ఉండదు. ప్రపంచమంతా ఈ పంటల పండుగను తమ,తమ ప్రత్యేక రూపాల్లో జరుపుకుంటారు. అయితే తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతనే వర్షాధారిత మెట్ట పంటలు. వాన నీటిని ఒడిసి పట్టుకునే చెరువులు- కుంటలు, ఆ నీటిని మోసుకు వచ్చే వాగులు-వంకలు, వీటికి జన్మనిచ్చే చెట్లు-గుట్టలు. ఇలా నేరుగా ప్రకృతితో మానవునికి సంబంధం ఉన్న రాష్ట్రం కాబట్టి ఇక్కడి జానపదం సజీవ సాహిత్యంగా ఉంది. పనీ పాటలకు ప్రతీకగా జీవిత విధానపు పాటలకు ప్రజలే రూపకర్తలై, సామూహిక బృంద గాయకులై, చప్పట్లే తాళాలై, అడుగులే సవ్వడులై సాగే దృశ్యం తెలంగాణకు స్వంతమనే చెప్పాలి. తోలును వాలుగా మార్చిన తంగేడు వనం మూలస్థానం నల్లమల అడివని తేలింది. తలపైన కంకి గలిగిన మొక్కజొన్న కర్రతో ఊరేగడం, అవి తినడానికి వస్తున్న పాలపిట్టను దసరా నాడు దర్శించుకునే పరంపర ఇప్పటికీ మాసిపోలేదు. తంగేడు పువ్వును రాష్ట్ర పువ్వుగా, పాలపిట్టను రాష్ట్ర పక్షిగా, బతుకమ్మను రాష్ట్ర పండుగగా ప్రకటించుకున్న మనం వీటి రక్షణకు తీసుకుంటున్న చర్యలేమిటో పరిశీలించుకోవాలి. బహుళ పంటలు, జీవవైవిధ్యం, ప్రకృతి సేద్యం, పాడి-పంట, చెరువులు-కుంటలు, చేన్లు- చెలుకలు, గుట్టలు-చెట్లు మన జీవితంలో నుండి పరాయీకరించడమే విధ్వంస నమూనాగా వచ్చింది. దాని నుండి పండగ లాంటి వ్యవసాయం గిట్టుబాటు కాలేక దండుగ అనే పరిస్థితి వచ్చింది. స్వావలంబన వ్యవసాయం పరాధీనమయ్యింది. భాషా-సంస్కృతులు, ఆచార వ్యవహారాలన్నీ ఎగతాళి చేయడం అందుకే మన సాంస్కృతిక అస్తిత్వ ఉద్యమంగా, అంతర్గత వలస విముక్త ప్రాంతీయ ప్రజాస్వామిక ఆకాంక్షగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ముందుకు వచ్చింది. కాబట్టి నవధాన్య సంస్కృతిని, తెలంగాణ ఉత్పత్తి విధానాలన్నీ పునరుద్ధరించే లక్ష్యంగా ముందుకెళ్లినప్పుడే మనం ఆత్మహత్యలు, అప్పుల భారాలు లేని స్వయం పోషక వ్యవసాయిక విధానాలను సాధించుకోగలం, కాంగ్రెస్ పాలకులు తమది ప్రజా బతుకమ్మగా ప్రకటించుకుంటున్న సమయంలో సహజ వనరుల సంరక్షణ చెరువులు, కుంటల రక్షణ ఉద్యమంగా ప్రజలను భాగం చేయాలి. ప్రజల భాగస్వామ్యంతోనే చెరువులు కుంటల రక్షణ, పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ప్రకటిద్దాం.

సమాజాభివృద్ధిలో ఎంతో ప్రాధాన్యత కలిగిన మహిళలు చారిత్రికంగా మనువాద సంకెళ్లు తెంచుకుంటూ, పితృస్వామిక ఆంక్షలు దాటుకుంటూ సాంఘిక దురాచారాలను ఎదుర్కొంటూ కొన్ని సంస్కరణలు, రక్షణ చట్టాలు సాధించుకుంటూ ముందుకు వస్తున్నారు.

స్త్రీల ప్రాముఖ్యత రీత్యా సంక్షేమ పథకాల్లో వారికి తొలి ప్రాధాన్యతనిస్తున్నాయి. అయితే ఇప్పటికీ స్త్రీలు సమాన పనికి సమాన వేతనం గానీ, చట్టసభల్లో రిజర్వేషన్లు గానీ, ఆస్తుల్లో వాటా గానీ, వారసత్వ హక్కు గానీ, పొందలేకపోతున్నారు. ఈ సమయాల్లో జార్జి టౌన్ ఇన్స్టిట్యూట్ 2023 సంవత్సరానికి 177 దేశాల్లో చేసిన తన పరిశోధనలో భారత మహిళల పరిస్థితి 128వ స్థానంలో ఉందని స్పష్టం చేసింది. మహిళల భద్రత, న్యాయంలాంటి అంశాల్లో ఒకటితో గణిస్తే మన స్థానం 0.592 గా ఉందని పేర్కొంది. వీటికి తోడు మారుమూల గ్రామాల దాకా విస్తరించిన మద్యపానం, గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు, విశృంఖల పరిస్థితి, అధికారమే కేంద్రంగా ఉనికిలోనికి వస్తున్న నూతన పెత్తందారీ వ్యవస్థ, బూతు మీడియా, భూస్వామ్య-సామ్రాజ్యవాదం విష సంస్కృతి స్త్రీలపై లైంగిక దాడులకు హేతువుగా ఉన్నాయి. అందుకే ప్రతి మూలన, ప్రతి రోజు స్త్రీలపై అత్యాచార ఘటనలు మామూలైపోయాయి. ఏదో ఒక పెద్ద సంఘటన జరిగినప్పుడు ప్రజల వెల్లువ పాలపొంగులా వచ్చి చల్లారిపోతున్నది. స్థిరమైన ప్రతిఘటనగా, మహిళా ఉద్యమం పెరుగకుండా మొక్కుబడిగా జరిపే కార్యక్రమాలతో వీటిని అరికట్టలేము. అందుకే బహుజన బతకమ్మ "గుండెలు బాదుకోకమ్మ- గుత్పలందుకోవమ్మా" అంటూ మహిళా లోకానికి పిలుపునిస్తోంది.

గడిచిన 15 సంవత్సరాలుగా దాదాపు 150 గ్రామాల్లో/ పట్టణాల్లో బహుజన బతుకమ్మ నిర్వహించిన కేంద్రాలతో పాటు, చైతన్యవంతమైన సమాజం ఆ దిశగా ముందుకు రావాలని కోరుతున్నాం. అందుకే బహుజన బతుకమ్మ కేవలం ఉత్సవమే కాదని, ఉద్యమం అని ప్రకటిస్తున్నాం. అక్టోబర్ రెండున జనగాం జిల్లా మంచుప్పలతో మొదలై వరుసగా ఖమ్మం పట్టణం, ఊటుకూరు గ్రామం (నల్లగొండ జిల్లా), చెన్నారం గ్రామం, (నాగర్ కర్నూల్ జిల్లా), దామగుండాల, (వికారాబాద్ జిల్లా), హుస్నాబాద్, వేములవాడ, అక్కారం (సిద్దిపేట జిల్లా), జవహర్ నగర్ (హైదరాబాద్) లలో బహుజన బతుకమ్మ నిర్వహిస్తున్నారు. దసరా తర్వాత జగిత్యాల జిల్లా భీమారం గ్రామంలో అక్టోబర్ 13న బహుజన బతుకమ్మ కార్యక్రమం ముగుస్తుంది. కానీ స్త్రీలపై అత్యాచారాలకు వ్యతిరేకంగా మన పోరాటం సుదీర్ఘ కాలంగా కొనసాగించాల్సి వుంటుంది. అత్యాచారాల నుండి ఆత్మరక్షణకు - విధ్వంసం నుండి ప్రకృతి పరిరక్షణకు "పూల కవాతుగా - స్త్రీల కవాతుగా" కదలి రావాలని పిలుపునిస్తున్నాం.



- అరుణోదయ విమలక్క
బహుజన బతుకమ్మ నిర్వహణ కమిటీ

# ధీర వనిత రాణి దుర్గావతి



రాణి దుర్గావతి 1550 నుండి 1564 వరకు గోండ్వానా రాజ్యమును పరిపాలించింది. ఆమె ప్రఖ్యాతిగాంచిన చండేల రాజవంశానికి చెందిన కీరట్ గాయ్ అనే రాజుకు జన్మించింది. ఆమెకు తన రాజ్యమును సంరక్షిస్తూ అభివృద్ధి చేయాలన్న కాంక్ష ఎక్కువ. ఆమెవ్యక్తిత్వంలో సౌందర్యము, రాజసము, అద్భుత విజయాలు, నిస్వార్థ వీరత్వము కలగలిసి ఉన్నాయి. ఆమె తన రాజ్యముపై మాళ్వరాజు బాజ్ బహద్దూర్ చేసిన దాడిని వీరోచితంగా ఎదుర్కొని, మొగలు చక్రవర్తుల సార్వభౌమత్వానికి ఎదురొడ్డి నిలిచింది. అబుల్ ఫజల్ 'అక్బర్ నామా'లో దుర్గావతి దేవిని గురించి ఇలా రాశారు. "దూరదృష్టితో అమె చాలా గొప్పపనులు చేసింది. బాజ్ బహద్దూర్ , మియాన్స్ తో చాలాసార్లు యుద్ధం చేసి గెలిచింది. ఆమెకు 20,000 అశ్విక దళం, 1000 ఏనుగులు ఉండేవి. _ తుపాకీ ఉపయోగించడంలోనూ, బాణం వేయడములోనూ ఆమె అత్యంత ప్రతిభావంతురాలు. ఏదైనా క్రూర జంతువు జనసామన్యంలోకి అడుగుపెట్టిందని వింటే చాలు, అ జంతువును తుపాకీతో వేటాడి చంపిగాని నిద్రపోయేది కాదు". అక్బర్ అజ్ఞతో తనతో పోరాడవచ్చిన అసఫ్ ఖాన్ తో ఆమె ముఖాముఖి తలపడింది. ఒక సైన్యాధిపతి 'అంతటివారితో తలపడగలమా' అని రాణిని ప్రశ్నించాడు. అందుకు సమాధానంగా ఆమె "యుద్ధము చేయలేదన్న అవమానము కన్నా గౌరవముతో, పరాక్రమముతో చనిపోవుట మేలు. ఆ చక్రవర్తే నిజాయితీపరుడై వచ్చి ఉంటే నేను అతనితో యుద్ధము విషయం మాట్లాడేదాన్ని కానీ అతడికి నా సంగతేం తెలుసు? యుద్ధంలో వీరమరణమే మేలు" అని కవచం తొడిగి, ఏనుగునెక్కి ధనుర్బాణాలు పక్కన పెట్టుకొని, ఒక పెద్ద బల్లెము చేత ధరించి సైన్యం ముందు నిలిచి యుద్ధానికి బయలుదేరింది. స్వాతంత్ర్యంలో అనురక్తి, రాణీ దుర్గావతి స్ఫూర్తి ప్రతీ హృదయాన్ని సాహసవంతం చేశాయి. ఆమె సేనలు రెండుసార్లు మొగలాయి సేనలను చిత్తుగా ఓడించాయి. ఆమె సంపూర్ణంగా మొగలులను నిర్జించడానికి అనాడు రాత్రి కూడా యుద్ధం చేద్దామన్నది. కానీ ఆమె సైన్యాధిపతులు అందుకు ఒప్పుకోలేదు. మరుసటిరోజు యుద్ధంలో ఆమె పుత్రుడు వీరనారాయణుడు తీవ్రంగా గాయపడ్డాడు. అది చూసి చాలామంది సైనికులు భయంతో పారిపోగా కేవలం 800 మంది మిగిలారు. కానీ సాహసి, నిర్భయురాలైన దుర్గావతి ఏనుగునెక్కి ధైర్యంగా యుద్ధం చేసింది. చివరకు రెండు బాణాలు అమెను తీవ్రంగా గాయపరచాయి. ఆమె సైన్యాధిపతులలో ఒకరు ఆమెను సురక్షిత ప్రాంతానికి తీసుకువెళ్ళడానికి ప్రయత్నించగా అమె "ఇన్ని రోజులు నేను రాళ్ళుసైతం పలికిన రణనినాదం యుద్ధంలో ఓడిపోయాను. కానీ భగవంతుని దయవలన నా పేరు ప్రతిష్టలకు ఓటమి రాకూడదు. నేను విరోధులకు దొరకకూడద"ని చెప్పి తన చేతనున్న పిడిబాకుతో పొడుచుకొని చనిపోయింది. అలా ఆమె అంతము గౌరవప్రదమై వీరోచితమైంది.ఆ ప్రాంతంలో అధికారిగా పనిచేసే స్లీమెన్ అను ఆంగ్లేయుడు తన పుస్తకం "Recollections of an Indian Officials " లో ఇలా రాశాడు.


"ఆమె చనిపోయిన చోట ఆమె సమాధి , రెండు పెద్ద గుండ్రటి రాళ్ళు ఉన్నాయి. ఆమె విజయదుందుభిలు రాళ్ళైపోయి రాత్రివేళ భేరీ నినాదాలు చేస్తూ ఆమె చుట్టూ ఉన్న వేల సమాధులలోగల సైనికులను పిలుస్తున్నాయని అక్కడి వారి నమ్మకం. "ఆ దారిలో వెళ్ళే బాటసారులు, ఆ ప్రాంతంలో దొరికే స్ఫటికాలను ఆమె సమాధిపై వారి కృతజ్ఞతా చిహ్నంగా ఉంచేవారు. ఆమె చరిత్రను విన్న నేను నా వంతు కృతజ్ఞతగా ఒక మంచి స్ఫటిక శిలా రూపాన్ని ఉంచాను". దుర్గావతి మానవ స్మృతిపథంలో శాశ్వతంగా నిలిచి పోయిన ఒక వీర, ధీరవనిత.



-ఎం.నాగేందర్
99851 19146

# విద్యా హక్కు పరిరక్షణ అందరి బాధ్యత

## నేడు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం




ఏటా అక్టోబర్ 5న ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకొనే సంప్రదాయం 1994లో ప్రారంభమైంది. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం 5 అక్టోబర్, 1966 నాటిది. ఉపాధ్యాయులను, వారి వృత్తిని ప్రభావితం చేసే సమస్యలను విశ్లేషించడానికి ఫ్రాన్స్‌లోని పారిస్ లోని ఉపాధ్యాయుల స్థితిగతులపై ప్రత్యేక ఇంటర్ గవర్నమెంటల్ సమావేశం ఏర్పాటు చేశారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని అంతర్జాతీయంగా గుర్తించి ప్రపంచ వ్యాప్తంగా జరుపుకోవాలని ఎడ్యుకేషన్ ఇంటర్నేషనల్ (ఇఐ) (ప్రపంచవ్యాప్తంగా విద్యా నిపుణులను సూచించే గ్లోబల్ యూనియన్ ఫెడరేషన్) సూచించింది. 100 కి పైగా దేశాలు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటాయి. ఎడ్యుకేషన్ ఇంటర్నేషనల్ , దాని 401 సభ్య సంస్థల ప్రయత్నాలు ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా వ్యాప్తి చేయడానికి , దాని గుర్తింపునకు దోహదపడ్డాయి. అక్టోబర్ 5 ప్రపంచ పిల్లలకు విద్యను అందించడంలో బోధనా వృత్తి చేసిన కృషిని గుర్తు చేస్తుంది.

ఉపాధ్యాయ దినోత్సవం వాస్తవానికి మన జీవితంలో ఉపాధ్యాయులు పోషిస్తున్న కష్టాలను, సవాళ్లను , అసమానమైన పాత్రను గుర్తించే వేడుక. భావి తరాలకు విద్యా ప్రణాళికలు ఎలా ఉండాలనే అంశంపై ఉపాధ్యాయుల మద్దతు కూడగట్టేందుకు విద్యాలయాలలో వేడుకగా దీన్ని నిర్వహిస్తున్నారు. విద్యను పొందడం మాత్రమే హక్కు కాదు, సరైన ఉపాధ్యాయుడి వద్ద విద్యను అభ్యసించడం కూడా హక్కే. ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం ప్రధాన లక్ష్యం 'విశ్వ వ్యాప్తంగా ఉన్న విద్యావేత్తలను ప్రశంసించడం వారి నైపుణ్యాలను అంచనావేయడం, వాటిని మెరుగుపరచడం'. బోధనకు సంబంధించిన సమస్యలను చర్చించుకోవడానికి దీన్ని ఒక అవకాశంగా పరిగణి స్తున్నారు. కాలం ఎంతగా మారినా మన సమాజం ఉత్తమ ఉపాధ్యాయులను అధికంగా తయారుచేయలేకపోతుందనేది సత్యం. సాధారణ ఉపాధ్యాయుడు పాఠాల్ని బోధిస్తాడు. మంచి ఉపాధ్యాయుడు వాటిని వివరిస్తాడు. ఉత్తమ ఉపాధ్యాయుడు విశదీకరిస్తాడు. గొప్ప ఉపాధ్యాయుడు స్ఫూర్తిని అందిస్తాడు. గురువుల బోధనతోనే విద్యార్థులు ప్రపంచాన్ని తెలుసుకుంటారు, ఉన్నత వ్యక్తులుగా ఎదుగుతారు. ప్రపంచంలో సుమారు 80 కోట్ల మంది నిరక్షరాస్యులు ఉండగా అందులో 23.8 కోట్ల మంది మన దేశంలోనే ఉన్నట్లు వెల్లడైంది. 'ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ యునెస్కో అక్టోబర్ 5వ తేదీని 'వరల్డ్ టీచర్స్ డే'గా ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది ప్రసిద్ధ గురువులు ఉన్నారు. న్యూటన్, పైథాగరస్, సర్వేపల్లి రాధాకృష్ణన్ మొదలైన వారు ఆదర్శంగా నిలిచారు. విశ్వా మిత్రుడు, సాందీపుడు, పరశురాముడు, ఆదిశంకరాచార్యులు, ద్రోణా చార్యులు, పరమహంస మొదలైన వారంతా పేరొందిన గురువులు. విద్య అనే ఆస్తిని సమానంగా పంచగల శక్తి ఒక ఉపాధ్యాయుడికే ఉంది. ప్రజాదరణ, అపారమైన గౌరవం ఉన్న కారణంగానే ఎంతోమంది ఉపాధ్యాయులు నాయకులయ్యారు. వీరిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఒక అధ్యాపకుడు భారత దేశానికి రాష్టప్రతిగా పనిచేసిన ఘనత ఆయనకే చెల్లింది. ఆయన పుట్టిన రోజును మన దేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటాము. ప్రఖ్యాత శాస్త్రవేత్త అబ్దుల్ కలాం రాష్టపతిగా పదవీకాలం ముగియగానే చెన్నైలోని అన్నా విశ్వ విద్యాలయంలో అధ్యాపకుడిగా చేరారు. బోధన చేస్తూనే ఆయన తుదిశ్వాస విడిచారు. యావత్ ప్రపంచానికి ఆయన గొప్ప సందేశాన్ని అందించారు. జ్ఞాన సముపార్జన గురువు బోధన వలనే సంపూర్ణంగా సిద్ధిస్తుంది. 'గు'శబ్దంధకారే స్యాత్/'రు'శబ్దంతి నిరోధతః, అంధకార నిరోధితం/ గురురీత్య బిదీయతే... అనే ఆర్యుల మాటలను పరికించి చూస్తే 'అజ్ఞానమనే అంధకారాన్ని పారదోలి జ్ఞానమనే కాంతులను వెలిగించే వారినే నిజమైన గురువులుగా భావించవచ్చు. నీతివంతమైన జీవనానికి అలవాటుపడే విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దగలగాలి. సమాజాలు మారొచ్చు, సిద్ధాంతాలు మారొచ్చు. కానీ విద్యార్థి, ఉపాధ్యాయుల మధ్య సంబంధం శాశ్వతమైనది. ఈ విషయాన్ని యువ ఉపాధ్యాయులు గుర్తుంచ కోవాలి. విద్యార్థుల భవిష్యత్ పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. సమాచారం అందివ్వడంతోనే ఉపాధ్యాయుడి పాత్ర ముగియదని , నిజానికి ఉపాధ్యాయుడు రకరకాల నైపుణ్యాల్ని విద్యార్థులకు అందించ వలసి ఉంటుందని కొఠారి కమిషన్ పేర్కొంది. జాతి నిర్మాణంలో తల్లిదండ్రుల తర్వాత కీలకపాత్ర పోషించేది గురువే అవుతాడు. అనేకమంది గురువులు విద్యార్థుల మదిలో ప్రముఖ స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. ఇందుకు ఉదాహరణలుగా శ్రీరాముడు- విశ్వామిత్రుడు, శ్రీకృష్ణుడు- సాందీపుడు, శివాజీ- సమర్ధ రామదాసు, వివేకానంద- రామకృష్ణ పరమ హంసలను పేర్కొనవచ్చు. మాతృదేవోభవ- పితృదేవోభవ- ఆచార్య దేవోభవ అన్నారు పెద్దలు. తల్లిదండ్రుల తరువాతి స్థానం గురువుదే అని స్పష్టం చేశారు. ఉపాధ్యాయ వృత్తిలో అడుగు పెట్టేవారు తమ వృత్తిని ప్రేమించే లక్షణం కలిగి ఉండాలి. తాము భావి పౌరులను తీర్చిదిద్దుతున్నామనే భావన ఉండాలి. విద్యార్థి ఎగిరే గాలిపటం అయితే దానికి ఆధారమైన దారం గురువు. ఉపాధ్యాయులు తమ మేధో సంపత్తిని పెంపొందించు కోవాలి. తమ జీవిత కాలంలో కనీసం నాలుగు తరాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గమనించాలి. వృత్తి నైపుణ్యాల పెంపు, కంప్యూటర్ వినియోగం, డిజిటల్ లిటరసీ కార్యక్రమాలను నిర్వహించాలి. బాలబాలికల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషిచేయాలి. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 'మార్చలేని గతాన్ని గురించి ఆలోచించవద్దు.. చేతిలో ఉన్న భవిష్యత్తు కోసం శ్రమించు' అనేవారు. ఉపాధ్యాయుడు తన బోధనా పద్ధతుల్ని పునః సమీక్షించుకొని తదనుగుణంగా విద్యార్థులను నవ సమాజానికి అందించాలి. ఒకప్పుడు గుమాస్తాలను తయారుచేసే విధంగా విద్యా లక్ష్యం వుండేది. నేడు సామాజిక ప్రాధాన్యతలు మారిపోయాయి. దేశానికి పరిశోధకులు కావాలి. వ్యక్తుల స్వభావాన్ని, సామర్థ్యాన్ని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ప్రవచించిన అబ్దుల్ కలాం పలుకులకు సార్థకత చేకూర్చాలి. నేటి యువ ఉపాధ్యాయులు అందుకు కంకణబద్ధులై వృత్తిని నిబద్ధతతో నిర్వర్తించాలి. కోవిడ్ 19 మహమ్మారి ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా విద్యావ్యవస్థలు ఎదుర్కొంటున్న సవాళ్లకు ఊతమిస్తున్నది. ఇప్పుడు గతంలో కంటే, విద్యా హక్కును పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయులతో కలిసి పనిచేయాలి. విద్య భవిష్యత్తును ,బోధనా వృత్తిని రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యం.



-రామ కిష్టయ్య
సంగన భట్ల...
9440595494

## వ్యాసాలు, కవితలకు ఆహ్వానం

విశ్వంభర ఎడిటోరియల్ పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను, కవితలను ఆహ్వానిస్తున్నాం. ఈ కింది చిరునామాకు పోస్టులో లేదా ఈ-మెయిల్ ద్వారా పంపించగలరు. మీ వ్యాసం 1000 పదాలకు మించకుండా ఉండాలి. తెలుగు యునీకోడ్‌లో టైప్ చేసి పంపిన వాటికి ప్రాధాన్యం ఉంటుంది. రచయితలు విశ్వంభరకు మాత్రమే పంపుతున్నామని హామీపత్రం జత చేయాలి.

**చిరునామా:**
V3 న్యూస్, విశ్వంభర తెలుగు దినప్రతిక కార్యాలయం, ప్లాట్ నంబర్ 204, రెండో అంతస్తు, బాదం కాంప్లెక్స్, మెట్రో పిల్లర్ నంబర్ 1560 ఎదురుగా, చైతన్యపురి ఎక్స్ రోడ్డు, హైదరాబాద్-500060

ఈ-మెయిల్: editpagevishwambhara@gmail.com
ఇతర వివరాలకు సెల్ నం: 9441222429 సంప్రదించగలరు.

# మత్స్యకారుల అభివృద్ధికి ఉచిత చేప పిల్లల పంపిణీ



**విశ్వంభర, భూపాలపల్లి** : మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి నూరు శాతం రాయితీపై ఉచిత చేప పిల్లల పంపిణీ చేపట్టినట్లు రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. శుక్రవారం గణపురం మండలంలోని గణప సముద్రం రిజర్వాయర్ లో మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల వేసే కార్యక్రమానికి భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, తెలంగాణ ఫిషరీష్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తో కలసి చేప పిల్లలు వదిలారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్యకారుల ఆర్థికాబివృద్ధికి నూరు శాతం రాయితీపై ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మత్యకారుల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. గణప సముద్రం చెరువులో 51,800 ఉచిత చేప పిల్లలు వేశామని వీటిలో కట్ల, బొచ్చ, మోసు మూడు రకాల చేప పిల్లలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ హనుమంతరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక దైవ చింతన అలవర్చుకోవాలి



**విశ్వంభర, వెల్దండ:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వెల్దండ మండల కేంద్రంలో రెండవ రోజున ఆర్యవైశ్య సంఘం నెలకొల్పిన అమ్మవారు ధనలక్ష్మి రూపంలో దర్శనమిచ్చారు. సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత అమ్మవారిని స్థానిక సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ స్థానిక నేతలతో కలిసి దర్శించుకున్నారు.మండప ప్రాంగణంలో అమ్మవారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక దైవ చింతన అలవాటు చేసుకోవాలని, దైవభక్తి కలిగి ఉండాలని, పెద్దలను గౌరవించాలని సూచించారు.. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్ ని ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజయ్య, పాండు, పుల్లయ్య, మల్లేష్ గౌడ్, రాఘవేందర్, భరత్ మహిళలు పాల్గొన్నారు.

# ఎంపీతో ఎక్సయిజ్ శాఖ డీఎస్పీ భేటీ



మహబూబాబాద్‌లో ఎంపీ బలరాం నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎక్సయిజ్ శాఖ డీఎస్పీ బి.కిరణ్‌కుమార్. కాగా ప్రజలు సైతం ఎంఎని కలిసి పలు సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. వాటి పరిష్కారానికి ఆయన హామీ ఇచ్చారు.

-విశ్వంభర, మహబూబాబాద్

# వెంకకటస్వామి (కాక) జయంతి వేడుకలను నిర్వహిద్దాం

### తెలంగాణా మాల సంఘాల జేపీసీ చైర్మన్ జి చెన్నయ్య.



**విశ్వంభర, ఎల్బీనగర్:** కార్మిక పక్షపాతి దేశంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం బాబా సాహెబ్ మార్గంలో పోరాడిన మహా నేత, హైద్రాబాద్ మహానగరంలో వేలాది మంది పేదలకు గుడిసెలు ఇప్పించి సొంత ఇంటి కోసం పోరాడిన తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి, మలి దశ ఉద్యమాల్లో పోరాడటం తో పాటు రాష్ట్రం ఇవ్వాలని సోనియా గాంధీని ఒప్పించి తెలంగాణ ఇప్పించిన రాజకీయ దురంధరుడు దివంగత మహానే జి.వెంకటస్వామి 95 వ జయంతి వేడుక లను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా మండల కేంద్రాలలో ఘనంగా నిర్వహించాలని తెలంగాణా మాల సంఘాల జేఏసీ చైర్మన్ జి చెన్నయ్య,వర్కింగ్ చైర్మన్లు బేర బాలకిషన్ (బాలన్న), మేక వెంకన్న బూర్గుల వెంకటేశ్వర్లు ,గోపోజు రమేష్‌లతో కలిసి దిల్సుఖ్నగర్‌లో జరిగిన విలేకరుల సమా వేశంలో కోరారు. సాగర్ పార్క్ వద్ద నున్న కాక విగ్రహం వద్ద, రవీంద్ర భారతిలో ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమానికి కాక అభిమానులంతా హాజరై ఘననివాలులు అర్పించాలని చెన్నయ్య కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి



**విశ్వంభర, రామన్నపేట:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా మొదలు కాకపోవడం వల్ల ప్రైవేటు వ్యక్తులకు మార్కెట్ ధర కంటే తక్కువకే అమ్ముకోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్త చేసారు. మళ్ళీ తరుగు మొదలైన కత్తిరింపుల వల్ల ఇంకా నష్టపోవాల్సి వస్తుందని, దీనివల్ల రైతులకు ఒక్కోసారి పెట్టుబడి ఖర్చులు కూడా మిగలడం లేదని వాపోయారు. అకాల వర్షాల వల్ల వరి ధాన్యం తడిసి మొలకెత్తితే, ఆ ధాన్యం ఎవరు కొనకపోవడం వల్ల ఇంకా నష్టం పెరుగుతుందని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం, శోభనాద్రిపురం, లక్ష్మాపురం, కొత్తగూడెం, నీర్నెముల, దుబ్బాక, మునిపంపుల, మొదలైన మూసీ పరివాహక గ్రామాలలో ఎక్కువగా వరిపంట సాగు చేయబడుతుందని, అకాల వర్షాల వల్ల రైతులు ఎక్కువగా ధాన్యం నిల్వ చేసుకోలేక పోతున్నారు. ఈ విషయమై మండల, జిల్లా వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు చొరవ తీసుకొని, వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, రైతులకు మేలు జరిగేలా చూడాలని రామన్నపేట మండలంలోని మూసీ పరీవాహక గ్రామాల రైతులు కోరుతున్నారు.

# కార్మికులకు చీరల పంపిణీ



**విశ్వంభర, ఎల్బీనగర్:** ఆర్కే పురం డివిజన్ పరిధిలోని ఆలయాల్లో, పార్కులో పనిచేసే సిబ్బందికి, పారిశుద్ధ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, మధుర రెడ్డి దంపతులు వాసవి కాలనీలోని తన నివాసంలో పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం దసరా పండగను పురస్కరించుకొని చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం అని తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేస్తాం



**విశ్వంభర, ఆమనగల్లు** :ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిష్పక్షపాతంగా పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. లేఔట్ రెగ్యులేషన్ స్కీమ్‌లో భాగంగా గతంలో ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న మహమ్మద్ రషీద్ ప్లాటును జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. వెల్దండ మండల కేంద్రంలోని ఇంపీరియల్ హోమ్ న్యూ కాలనీ పరిధిలోని సర్వే నెంబర్లు 714,715,716,667,668 నందు ప్లాట్ నెంబర్లు 30,35 ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పంచాయతీ సెక్రటరీ గిరి ప్లాటు వివరాలు, ఈసీ వివరాలను అడిగి తెలుసుకున్నారు, దరఖాస్తు చేసుకున్న యజమాని స్థల డాక్యుమెంట్లను, ఫ్లాట్ విస్తీర్ణం రోడ్డు హద్దులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత దరఖాస్తులను అధికారులందరూ క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన దరఖాస్తుల్లో న్యాయబద్ధంగా ఉన్న దరఖాస్తులను వెంటనే ఆమోదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, వెల్దండ తాహసిల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీ ఓ లక్ష్మణ్, నిటిపారుదల ఏఈ తిరుపతయ్య పాల్గొన్నారు.

# అధికార, ప్రతిపక్ష నాయకులు హుందాతనంగా వ్యవహరించాలి



**విశ్వంభర, చివ్వెంల :** అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు హుందాతనంగా వ్యవహరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చివ్వెంల గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ శాఖ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు చూస్తుంటే ఒకరిపై ఒకరు అసభ్య పదజాలం వాడడం చూస్తుంటే రాజకీయాల్లో నైతిక విలువలు రోజురోజుకు దిగజారుతున్నాయని అనడానికి కారణం గత రెండు రోజులుగా జరుగుతున్న పరిణామాలే నిదర్శనం అని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరొక విధంగా అధికారంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడుతూ బూతులు మాట్లాడుతూ రాజకీయాలను కలుషితం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఇట్ట మల్ల స్టాలిన్ అధ్యక్షతన జరిగిన ఈ శాఖ మహాసభలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఇట్ట మల్ల ఏసోబు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న సిపిఎం మండల కార్యదర్శి బచ్చల కూర రామ్ చరణ్, నాయకులు అమ్మయ్య ,నారాయణ , నవీన్, ఏసు ,లింగయ్య, వరుణ్ ,అన్నపూర్ణ ,వనజ పాల్గొన్నారు.

# మహిళలచే దుర్గామాతకు కుంకుమార్చనలు



**విశ్వంభర, ఆమనగల్లు :** ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాప రమేష్వరి దేవాలయంలో, వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో శుక్రవారం ధనలక్ష్మి అవతారంలో అమ్మావారు భక్తులకు దర్శనం ఇచ్చారు. పెద్ద ఎత్తున యువతులు, మహిళలచే కుంకుమార్చన నిత్య హోమ కార్యక్రమాలు నిర్వహించారు. కన్యకా పరమేశ్వరి ఆలయ అధ్యక్షుడు వీరబ్రహ్మ రామ్మోహన్, వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో అధ్యక్షుడు తల్లోజు విజయ కృష్ణ, ఆధ్వర్యంలో దేవి శంన్నవరాత్రులు కొనసాగుతున్నాయి. మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది

### ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త



**విశ్వంభర, ఎల్బీనగర్:** కళాకారులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది అని టిపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్,అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.హిమాయత్ నగర్ లోని అల్లైడ్ ఆర్టిస్ట్ ఆడిటోరియం లోని ఏడు కొండలు ఆధ్వర్యంలో జరిగిన సేవెన్ హిల్స్ దసరా పురస్కార్ సినీ గీతాల కార్యక్రమంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. మాట్లాడుతూతెలంగాణ సంస్కృతిని, కళలను గొప్పగా ఆదరిస్తూ.. ప్రోత్సహిస్తూ ఎంతో మంది నూతన కళాకారులను వెన్నుతట్టి ముందుకు నడిపించాలి అని ఆయన అన్నారు. వివిధ రంగాల్లో రాణించిన వారికి దసరా అవార్డులు అందజేశారు. కళాకారులు తమ తమ రంగాల్లో రాణించాలని రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కళాకారులని ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సినీ దర్శకుడు రేలంటి నర్సింహా రావు, తెలంగాణ రాష్ట్ర శెట్టి బలిజ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస రావు, వంశీ రామ రాజు, అవార్డ్ గ్రహీతలు నరహోఖి, రామకృష్ణ రావు, వెంకటేష్, విజయ్ కుమార్, వంశీ, శోభారాణి, డాని, సత్యనారాయణ, ప్రసాద్ రావు, గాయనిలు అరుణ, శాలిని, ఆనంద లక్ష్మి, హరి చందన, దేవేందర్, ఐ వి ఎఫ్ నాయకులు నరేష్ గుప్త,శ్రీధర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు




**విశ్వంభర, కడ్తాల్ :** కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ పోరం జిల్లా మాజీ అధ్యక్షులు డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్ ఆధ్వర్యంలో టపాకాయలతో కేక్ కట్ చేసి శ్రీశైలం హైవే జంక్షన్ లో మొక్కలు నాటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నాయకులు మాట్లా డుతూ తన విద్యార్థి దశ నుండి యూత్ కాంగ్రెస్ నాయకుడిగా మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా పార్టీ కష్టాల్లో నష్టాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ అధికారంలో ఉన్న అధికారంలో లేకున్నా పార్టీ బలోపేతం కోసం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్, మాజీ కో ఆప్షన్ సభ్యులు జాంగిర్ బాబా, సేవాదళ్ అధ్యక్షులు లక్ష్మయ్య, గిరిజన నాయకుడు హన్మ నాయక్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్ నాయక్, మాలె మల్లేష్, సత్యం యాదవ్, యాదయ్య గౌడ్, బిక్షపతి, యాదగిరి రెడ్డి, లకృతి నాయక్, చెన్నయ్య, వరికుప్పల రాజు, మంకీ శ్రీను, రమేష్, క్యామ రాజేష్, ఎర్రోళ్ల శ్రీకాంత్, బోస్ రవి, కర్రోల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాముహిక కుంకుమార్చనలు



**విశ్వంభర, పెద్ద శంకరంపేట:** పెద్ద శంకరం పేట పట్టణంలోని తిరుమలాపూర్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గా మాత మండపంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మహిళలు సాముహిక కుంకుమార్చనలు వైభవంగా నిర్వహించారు.. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పసుపు కుంకుమలతో సాముహిక కుంకుమార్చనలు చేశారు. మండల మహిళ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాగం అర్చన చకిలం విశాలసంఖ్యలోమహిళలు పాల్గొన్నారు.

# డిజిటల్ స్మార్ట్ కార్డుల పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన ఎమ్మెల్యే



**విశ్వంభర, నర్సంపేట :** డిజిటల్ స్మార్ట్ కార్డ్ కార్యక్రమాన్ని నాయకులు అధికారులు విజయవంతం చేయాలని నర్సంపేట పట్టణం 18 వ డివిజన్ లో డిజిటల్ స్మార్ట్ కార్డ్ పైలట్ ప్రాజెక్టు నర్సంపేట శాసనసభ్యులు మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, ఓటర్ ఐడి కార్డ్ లాగా కాకుండా అన్నిటిని కలిపి ఒక్కటే స్మార్ట్ కార్డుగా కుటుంబ డిజిటల్ కార్డ్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రజలకు దృష్టికి తీసుకువెళ్లి చైతన్య పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, తాహసిల్దార్ రాజకుమార్, కమిషనర్ జొన్న, పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్లు ఎలకంటి విజయకుమార్ మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు,

# పనుల గుర్తింపు కార్యక్రమం

**విశ్వంభర, ఆత్మకూరు(ఎం:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని పలు గ్రామాల్లో 2025-2026 సంవత్సరానికి గాను ఉపాధి హామీ పథకం పనుల గుర్తింపు కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం రోజు తిమ్మాపురం, లింగరాజుపల్లి, ఖప్రాయపల్లి,తదితర గ్రామాల్లో పర్యటించి పనుల గుర్తింపు కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో రైతులకు అవగాహన కలిపిస్తూ ఎస్సీ ఎస్టీ మరియు సన్న చిన్నకారు రైతుల భూములలో ఉపాధి హామీ పథకంలో చేపట్టబోయే పనులను గుర్తిస్తున్నారు. ఏపీఓ బి రమేష్, ఈసీ ఎస్ శ్రీనివాస్, టీఏలు డి శ్రీశైలం, ఏ మల్లేశం, జె యాదిరెడ్డి, డి నిర్మల ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఏఫ్ఏలు, రైతులు పాల్గొన్నారు.

# సిమెంట్ ఫ్యాక్టరీ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని కొమ్మాయిగూడెం, రామన్నపేట గ్రామాల పరిధిలో ఉన్న రైల్వే స్టేషన్ వెనుక ఉన్న భూముల రైతులకు అబద్ధాలు చెప్పి, వారి దగ్గర 360 ఎకరాల భూమిని కొనుగోలు చేసి, రామన్నపేట మండలంలోని పరిసర గ్రామాల ప్రజలందరినీ కాలుష్యం ఊబిలో ముంచడానికి ఫ్యాక్టరీ పెట్టడం జరుగుతుందని, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్.పి.ఆర్.డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఫ్యాక్టరీ పెట్టడానికి అనుమతి ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈనెల 23 వ తేదీన ప్రజాభిప్రాయ సేకరణకు ముందే, వెంటనే వెనక్కి తీసుకోకపోతే ప్రజల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.పి.ఆర్.డి మండల అధ్యక్షులు బలుగూరి ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి గిరకల్ లింగస్వామి, ఉపాధ్యక్షులు నాగు నరసింహ, ఎం.కృష్ణ, పున్న శ్రీధర్, టి.యాదగిరి, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే కుటుంబం ఒకటే కార్డ్



**విశ్వంభర, పెద్ద శంకరంపేట:** ఒక కుటుంబం ఒక కార్డు లక్ష్యంగా డిజిటల్ కార్డులను అందజేయనున్నట్లు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలో పత్తే నగర్ 20వ వార్డు నందు రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వేను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్వయంగా కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబం యొక్క డేటా అంత ఆ కార్డులో నిక్షిప్తమై ఉండేలా, దేశస్థాయిలో ఆధార్ కార్డు కు ఎంతటి ప్రాముఖ్యం ఉందో అదే స్థాయిలో ఫ్యామిలీ కార్డు పనిచేసేలా ఎక్కడి నుండైనా ఈ కార్డు పనిచేసేలా రూపొందించడం జరుగుతుందని అన్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ సర్వే 7 వరకు



**విశ్వంభర, భూపాలపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్టు సర్వే భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో జరుగుతున్న ప్రక్రియను భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పిలవ రాజయ్య, తోట సుగుణ ల గృహాల్లో జరుగుతున్న సర్వే ప్రక్రియలో కుటుంబ సభ్యుల వివరాలు నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గణపురం మండలంలోని బుర్రకాయలగూడెం, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డును పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసి సర్వే చేపట్టినట్లు తెలిపారు. సర్వేలో కుటుంబంలోని మహిళ పేరు, భర్త, పిల్లల వివరాలు, ఆధార్ కార్డు నెంబర్లు, ప్రస్తుత వయస్సు తదితర వివరాలు సేకరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ఆర్డీవో మంగీలాల్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, తహసిల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు..

# రేవంత్ రెడ్డి మొనగాడు కాదు.. మోసగాడు అని తేలిపోయింది

## అవసరమైతే రాహుల్ గాంధీ ఇంటి ముందు ధర్నా చేసి రుణమాఫీ చేయిస్తాః హరీశ్‌రావు



పది నెలల ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డికి రైతులు, ప్రజలు అంటే పట్టింపు లేదని...ఆయన మొనగాడు కాదు మోసగాడని తేలిపోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు రైతు ధర్నాలో హరీశ్ రావు పాల్గొని ప్రసంగించారు. "రుణమాఫీ చేయడంలో రేవంత్ సర్కార్ విఫలమైంది. కొమరవెల్లి మల్లన్న, యాదాద్రి, భద్రాద్రి, సమ్మక్క - సారలమ్మ మీద ఒట్టు పెట్టి మొనగాడి లెక్క మాట్లాడిండు. కానీ ఇప్పుడు ఆయన మోసగాడు అని తేలిపోయింది. రైతు బంధు, రుణమాఫీ, పింఛన్లు, మహాలక్ష్మి అన్ని చేస్తా అన్నాడు. ఇప్పుడు సప్పుడు లేదు. మొత్తం రుణమాఫీ అయ్యింది రాజీనామా చేయ్ హరీశ్ రావు అని సవాల్ విసిరిండు. మరి రుణమాఫీ అయితే ఇంత మంది రైతులు ధర్నాకు ఎందుకు వచ్చారు..? పాలకుర్తి మండలంలోనే 4314 మందికి రుణమాఫీ కాలేదు" అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

**విశ్వంభర, మహబూబాబాద్:** రాష్ట్రంలో 22 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ అయిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పారు. మిగతా వారికి కాలేదు అన్నడు. చెప్పిన 22 లక్షల మందిలో కూడా కొందరికి పూర్తిగా రుణమాఫీ కాలేదు. రకరకాల కారణాలతో రుణమాఫీ ఆపే ప్రయత్నం చేస్తున్నాడు రేవంత్ రెడ్డి. 31 సాకులు పెట్టి రుణమాఫీ ఎగబెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. రేవంత్ మోసగాడు అని రైతులు, ప్రజలు అంటున్నారు అని హరీశ్‌రావు తెలిపారు. దసరా పండుగలోపు రైతులందరికీ రైతుబంధు ఇవ్వాలని బీఆర్ఎస్ పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొ న్నారు. అవసరమైతే దసరా పండుగ తర్వాత ఢిల్లీకి పోయి రాహుల్ గాంధీ ఇంటి ముందు కూడా ధర్నా చేస్తాం. వరంగల్ డిక్లరేషన్‌లో మాటిచ్చిన ప్రకారం.. రుణమాఫీ చేస్తావా.. చెయ్యవా.. అని రాహుల్ గాంధీ ఇంటి ముందు ధర్నా చేసి మీకు రుణమాఫీ చేయిస్తాను. విడిచిపెట్టే ప్రసక్తే లేదు.. మీరు ధైర్యంగా ఉండండి అని రైతులకు హరీశ్‌రావు భరోసా ఇచ్చారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు రైతు ధర్నాలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఒక్క బస్సు తప్ప ఆరు గ్యారెంటీలు తుస్సే అని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రభుత్వం మాటలు నమ్మి రూ. 2 లక్షలపైన అప్పు కడితే రుణమాఫీ కాలేదు. రేవంత్ రెడ్డి ఇంకెప్పుడు చేస్తావ్. నీకు చెవులు, కళ్ళు ఉంటే చేయ్. రైతుల మీద మిత్తి పడుతున్నది. నువ్వు మాఫీ చెయ్యకుంటే పరిస్థితి ఏం కావాలి..? రెండు లక్షల రుణమాఫీ కాలేదని మహబూబాబాద్‌లో రవి ఆత్మహత్య చేసుకున్నాడు. సిద్దిపేట జిల్లాకు చెందిన సురేందర్ రెడ్డి అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే రేవంత్ రెడ్డి కనిపించడం లేదా..? రైతుల కన్నీళ్లు చూస్తే రాతి గుండెలు కూడా కరుగుతాయి కానీ రేవంత్ రెడ్డి గుండె మాత్రం కరగడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కరోనా సమయంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు ఆపి.. రైతులకు మాత్రం రైతుబంధు ఆపకుండా కేసీఆర్ నిధులు విడుదల చేశారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్‌ది రైతు గుండె. అందుకే రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ చేశారు కేసీఆర్. అన్ని పంటలకు బోనస్ అని ఇప్పుడు సన్నాలకు మాత్రమే ఇస్తున్నారు. అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేసిన మోసాలను ప్రతిపక్షంగా వెంటపడి అడుగుతాం. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు అన్నడు. పది నెలల్లో ఎన్ని ఇచ్చినవ్. కేసీఆర్ పరీక్షలు పెట్టిన 30,000 ఉద్యోగాలు తప్ప నువ్వు ఇచ్చిందేమీ లేదు. మిగిలిన రెండు నెలల్లో రెండు లక్షల ఉద్యోగాలు నింపుతావా..? డీఏలు ఇవ్వక ఉద్యోగులను మోసం చేసిండు. అన్ని వర్గాలకు రేవంత్ రెడ్డి అన్యాయం చేసిండు. రైతులేవరు అధైర్య పడొద్దు. బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది. రేవంత్ రెడ్డి మెడలు వంచి మీకు రుణమాఫీ అమలు చేయిస్తాం అని హరీశ్‌రావు హామీ ఇచ్చారు.

## జె.వి.ఆర్ ఉద్యానంలో మిరప రైతులకు ట్రైనింగ్



**విశ్వంభర, మహబూబాబాద్:** భారతీయ ఉద్యాన పరిశోధన సంస్థ , కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ పరిశోధన సంస్థ జె.వి.ఆర్ రీసెర్చ్ స్టేషన్ అనుబంధంగా మల్యాల రైతు వేదికలో షెడ్యూల్ తెగల రైతులకు 'షెడ్యూల్డ్ తెగల ఉప ప్రణాళిక సౌజన్యంతో' మిరప సాగులో మేలైన వ్యవసాయ పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ టి. హెచ్. సింగ్ మాట్లాడుతూ రైతులు మిరప తోటలో సాగులో తీసుకోవాల్సిన తీసుకోవలసిన జాగ్రత్తలు, మేలైన యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు వివరించారు. డాక్టర్ పొన్నం నరేష్ మాట్లాడుతూ నల్ల తామర యాజమాన్య పద్ధతులు, ఎరువుల యాజమాన్యం, మిరప కోత అనంతరం చర్యలు గురించి రైతులకు సూచనలు చేశారు. కెవికె శాస్త్రవేత్త రాంబాబు, ఏఈఓ సరిత, 60 మంది ఎస్టీ రైతులు పాల్గొన్నారు.

## గాయత్రి దేవి అవతారంలో దుర్గామాత



**విశ్వంభర, సంస్థాన్ నారాయణపూర్** : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని అన్నపూర్ణేశ్వరి ఆశ్రమంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఆశ్రమ నిర్వాహకులు శ్రీ శంకరనంద స్వామీజీ ఆధ్వర్యంలో గురువారం నుండి ప్రారంభమయ్యాయి, రెండవ రోజు అమ్మవారు గాయత్రి దేవి అవతారంతో భక్తులకు దర్శనమిచ్చారు. అన్నపూర్ణేశ్వరి ఆశ్రమంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిత్యా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డులు



**విశ్వంభర, వికారాబాద్** : ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డులు అందించే దిశగా అధికారులు పనిచేయాలని సెర్ప్ సీఈఓ, జిల్లా ప్రత్యేక అధికారి దివ్య దేవరాజన్ తెలిపారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొంపల్లిలో డిజిటల్ కుటుంబ ఇంటింటి సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతిలతో కలిసి సెర్ప్ సీఈఓ, జిల్లా ప్రత్యేక అధికారి దివ్య దేవరాజన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి ఆ డిజిటల్ కార్డు అందజేయనున్నట్లు, అధికారులు మున్సిపల్ వార్డుల్లో, గ్రామాల్లో వచ్చే అధికారులకు తమ కుటుంబాల సమాచారాన్ని అందజేయాలన్నారు. సర్వే బృందాలు తమ గ్రామాలకు వచ్చినప్పుడు అందుబాటులో ఉండి తమ సమాచారాన్ని అందజేయాలని ఆమె ప్రజలకు సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో డిఆర్‌డిఓ శ్రీనివాస్, ఇడియం మహమూద్, మున్సిపల్ పాల్గొన్నారు.

## మహేష్ గౌడ్ మృతి తీరని లోటు



**విశ్వంభర, భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు బుర్ర మహేష్ గౌడ్ కు శుక్రవారం ఉదయం గుండె పోటు రావడంతో చికిత్స నిమిత్తం చిట్యాల సివిల్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. కాగా విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు చందుపట్ల సత్యపాల్ రెడ్డి చిట్యాల మండల కేంద్రంలోని తన నివాసం వద్ద ఉన్న పార్థివ దేహానికి పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి..ఓదార్చారు. ఆయన మాట్లాడుతూ బుర్ర మహేష్ గౌడ్ మృతి బిజెపి పార్టీకే కాకుండా కుటుంబానికి తీరని లోటని అన్నారు. అలాగే ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయనకు స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆకాంక్షించారు.

## సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**విశ్వంభర, రంగారెడ్డి జిల్లా** : పటాన్ చేరు సద్దుల బతుకమ్మ పర్వదినం పురస్కరించుకొని ఈ నెల 10వ తేదిన పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై నిర్వహించబోయే బతుకమ్మ సంబరాల ఏర్పాట్లను శనివారం ఉదయం పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు. ప్రధానంగా బతుకమ్మ ఘాట్ వద్ద మహిళల సంఖ్యకు అనుగుణంగా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఏఎంసీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పియస్, యంయస్పీ అనుబంధ సంఘాల జిల్లా కార్యవర్గ సమావేశం



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) :** ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండానే మాదిగలను మోసం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ నిలుపుదల చేయాలని శుక్రవారం రోజు స్థానిక రహదారి బంగ్లాలో ఎమ్మార్పీఎస్, యం యస్ పీ అనుబంధ సంఘాల జిల్లా కార్యవర్గ సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ అధ్యక్షతన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యం యస్ పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ ముప్పై ఏండ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత భారత సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పును ఆగష్టు1న వెలువరించడం జరిగింది. తీర్పును ఇచ్చిన మరుక్షణమే నిండు అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి వర్గీకరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇప్పటికే ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ కి మరియు రాబోయే నోటిఫికేషన్ లో కూడా వర్గీకరణకి అనుగుణంగా ఉంటుందని, అలాగే గ్రూపు 1&2 మరియు మెడిసిన్ సీట్ల కేటాయింపు, విశ్వ విద్యాలయాల్లో సీట్ల కేటాయింపు, ప్రయివేటు రంగంలో కూడా వర్గీకరణకి అనుగుణంగా చేస్తామని హామి ఇచ్చి ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాలలో 11,062 ఉపాధ్యాయ నియామకాల్లో వర్గీకరణ అనుగుణంగా న్యాయమైన వాటా 1200ల ఉద్యోగాలు మాదిగలు మరియు ఉపకులాలకి రావాల్సి ఉండగా కేవలం 200 మందికే ఉద్యోగాలు రావడం మరియు ఈ నెల 9న నియామక పత్రాలు ఇవ్వడం మాదిగలకు మరియు ఉపకులాలకి తీరని అన్యాయం చేసినట్టేనని అన్నారు.

## క్రిప్టో కరెన్సీలో ఎవరైనా పెట్టుబడులు పెట్టొచ్చు



**విశ్వంభర, బషీర్ బాగ్:** క్రిప్టో కరెన్సీ దందా చేస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొని అరెస్టు అయిన నిర్మల్ కు చెందిన పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసినట్టు న్యాయవాది హబీబ్ సుల్తాన్ అలీ తెలిపారు. పోలీసులు ఈ కేసును సుమోటోగా తీసుకొని గత 30 రోజుల జ్యూడీషియల్ కస్టడీలో ఉన్న వీరిపై ఏ ఒక్క ఫిర్యాదు కూడా వ్యతిరేకంగా నమోదు కాకపోవడం వల్ల బెయిల్ ఇస్తున్నట్టు హైకోర్టు పేర్కొన్నదని ఆయన వెల్లడించారు. శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో పలువురు న్యాయవాదులతో కలిసి ఆయన మాట్లాడుతూ క్రిప్టో కరెన్సీలో ఎవరైనా పెట్టుబడులు పెట్టవచ్చని, ఏవిధమైన ఆంక్షలు ఉండవని సీనియర్ న్యాయవాది ఎంపి కశ్యప్ ఈ కేసుపై వాదనలు వినిపించారని తెలిపారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన ధర్మాసనం ప్రభుత్వ టీచర్లకు, ఉద్యోగులకు ఐదుగురికి బెయిల్ ఇచ్చిందని వివరించారు. సమావేశంలో న్యాయవాదులు హబీబ్ సుల్తాన్ అలీ బి.రాజేశ్వరి, ఎం.హేమలత, డి. సునీత యాదవ్, సి. హెచ్.సుభద్ర, డి. విజయదుర్గ పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభించిన ఆశాదీప్ రెడ్డి



**విశ్వంభర, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని స్టేడియంలో జల్సా యూత్ క్రికెట్ టీం దసరా సెలవులలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీలను శుక్రవారం కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం టాస్ వేసి ఇరు జట్ల టీం క్రీడాకారులకు మిగతా జట్ల సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. టోర్నమెంట్ నిర్వాహకులకు నా తరపున ఎప్పటికీ ప్రోత్సాహం ఉంటుందని, క్రికెట్లో పట్టణ స్థాయి నుండి రాష్ట్ర, దేశ స్థాయిలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జల్సా క్రికెట్ యూత్ క్రీడాకారులు, అశోక్, కొండల్, పట్టణ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లకు సిద్ధం కావాలి



**విశ్వంభర, భూపాలపల్లి** : ధాన్యం దిగుబడి అంచనా మేరకు కొనుగోళ్లకు సిద్ధం కావాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో వ్యవసాయ, పౌర సరఫరాలు, మార్కెటింగ్, సహకార పరిశ్రమలు, డిఆర్డీఏ శాఖల అధికారులతో దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు, కొనుగోలు కేంద్రాలల్లో సౌకర్యాలు కల్పన, కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు శిక్షణా తరగతులు నిర్వహణ తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఒక లక్ష ఐదు వేల ఆరు వందల యాభై ఎకరాల్లో వరి సాగు జరిగిందని దాదాపు 2 లక్షల మెట్రిక్ టన్నుల వరకు దాన్యం వచ్చే అవకాశం ఉందని అంచనా మేరకు 300 కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వరి కోతలు ప్రారంభాన్ని బట్టి కోనుగోలు చేసేందుకు సిద్దంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల సంస్థ డిఎం రాములు, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, సహకార అధికారి వాలియా నాయక్, మార్కెటింగ్ డిఎం కనక శేఖర్, పరిశ్రమల శాఖ జిఎం సిద్ధార్థ రెడ్డి, డిఆర్డిఎ డిపిఎం రవి, ఈడీఎం శ్రీకాంత్ పాల్గొన్నారు.

## గౌతమ్ నగర్ నూతన అధ్యక్ష కమిటీపై అభ్యంతరం వ్యక్తం చేసిన దుర్గయ్య



**విశ్వంభర, మేడ్చల్‌జిల్లా:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ గౌతమ్ నగర్ కాలనీలో బుధవారం ఎంగిలి పూల బతుకమ్మ పండుగ రోజున రాత్రికి రాత్రి అధ్యక్షునిగ భూపతి సారయ్యను ప్రకటించారని, కమిటీని కూడా ఏర్పారచారని దానికి అభ్యంతరం వ్యక్తం చేస్తూ బొక్కి దుర్గయ్య ఆరోపించారు. కాలనీవాసులకు ఎవరికి ఎలాంటి సమాచారం లేకుండా నలుగురు ఐదుగురు మాత్రమే నిర్ణయించుకొని అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నారని, ఇది ఏ విధంగా సబబు అని గౌతమ్ నగర్ ప్రస్తుత అధ్యక్షులు బొక్కి దుర్గయ్య మండిపడ్డారు. వారి యొక్క ఎన్నికను తాను ఖండిస్తూ కాలనీవాసులతో మమేకమై గత 15 సంవత్సరాలుగా అధ్యక్ష పదవిలో ఉంటూ కాలనీవాసుల సమస్యలను తీర్చుకుంటూ ముందుకు సాగానని కానీ చిన్న సమాచారం కూడా ఇవ్వకుండా వారికి నచ్చినట్టుగా, ఇష్టానుసారంగా అధ్యక్షున్ని ఎన్నుకొన్నారని దీనిని వ్యతిరేకిస్తున్నానని ఆరోపించారు. ఒకవేళ ప్రజా తీర్పు ఇదే అయితే కాలనీవాసులతో ఓటింగ్ పద్ధతి ద్వారా ఎన్నుకొని అధ్యక్షునిగా ప్రకటించాలని లేనియెడల ఈ అధ్యక్ష కార్యదర్శులను అధికార పూర్వకంగా ప్రకటించుటకు ఒప్పుకోమని దుర్గయ్య వెల్లడించారు.

## నీటి సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడండి

### నగర మేయర్ గుండు సుధారాణి



**విశ్వంభర, వరంగల్ :** నీటి సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శుక్రవారం దేశాయిపేట లోని ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ ను మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి నీటి సరఫరా తీరు, నీటి నాణ్యత నిర్ధారణ ను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధర్మా సాగర్ నుండి వచ్చే నీటి లో (రా వాటర్) మలినాలు తొలగించడానికి అందులో కలిపే రసాయనాల మోతాదును మేయర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మేయర్ ప్రజలకు నీటి సరఫరా లో ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన త్రాగు నీరు అందేలా చర్యలు చేపట్టాలని మేయర్ అన్నారు. అంతకు ముందు నీటి నాణ్యత నిర్ధారణకు నిర్వహించిన పరీక్షలను మేయర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ శ్రీనివాస్, డి ఈ లు రంగారావు, కృష్ణమూర్తి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.


# రాష్ట్రంలో బాలికలకు, మహిళలకు కరువైన భద్రత

## హెచ్చరించినా నిర్లక్ష్యం వీడని కాంగ్రెస్ సర్కార్: హరీశ్ రావు



**విశ్వంభర, హైదరాబాద్:** రాష్ట్రంలో బాలికలు, మహిళలకు భద్రత కరువైందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. భద్రత కల్పించాల్సిన ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నదని చెప్పారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని హెచ్చరించినా నిర్లక్ష్యం వీడటం లేదని ఆగ్రహం వ్యక్తంచేరు. ప్రతిరోజు ఎక్కడో ఒకచోట అత్యాచార ఘటనలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ఇద్దరు మైనర్ బాలికలపై జరిగిన అత్యాచార ఘటన వార్త నన్ను తీవ్రంగా కలచివేసిందన్నారు. హోం మంత్రిత్వ శాఖను కూడా తానే నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించడంలో సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు. ఇందిరమ్మ రాజ్యం అని ఊదరగొట్టడమే కానీ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యతలో మహిళలకు భద్రత లేదని తేటతెల్లమయిందంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు.'రాష్ట్రంలో బాలికలకు, మహిళలకు భద్రత కరువైంది. భద్రత కల్పించవలసిన ప్రభుత్వం బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తోంది. ఇద్దరు మైనర్ బాలికలపై జరిగిన అత్యాచార ఘటన వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని సాక్షాత్తు అసెంబ్లీ వేదికగా ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించినా నిర్లక్ష్యం వీడలేదు. ఫలితంగా ప్రతి రోజూ రాష్ట్రంలో ఎక్కడో ఒక చోట అత్యాచార ఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. 9 నెలల కాంగ్రెస్ పాలనలో రెండు వేలకు పైగా అత్యాచారాలు జరిగాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. హోం మంత్రిత్వ శాఖను కూడా తానే నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించడంలో సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారు. గత ప్రభుత్వం మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది. షీ టీమ్స్, సఖి భరోసా కేంద్రాలు ఏర్పాటుచేసి భద్రత కల్పించింది. కానీ ఇందిరమ్మ రాజ్యంఅని ఊదరగొట్టడమే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యతలో మహిళా భద్రత లేదని తేటతెల్లమైంది. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి శాంతి భద్రతల పర్యవేక్షణకు చర్యలు చేపట్టాలి. మైనర్ బాలికలపై అత్యాచారానికి పాల్పడిన దుర్మార్గులకు కఠినశిక్షలు పడేలా చేయాలని డిమాండ్ చేశారు.

## నాగార్జున పిటిషన్‌పై విచారణ వాయిదా



**విశ్వంభర, హైదరాబాద్:** అక్కినేని కుటుంబంపై మంత్రి కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. దీంతో నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో అక్కినేని నాగార్జున పరువు నష్టం దావా వేశారు. సెక్షన్ 356 బీఎన్ఎస్ కింద చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు. అయితే న్యాయమూర్తి సెలవులో ఉండటంతో విచారణ వాయిదా పడింది. సోమవారం దీనిపై విచారణ జరుగనుంది.మంత్రి సురేఖ మీడియా సమావేశంలో మాట్లాడిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో, టీవీల్లో, పత్రికల్లో ప్రధానంగా వచ్చాయని నాగార్జున తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ కథనాల క్లిప్పింగులను కోర్టుకు సమర్పించారు. మంత్రి వ్యాఖ్యలతో తాను షాక్‌కు గురయ్యానని, అక్కినేని కుటుంబానికి ఉన్న పేరు ప్రతిష్ఠలకు భంగం కలిగించారని పిటిషన్‌లో వివరించారు. కేటీఆర్‌పై తప్పుడు ఆరోపణలు చేశారని, కన్వెన్షన్‌హాల్ కూల్చడానికి, మంత్రి వ్యాఖ్యలకు ఎలాంటి సంబంధంలేదని తెలిపారు.కన్వెన్షన్ సెంటర్ తనకు (నాగార్జున) చెందినదని, నాగచైతన్య–సమంత విడాకులకు లింక్ లేదని, కేటీఆర్‌పై నిందారోపణలు చేసి అక్కినేని కుటుంబానికి ఉన్న పరువుకు నష్టం కలిగించేలా ఆమె వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. జాతీయ చానళ్లు కూడా మంత్రి మీడియా సమావేశాన్ని ప్రసారం చేశాయని తెలిపారు. బిగ్‌బాగ్ హోస్ట్‌గా, సినిమా హీరోగా, నిర్మాతగా తనకు, తమ కుటుంబానికి ఉన్న పేరు ప్రతిష్ఠలను పాడుచేసేలా మంత్రి వ్యాఖ్యలు ఉన్నాయని, కావాలని ఆమె తమ కుటుంబాన్ని టార్గెట్ చేసి మాట్లాడారని పేర్కొన్నారు. తమకు న్యాయం చేయాలని, కేసు నమోదు చేసి వాస్తవాలను వెలికి తీయాలని కోర్టును కోరారు.

## అన్నపూర్ణ అలంకారంలో భద్రకాళీ అమ్మవారు



**విశ్వంభర, వరంగల్:** ప్రసిద్ధ భద్రకాళీ ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. రెండో రోజైన శుక్రవారం భద్రకాళి అమ్మవారు అన్నపూర్ణ అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళీ శేషు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం ఆలయ ప్రాంగణంలో భక్తులు బారులు తీరారు.

### భద్రా చలంలో ప్రారంభమైన శరన్నవరాత్రులు..

ఇక భద్రాచలం రామాలయంలో దేవీశరన్నవరాత్రి మహోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఆదిలక్ష్మి అలంకరణలో శ్రీలక్ష్మీతాయారు అమ్మవారు దర్శనమిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి విశేష అభిషేకం, అలంకార దర్శనం నిర్వహించారు. మధ్యాహ్నం మహా నివేదన, అనంతరం సామూహిక కుంకుమార్చన నిర్వహిస్తారు. సాయంత్రం విశేష దర్బారు సేవ, మంత్ర పుష్పం, తిరువీధి సేవ నిర్వహించనున్నారు.

## 5న రీజినల్ మీట్



విశ్వంభర, కల్వకుర్తి : ఈనెల 5న లైన్స్ క్లబ్ ల రీజనల్ చైర్మన్ మరియు జోన్ అడ్వైజర్ కమిటీల సమావేశం కల్వకుర్తిలోని లయన్స్ భవన్ లో నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ లయన్ తెప్ప శ్రీను, జోన్ చైర్మన్ సంపతి జనార్దన్ రెడ్డిలు తెలిపారు. రీజియన్ చైర్మన్ తెప్ప శ్రీను మాట్లాడుతూ జోన్ 1 పరిధిలోని లైన్స్ క్లబ్ ఆఫ్ అచ్చంపేట, లైన్స్ క్లబ్ ఆఫ్ నాగర్ కర్నూల్, లైన్స్ క్లబ్ ఆఫ్ జడ్చర్ల, లైన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా, జోన్ 2 పరిధిలోని లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్, లైన్స్ క్లబ్ ఆఫ్ బాలాజీ నగర్, లైన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి, లైన్స్ క్లబ్ ఆఫ్ కందుకూర్,జోన్ 3పరిధిలోని లైన్స్ క్లబ్ ఆఫ్ షాద్నగర్ స్టార్స్, లైన్స్ క్లబ్ ఆఫ్ షాద్నగర్ టౌన్, లైన్స్ క్లబ్ ఆఫ్ షాద్నగర్ సేవా సంకల్ప్ క్లబ్ ల అధ్యక్షులు, కార్యదర్శిలు, కోశాదికారులు విధిగా సాయంత్రం 5గంటల వరకు కల్వకుర్తిలోని లయన్స్ భవన్ లో చేపట్టే రీజినల్ మీట్ కు హాజరుకావాలని లయన్ రీజియన్ చైర్మన్ తెప్ప శ్రీను కోరారు. అదేవిధంగా జోన్ అడ్వైజర్ కమిటీ సమావేశంఅదే రోజు జూన్ అడ్వైజర్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు జోన్ చైర్మన్ సంపతి జనార్దన్ రెడ్డి తెలిపారు. తమ జోన్ పరిధిలోని లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, హైదరాబాద్, బాలాజీ నగర్, లైన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి, లైన్స్ క్లబ్ ఆఫ్ కందుకూరు, లైన్స్ క్లబ్ లఅధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, హాజరుకావాలని వారుచేసే కార్యక్ర మాలను ,పూర్తి వివరాలను తెలియపర చా లని జోన్ చైర్మన్ సంపతి జనార్ధన్ రెడ్డి కోరారు.

# మత్స్యకారుల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### బీమా పథకం ద్వారా 5లక్షల ప్రమాద బీమా
### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**విశ్వంభర, వరంగల్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులఅభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా చేపపిల్లల ఉత్పత్తిని గణనీయంగా పెంచాలానే ఉద్దేశ్యంతో చేప పిల్లలను ఉచితంగా పంపిణి చేస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున కాజిపేట ఫాతిమానగర్ వడ్డేపల్లి పెద్ద చెరువులో జిల్లా మత్స్యకారులశాఖ అధికారులతో కలిసి చేప పిల్లలను పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 2024–25 సంవత్సరము గాను 13.19లక్షల చేప పిల్లలను 100% సబ్సిడీ పై సరఫరా చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు.నియోజకవర్గంలో 5 మత్స్యకార సహకార సంఘాల సొసైటీలు ఉన్నాయని, వడ్డేపల్లి పరిధిలోని 4 చెరువులలో 4.38లక్షలచేప పిల్లలను పంపిణి చేస్తున్నామని పేర్కొన్నారు. గతంలో మహానగరంలో సుమారు 700 ల చెరువులలో పంపిణి చేసే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 811 చెరువులలో పంపిణికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.వరంగల్ లో కూడా రెవిన్యూ శాఖ, నీటిపారుదల శాఖ అధికారులకు కచ్చితమైనా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.చేప పిల్లల పెంపకానికి ఉత్సహవంతులకు ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు.మత్స్యకార సొసైటీ సభ్యులు కూడ చెరువుల పరిరక్షణలో తమ వంతు భాద్యత నిర్వార్తించాలని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గజపాక రమేష్, సుధాకర్, పున్నం చందర్, మాజీ కార్పొరేటర్ లు చుంచు అశోక్,నాగరాజు, మత్స్యశాఖ సహకార సంఘాల నాయకులు నర్సింగ్, కోటేశ్వర్ రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగరిక రమాకాంత్, లక్ష్మణ్, రమేష్, మహేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ చైర్మన్ దారబోయిన ప్రణయ్ దీప్,వైస్ చైర్మన్ సిరబోయిన్ సతీష్,ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు కూర వెంకట్, 60 వ డివిజన్ కాంటెస్టడ్ కార్పో రేటర్ మండల సమ్మయ్య, అడిషన్ కలెక్టర్ వెంకట్ రామ్ రెడ్డి, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ శంకర్ రాథోడ్, జిల్లా మత్స్యశాఖ సంక్షేమ అధికారి నాగమణి, జిల్లా మత్స్యశాఖ సంఘాల ప్రమోటర్ బుస్స మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మహిళా వ్యతిరేక మనస్తత్వానికి నిదర్శనం

### సమంతపై వ్యాఖ్యలను తప్పుబట్టిన కేంద్ర మంత్రి



**విశ్వంభర, ఢిల్లీ:** టాలీవుడ్ స్టార్ నటి సమంత వ్యక్తిగతజీవితంపై తెలంగాణ మంత్రి కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. నాగచైతన్య, సమంత విడాకులపై కొండా సురేఖ మాటల్లాడిన తీరు.. అక్కినేని కుటుంబంపై చేసిన వ్యాఖ్యలు సినీఇండస్ట్రీతోపాటు రాజకీయ వర్గాల్లో తీవ్ర దూమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖలపై ఇప్పటికే సమంతకు నాగార్జునకు పలువురు మద్దతుగా నిలిచారు. తాజాగా మహిళా మంత్రి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తీవ్రంగా స్పందించారు. పలువురు సినీ ప్రముఖులపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఓ మహిళామంత్రి చేసిన వ్యాఖ్యలు దిగ్భ్రాంతిని కలిగించాయని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ మహిళా వ్యతిరేక మనస్తత్వానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు.ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. 'సినీ ప్రముఖులను దూషిస్తూ తెలంగాణ ప్రభుత్వంలోని ఓ మహిళా మంత్రి చేసిన వ్యాఖ్యలు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి. మన దేశానికి ఎంతో గర్వకారణమైన వినోద పరిశ్రమను కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా చూపించే ప్రయత్నాలు చేస్తోందో ఈ మాటలను బట్టి అర్థమవుతోంది. అంతేకాదు, మంత్రిమాటలు కాంగ్రెస్ మహిళా వ్యతిరేక మనస్తత్వాన్ని సూచిస్తున్నాయి. మన సమాజంలో ఇలాంటి విమర్శలకు స్థానం లేదు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీతో పాటు, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మౌనం వహిస్తోంది. వారి మౌనం వెనుక ఆమె వ్యాఖ్యలకు మద్దతు ఇస్తున్నట్లుగా కనిపిస్తోంది' అని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు.

## నేనొక నియంతను.. తప్పంటే తప్పు.. ఒప్పంటే ఒప్పు..

### టీజీపీఎస్సీ గోడలకు వెలసిన పోస్టర్లు




విశ్వంభర, హైదరాబాద్:తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తప్పులతో నిరుద్యోగులకు ఎన్ని తిప్పలో అంటూ కమిషన్ కార్యాలయం ముందు పోస్టర్లు వెలిశాయి. టీజీపీఎస్సీ అనే నేను ఒక నియంతను, తప్పు అంటే తప్పు.. ఒప్పు అంటే ఒప్పు అంటూ కార్యాలయ గోడలకు, గేట్లకు గుర్తు తెలియని వ్యక్తులు పోస్టర్లు అంటించారు. గ్రూప్–1లో 150 ప్రశ్నలు తయారు చేయలేని టీజీపీఎస్సీ ఎందుకు.. సిగ్గు సిగ్గు అంటూ పేర్కొన్నారు. గ్రూప్–1 ప్రిలిమినరీలో 150 ప్రశ్నలకు 14 ప్రశ్నలు తప్పుగా వచ్చాయని, గ్రూప్–4లో 300 ప్రశ్నలకుగాను ఎన్ని తప్పులున్నాయో అని సందేహం వ్యక్తం చేశారు. పరీక్షలు కూడా పెట్టలేని స్థితికి టీజీపీఎస్సీ దిగజారిందా అని ప్రశ్నించారు.మరోవైపు హైదర్‌గూడలోని తెలుగు అకాడమీ ముందు కూడా పోస్టులు అంటించారు. ఎవరూ తెలుగు అకాడమీ బుక్‌లు కొనకండి.. చదవకండి అని పేర్కొన్నారు. తెలుగు అకాడమీ పుస్తకాలు పోటీ పరీక్షలకు ప్రామాణికం కాదని ప్రభుత్వం కోర్టుకు తెలిపిన విషయం తెలిసిందే.

## దివ్యాంగుడికి ఎమ్మెల్యే చేయూత



**విశ్వంభర ,సంగారెడ్డి:** పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో కుటుంబ సభ్యులను కోల్పోయి వెన్నుపూస గాయంతో ఉపాధి లేకతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దివ్యాంగుడికి అండగా నిలిచారు. సొంత నిధులతో ఆటో అందించి తన ఉదారతను చాటుకున్నారు.గుమ్మడిదల మండలందోమడుగు గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదంలో తన కుటుంబ సభ్యులను సైతం కోల్పోయాడు.తల్లితో కలిసి జీవనం కొనసాగిస్తున్నాడు. ప్రమాదంలో వెన్నుపూసకు గాయం కావడంతో ఉపాధిలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులుఎదుర్కొంటున్నాడు. స్వయం ఉపాధికల్పించాలని ఇటీవల ఎమ్మెల్యే జీఎంఆర్ ను కలిసి విజ్ఞప్తి చేయగా. .వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ 3 లక్షల రూపాయలు సొంత నిధులు వెచ్చించి ఆటో కొనుగోలు చేశారు. ఈ మేరకు శుక్రవా రం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. ఎమ్మెల్యే జీఎంఆర్ చేతుల మీదుగా విష్ణువర్ధన్ రెడ్డికి ఆటో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని వికలాంగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామని తెలి పారు. గతంలో దేశంలోని మొట్టమొదటిసారిగా నియోజకవర్గ పరిధిలోని దివ్యాంగుల కోసం 400 స్కూటీలు అందించడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ అండగా నిలుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెలిమల పిఏసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, షకీల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**విశ్వంభర, మహబూబాబాద్:** కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, సంబంధిత అధికారులతో కలిసి ఎల్ఆర్ఎస్ పై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు,మహబూబాబాద్ జిల్లాలోని మున్సిపల్, గ్రామపంచాయతీ పరిధిలలో దరఖాస్తు చేసుకున్న ఎల్ఆర్ఎస్ లను క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాల వారీగా పరిశీలించి ఇలాంటి సమస్యలు లేని దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు,ఇరిగేషన్ శాఖ వారు ఎఫ్ టీ ఎల్, రెవెన్యూ ప్రభుత్వ భూమి చెరువు శికం, దేవాదాయ నాలా, తదితర భూములను, పరిశీలించాలని, మున్సిపల్ పంచాయతీ సిబ్బంది డాక్యుమెంటేషన్ ప్రిపరేషన్ పరంగా పరిశీలించాలన్నారు,దరఖాస్తుదారులకు జాయింట్ సర్వే బృందం ముందస్తు సమాచారం తెలిపి క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు వాస్తవాలను గుర్తించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అందుకుగాను ఎల్ వన్, ఎల్ టు, బృందాలు యాక్షన్ ప్లాన్ ప్రకారం విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు, ఈ సమీక్షా సమావేశంలో మహబూబాబాద్ తొర్రూర్ ఆర్డీవోలు అలివేలు నరసింహారావు, డిపిఓ హరిప్రసాద్, డిటిసిపి సాయిరాం, తహసిల్దార్లు,మున్సిపల్ కమిషనర్లు, ఇరిగేషన్, అధికారులు ఎంపీఓలు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## పాము కాటుకు మహిళ మృతి



**విశ్వంభర, జగిత్యాల :** పాము కాటుకు గురై ఓ మహిళ మృతి చెందింది.ఈ విషాదకర సంఘటన కథలాపూర్ మండలం తాండ్రల గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పత్రి లక్ష్మి (31) అనే మహిళ మొక్కజొన్న పంట కోయడానికి వెళ్లగా కూలికి వెళ్లగా పాము కాటుకు గురైంది. వెంటనే గమనించిన స్థానికులు హాస్పిటల్‌కు తరలించే లోపే మృతి చెందింది. నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మి మృతితో బంధువుల రోదనలు మిన్నంటాయి. ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## సోయా పంటకు ప్రభుత్వమే బోనస్ ఇచ్చి కొనుగోలు చేయాలి



విశ్వంభర, నిజామాబాద్ : ఎకరానికి 6 కిలోల సీలింగ్ లేకుండా పండిన మొత్తం సోయా పంటనుఎంఎస్‌పీ ధరకు అదనంగా రూ.500 బోనస్ ఇచ్చి పంటను మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లాలో మంత్రుల రివ్యూ మీటింగ్ ఉన్న విషయాన్ని ఈ రోజే తెలపడంతో మీటింగ్ వెళ్లలేని పరిస్థితి కల్పించారన్నారు. దీంతో సోయా కొనుగోలు పై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలి అనుకున్న డిమాండ్ లను మీడియా ద్వారా ఎమ్మెల్యే తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వమే సోయా పంట కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయాలన్న తన డిమాండ్‌ను గుర్తు చేశారు. తదనంతరం ప్రభుత్వం మొక్కుబడిగా మాత్రమే కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేసిందని విమర్శించారు.ఎకరానికి 10 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడి వస్తే ప్రభుత్వం ఎకరానికి 6 క్వింటాళ్ల మట్టుకు మాత్రమే తీసుకుంటామంటుంది. మిగతా పంటను అమ్ముకోవాలంటే రైతులు మళ్లీ ప్రైవేట్ వ్యాపారుల చుట్టూ తిరిగి క్వింటాలుకు 4,300 రూపాయలకే అమ్ముకోవాలా? అని ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లాలో 1,30,000 ఎకరాలలో సోయా పంట పండుతుంది (కామారెడ్డి 90 వేలు,నిజామాబాద్ 40 వేలు ఎకరాలు) మీడియా ద్వారా ప్రభుత్వానికి, జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రులకు డిమాండ్ చేస్తున్న ..ఎకరానికి 6 కిలోల సీలింగ్ లేకుండా పండిన మొత్తం సోయాపంటను కొనుగోలు చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగా %మీరా% ధర కంటే అదనంగా 500 బోనస్ ఇచ్చి క్వింటాలుకు 5,392 రూపాయలు చెల్లించాలి. లేదంటే రైతుల పక్షాన %దీ=హా% పార్టీ తరఫున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభం



**విశ్వంభర,అంబర్పేట్ :** గోల్నాక డివిజన్ పరిధిలో తిరుమల్ నగర్ ఏకే ప్లాజా వద్ద రూ.7 లక్షల నిధులతో చేపట్టిన డ్రైనేజీ పైప్ లైన్ పనులకు శుక్రవారం అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ , కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారి ఏఈ రోహిత్, స్థానిక ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూటికి నూరు శాతం

## వానకాలం ధాన్యం సేకరణ చేయాలి: కలెక్టర్



**విశ్వంభర, నల్లగొండ:** ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా నూటికి నూరు శాతం వాన కాలం ధాన్యం సేకరణ చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. 2024-25 ఖరీఫ్ ధాన్యం సేకరణ పై శుక్రవారం అయన మండల స్థాయి బృందాలతో కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా పోలీస్ అధికారులు గట్టి నిఘా ఏర్పాటు చేయాలని, చెక్ పోస్టుల వద్ద తనకిని కట్టుదిట్టం చేయాలన్నారు. జిల్లాలో దాన్యం తీసుకువెళ్లే వాహనాలకు ప్రత్యేకంగా స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని, ఇతర రాష్ట్రాల నుండి ఎట్టి పరిస్థితులలో ధాన్యం జిల్లాలోని కొనుగోలు కేంద్రాలలో అమ్మడానికి వీలులేదని, ఈ విషయంపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని పునరుద్ఘాటించారు. ఈ సంవత్సరం నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేయడం, నల్గొండ జిల్లాలో అత్యధిక సామర్థ్యం ఉన్న రైస్ మిల్లులు ఉండడం, ఎక్కువ సంఖ్యలో మిల్లులు ఉండడం, గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం 20,000 ఎకరాలు అదనంగా వరి పండించడం జరిగిందని, దీనితో పాటు ప్రభుత్వం సన్నధాన్యానికి 500 రూపాయలు బోనస్ ప్రకటించడం వంటి కారణాలవల్లఈ సంవత్సరం రాష్ట్రంలోనే నల్గొండ జిల్లాలో అత్యధికంగా వరి పంట మార్కెట్‌కు రానుందని, ఈ అన్ని కారణాల వలన జిల్లాలో ఎక్కువ ధాన్యం కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అందువల్ల జిల్లా నుంచి మొదలుకొని మండల స్థాయి బృందాల వరకు పూర్తిగా ధాన్యం కొనుగోలు పైన దృష్టి సారించి అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లు చేయకూడదని అన్నారు. ఈ విడత ధాన్యం కొనుగోలులో అన్ని శాఖలను భాగస్వామ్యం చేస్తున్నామని, సమన్వయంతో ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. మండలాలలో మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఎంపీడీవో అధ్యక్షతన ధాన్యం కొనుగోలును నిర్వహించాలని, సన్నధాన్యానికి, దొడ్డు ధాన్యానికి వేరువేరు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. . ధాన్యాన్ని అమ్మినప్పుడే రైతులు కొను గోలు కేంద్రాలలో తప్పనిసరిగా పట్టాదారు పాస్ పుస్తకం ,ఆధార్ కార్డు, బ్యాంకు ఎకౌంటు డీటెయిల్స్ అదే రోజే సెంటర్ ఇన్చార్జికి ఇవ్వా లన్నారు. లేనట్లయితే ధాన్యం అమ్మిన డబ్బులు వారి అకౌంట్లో జమ అయ్యేందుకు సమయం పడుతుందని, అలాకాకుండా ముందే ఇచ్చినట్ల యితే తక్షణమే డబ్బులను వారి అకౌంట్లో వేసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే ట్రక్ సీట్లు ఇవ్వాల ని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి వచ్చే దాన్యంను నియంత్రిం చేందుకు గాను వాడపల్లి, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే లారీలను వెంటనే సీజ్ చేయాలని, ఎక్కడైనా సమస్యలు వచ్చే అవకాశం ఉంటే ముందే గుర్తించి వాటిని నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు .అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు, చండూరు ఆర్డీవో సుబ్రహ్మణ్యం, నల్గొండ ఇన్చార్జ్ ఆర్డీఓ శ్రీదేవి ,డిఎస్పీలు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, కొంతమంది ఎంపీడీవోలు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. కాగా ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కేంద్రం నుండి పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ ,డిఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, జిల్లా సహకార శాఖ అధికారి పథ్యా నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

## దసరాకి సీఎం సొంత గ్రామానికి రాక



**విశ్వంభర, కల్వకుర్తి :** దసరా పండుగకు సీఎం రేవంత్ సొంత ఊరుకి రానున్నారు. ఈనెల 12న దసరా పండుగ సందర్భంగా వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చేరుకొని అక్కడ వేడుకలలో పాల్గొంటారు. అదేవిధంగా గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభిస్తారు. సీఎం రాక సందర్భంగా కొండారెడ్డిపల్లి గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్ పనులను పరిశీలించి మీడియాతో మాట్లాడారు. ప్రతి ఏడాది దసరాను రేవంత్ రెడ్డి ఇక్కడే జరుపుకోవడం ఆనవాయితీ అని ఈ సంవత్సరం హెలికాప్టర్‌లో రానున్నారని దీనికోసం హెలిపాడ్ కూడా సిద్ధం చేసి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు.

## చేతిలో చిల్లిగవ్వ లేదు బతుకమ్మ పండుగను ఎలా నిర్వహించాలి

### పంచాయతీ కార్యదర్శుల ఆవేదన



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం):** తెలంగాణలో పెద్ద పండగలు సద్దుల బతుకమ్మ, దసరా పండుగ ఈ పండగలను పల్లెల్లో ఘనంగా నిర్వహిస్తారు. బతుకమ్మ ఆఖరి రోజు ఆడపడుచులు అందరూ తమతమ గ్రామం సమీపంలోని చెరువు కట్టకు వెళ్లి బతుకమ్మను గంగమ్మ ఒడికి చేరుస్తారు. అయితే ఈసారి పల్లెల్లో పండుగ వాతావరణం కనిపించడం లేదు. దానికి కారణం నిధులు లేకపోవడమేనని పంచాయతీ కార్యదర్శులు చెబుతున్నారు. బతుకమ్మ ఆడే స్థలాలను, పరిసరాలను శుభ్రం చేయించాలి. చెరువు కట్టలపై బతుకమ్మ ఆడతారు కాబట్టి అంతకు ముందే అక్కడ చెట్లను తొలగించాలి. అందుకు జేసీబీలు, డోజర్లను వినియోగిస్తారు. కానీ ఇప్పుడు వాటికి కూడా డబ్బులు లేవు. దీంతో ఏర్పాట్లు సరిగా జరగడం లేదు. కొన్నిచోట్ల పంచాయతీల్లో ఉన్న సిబ్బందితో చెట్లను తొలగిస్తున్నారు. కానీ వారికి పూర్తిస్థాయిలో సాధ్యం కావడం లేదు.

## రావిరాల గ్రామంలో నిత్యవసర సరుకులు పంపిణీ



**విశ్వంభర, మహబూబాబాద్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీ సత్య చారిటబుల్ కంటి హాస్పిటల్ బేరా సొసైటీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రావిరాల గ్రామంలో పంపిణీ చేశారు. గత కొన్ని రోజుల క్రితం మహబూబాబాద్ జిల్లా అని అతలాకుతలం చేసిన వర్షం కారణంగా నిరాశరసులైన రావిరాల గ్రామానికి తమవంతుగా సుమారు 800 కుటుంబాలకు నిత్యావసర సరుకులు, పిల్లలకు మహిళలకు న్యూట్రిషన్ కిడ్స్అందించారు. లయన్స్ క్లబ్ హైదరాబాద్ షెఫర్డ్ చైర్మన్ లయన్ రొయ్యూరు సురేష్ మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా మహబూబాబాద్ జిల్లాని వర్షంఅన్ని విధాలుగా నష్టం చేసింది. రావిరాల గ్రామంలో చెరువు కట్ట తెగి, ఇండ్లు నీట మునిగి ఆస్తి నష్టం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి వారిని ఆదుకోవాలి. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్ ఆధ్వర్యంలో మేము మా వంతుగా రావిరాల గ్రామానికి ఎంతోకొంత మేలు చేయాలి అనే ఉద్దేశంతో ఈ నిత్యవసర వస్తువులు పంపిణీ కార్యక్రమం చేపట్టామని అన్నారు.

## నిత్యం సమరశీల పోరాటాలు చేయాలి





**విశ్వంభర, మహబూబాబాద్ :** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) ఏర్పడి 50 వసంతాలు పూర్తయిన సందర్భంలో మహబూబాబాద్ లోని స్థానిక గిరిజన భవన్ లో అర్థ శతాబ్దోత్సవ సభను నిర్వహించారు. పీడీ ఎస్ యూ రాష్ట్ర మాజీ నాయకులు బలాష్టి రమేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సభలో ఇఫ్టూ జాతీయ ఉపాధ్యక్షులు బూర్గుల ప్రదీప్, పిడిఎస్యు రాష్ట్ర మాజీ నాయకులు కె గోవర్ధన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇఫ్టూ జాతీయ ఉపాధ్యక్షులు బూర్గుల ప్రదీప్ మాట్లాడుతూ శాస్త్రీయ విద్య, కామన్ విద్యా విధానము, సమసమాజం, నూతన ప్రజాస్వామ్య విప్లవం లాంటి ఉన్నత ఆశయాలతో ఏర్పడిన సంస్థ పిడిఎస్యు అని, 50 ఏళ్ల విప్లవ ప్రస్థానంలో విద్యార్థుల పక్షాన పిడిఎస్యు బాధ్యతగా కొట్లాడుతూనే విద్యా ప్రవేటికరణ, కార్పొరేటీరణకు పోరాడిందని అన్నారు. విద్యార్థులు తమ హక్కుల సాధన కోసం, సమస్యల పరిష్కారం కోసం నిత్యం సమరశీల పోరాటాలు నిర్వహిస్తూనే సమాజం కోసం సాగే పోరాటంలో భాగ్యస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## కే ఎల్ ఆర్ భాగ్యస్వామ్యం కావాలని పిలుపునిచ్చా



**విశ్వంభర, మహేశ్వరం:** ప్రతీఒక్కరూ ఆరోగ్యం పై దృష్టి సారించినప్పుడే కుటుంబం, సమాజం బాగుంటుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. శ్రీ శివగంగా రాజరాజేశ్వరాలయంలో ఓనస్ ప్రైవేటు ఆసుపత్రి ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపులో కేఎల్ఆర్ పాల్గొన్నారు 50 ఏళ్లు దాటిన ప్రతీ ఒక్కరూ తప్పని సరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంపూర్ణ ఆరోగ్యానికి మించిన సంపద లేదని కిచ్చెన్నగారు సూచించారు. మహేశ్వరం పట్టణంలో ఏర్పాటు కానున్న మెడికల్ కళాశాలకు అన్ని వసతులు పూర్తి అయ్యే వరకు సమీపంలోని ఆసుపత్రులతో టై అప్ అవుతామని రోగులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి. గుడి అల్లె కుమార్. రఘుపతి. రాజు నాయక్. మురళీధర్ రెడ్డి. రవీందర్, బాలరాజు, వెంకటరెడ్డి, సంగారెడ్డి, రవి నాయక్, సేవియా నాయక్ సహా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన మాజీ ఎమ్మెల్యే



**విశ్వంభర, వరంగల్ :** ఏనుగల్ గ్రామ వాస్తవ్యులు పాలికోజు శంకరయ్య అనారోగ్యంతో మరణించగా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర నాయకులు ఆరూరి రమేష్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందించారు. వీరి వెంట బీజేపీ జిల్లా ఉప అధ్యక్షులు కుడికల శ్రీధర్, పట్టా పురం ఏకాంతం గౌడ్, బీజేపీ జిల్లా నేతలు వనం రెడ్డి, గూడ నరేందర్ వర్మ, తొర్రి లక్ష్మన్ యాదవ్, కత్రోజు రాజు, బొట్ల మధు, విశ్వ బ్రాహ్మణ కుల సంఘం అధ్యక్షుడు అరిగేలా రామకృష్ణ, రమేష్, సుమన్, రాజు, హరీష్, సత్యం, వేణు గ్రామస్తులు మాసాని రవీందర్, మాసాని రమేష్ పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**విశ్వంభర, చేవెళ్ల :** చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంబంధించిన 221 మంది లబ్ధిదారులు, చేవెళ్ల మండలానికి సంబంధించిన 33 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి పథకం నిరుపేదకు ఎంతో అండగా ఉందన్నిరు. నియోజకవర్గానికి చెందిన 221మంది లబ్ధిదారులకు 95 లక్షల 30వేల రూ. 5వందల చెక్కులను, చేవెళ్ల మండలానికి సంబంధించిన 33 మంది లబ్ధిదారులకు 33 లక్షల 5 వందల 28 రూపాయల గల చెక్కులను లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు.

## పేద విద్యార్థికి యువ నాయకుడు చేయూత



**విశ్వంభర, చేవెళ్ల:** కాళోజి మెడికల్ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ ఫ్రీ సీట్ సాధించిన పారిశుద్ధ్య కార్మికుడు కందాడ సాయన్న కుమార్తె చదువు కొరకు చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి తనయుడు, బీజేపీ యువ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి ఆర్థిక సాయం చేసి తన ఉదారతను చాటుకున్నాడు. ఈ సందర్భంగా రూ.1 లక్ష నగదును శనివారం విద్యార్థిని కుటుంబ సభ్యులకు అందజేశారు. డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్మికుడిగా పనిచేస్తూ తన కుమార్తెను ఉన్నత చదువులు చదివించి కాళోజి మెడికల్ యూనివర్సిటీలో ఫ్రీ సీట్ సాధించడం అభినందించదగ్గ విషయం అన్నారు. ప్రతిభ గల పేద విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.

## తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే



**విశ్వంభర, చేవెళ్ల :** చేవెళ్ల మండలం దేవరంపల్లి గ్రామంలో తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేలో భాగంలో రంగారెడ్డి జిల్లా స్పెషల్ ఆఫీసర్ దివ్య దేవరాజన్ ఐఏఎస్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్యతో కలిసి గ్రామంలో పర్యటించారు. మొత్తం (168) కార్డ్స్ ఉండగా ఇందులో (88) కార్డ్స్ పరిశీలన పూర్తి అయినట్లు తెలిపారు. ఆర్డీవో సాయిరాం, ఎమ్మార్వో కృష్ణయ్య, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గాయత్రి దేవిగా అమ్మవారి దర్శనం



**విశ్వంభర, సూర్యాపేట :** దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా రెండో రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సంతోషిమాత దేవాలయంలో శుక్రవారం అమ్మవారు గాయత్రి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. దేవాలయ అర్చకులు బట్టారము వంశీకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులచే కుంకుమార్చనలు నిర్వహించారు. ఉద్యాపన వ్రతం, ఒడిబియ్యం, గోపూజ, అమ్మవారికి పవళింపు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చండీ హెూమం, రుద్ర హెూమంతోపాటు బ్రాహ్మణ ముత్తైదువులకు సుహాసిని పూజ నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశము గుప్తా, బ్రాహ్మండ్లపల్లి మురలీధర్, కమిటీ సభ్యులు నరేంద్రుని విద్యాసాగర్ రావు, బ్రాహ్మన పల్లి బ్రహ్మయ్య, నామిరెడ్డి పాపిరెడ్డి, దేవరశెట్టి సోమయ్య, సోమ శ్రీశైలం, యామా వెంక టేశ్వర్లు, బ్రాహ్మండ్లపల్లి దేవిదత్తు, మహంకాళి ఉపేందర్, కక్కిరేణి పద్మ, భక్తులు మనసాని రామమూర్తి, వాసా కృష్ణ, తుంగతుర్తి కేశవరావు, పాలవరపు రామమూర్తి, నూక రవిశంకర్ బ్రాహ్మండ్లపల్లి శివప్రసాద్, అలంకరణ దాతలు తుంగతుర్తి కేశవరావు, గుండా వెంకటేశ్వర్లు, వుల్లి రవికుమార్, గజ్జి నాగేందర్, బత్తుల కౌసల్య, భక్తులు గర్రె ప్రభావతి, కంచర్ల లీల, తెడ్ల పల్లవి, ముదిరెడ్డి ప్రభావతి, ఓరుగంటి కనకరత్నం, ఓరుగంటి జగదీశ్వరి, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం పాల్గొన్నారు.

## నిత్యవసరాల వస్తువుల ధరలపై నియంత్రణేది...?

### పెరుగుతున్న ధరలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రించాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు





**విశ్వంభర, సూర్యాపేట:** రాష్ట్రంలో నిత్యవసర వస్తువులు ధరలు పైపైకి వెళితే ధరలు పెరుగుదలపై నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని సీపీఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ధర్మ బిక్షం భవనంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈమధ్య భారీ వర్షాల వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఇది అదునుగా భావించి మధ్య దళారులు, వ్యాపారస్తులు కృత్తిమ కొరత సృష్టించి నిత్యవసర సరుకులైన బియ్యం, కందిపప్పు, ఉల్లిగడ్డ, ఎల్లిగడ్డ, పెసరపప్పు, నూనె, అల్లం, కూరగాయలు తదితర వస్తువులను గోడౌన్‌లకు తరలించి కృత్రిమ కొరత సృష్టించి ఎక్కువ ధరలకు అమ్ముతూ మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దీనిపై రాష్ట్ర రెవెన్యూ, సివిల్ సప్లై, పౌరసరఫరా, ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. దసరా దీపావళి పండుగలు వస్తున్నందున చౌక దుకాణాలు ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులను అందించాలని వారు ప్రభుత్వాలను కోరారు. సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, జిల్లా రైతు సంఘం మాజీ ఉపాధ్యక్షులు నంద్యాల రాంరెడ్డి, ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపగాని రవి, పెన్డ్రా కృష్ణ పాల్గొన్నారు.

## జానంపేటలో హైమాస్ట్ లైట్స్ ప్రారంభం



**విశ్వంభర, మూసాపేట:** దేవరకద్ర నియోజకవర్గం మూసాపేట మండల పరిధిలోని జానంపేట గ్రామంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి హై మాస్ట్ లైట్లు ప్రారంభించారు. ఎస్ఎఫ్సి నిధుల ద్వారా 1,80,000 మంజూరు కావడంతో ఐమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామంలో మరింత అభివృద్ధి పరిచేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ మాజీ ఎంపీపీ బగ్గి కృష్ణయ్య, మాజీ సర్పంచులు శివరాములు, చెన్నమ్మ, నాయకులు కృష్ణయ్య, రాజేందర్ రెడ్డి, పల్లి పెంటయ్య,రామ్ కుమార్ యాదవ్, నల్ల తిరుపతయ్య గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిద్రపోతున్న నిఘా నేత్రం



**విశ్వంభర, ఘట్కేసర్:** మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి ప్రతాపసిం గారంలో ప్రధాన కూడలివద్ద ఏర్పాటు చేసిన నిఘా నేత్రం నిద్రపోతుంది. నేర ఛేదనలో అత్యంత కీలక భూమిక పోషించే సీసీ కెమెరాలు కొన్ని నెలలుగా మరమ్మతులకు గురైనా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి నిఘా నేత్రాలను సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

## 7న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో పాఖాల అలాయ్-బలాయ్



**విశ్వంభర, బషీర్ బాగ్ :** జనగామ జిల్లా కొడకండ్ల మండలం పాకాల గ్రామ అలాయ్ బలాయి కార్యక్రమాన్ని ఈనెల 7న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ బి. విద్యాకుమార్, వి.సోమయ్య, జిలకర రవికుమార్, బొట్టు మంచి సుధాకర్, గోలిప్రకాష్, బుర్కా చంద్ర మౌళిలు తెలిపారు. శుక్రవారం అలాయ్ బలయ్ పోస్టర్ ను ఆవిష్కరించారు. గత 50 సంవత్సరాల నుంచి హైదరాబాదులో స్థిరపడిన గ్రామవాసులతో అలాయ్ బలాయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్టు పేర్కొన్నారు.

## బైక్‌ను లారీ డీకొని యువకునికి గాయాలు



**విశ్వంభర, ఘట్కేసర్:** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ వద్ద ఆకాష్ (20) పల్సర్ బైక్ వెళుతున్న వ్యక్తికి లారీ డీకొని తీవ్ర గాయాలయ్యాయి. ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బీబీనగర్ మండల్ కొండమడుగు చెందిన ఉంగ్రా పోతురాజు కుమారుడు ఆకాష్ (20) పల్సర్ బైక్ తన బావమరిదిని ఘట్కేసర్ లో దింపి తిరిగి వెళ్తుండగా ఘట్కేసర్ మున్సిపాలిటీ ఔషపూర్ పెట్రోల్ బంక్ వద్ద ఈ ఘటన జరిగింది. ఔషపూర్ పెట్రోల్ బంక్ వద్ద టీఎస్ 07యుఏన్ 6699 లారీ ఒకేసారి మలుపు తీసుకోవడంతో పక్కనే పల్సర్ బైక్ పై వెళుతున్నటు ఆకాష్ లారీ మధ్య భాగంలో తగలడంతో తలకు, కుడి చేయి షోల్డర్లకు తీవ్ర గాయాల య్యాయి. వెంటనే తన స్నేహితులు చుట్టుపక్కల వారు గమనించి అతన్ని గాంధీ హాస్పిటల్ లకు చికిత్స నిమిత్తం తరలించారు. అతని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు.

## నకిలీ పత్రాలు సృష్టించి, సొమ్ము చేసుకుంటున్న ముఠా అరెస్ట్




**విశ్వంభర, మేడ్చల్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గము జీడిమెట్ల పి.యస్ పరిధిలో నకిలీ పత్రాలు, ఆధార్ కార్డులు తయారు చేసి ల్యాండ్ కబ్జాలు చేస్తున్న ముఠా జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేశారు. తప్పుడు పత్రాలు, నకిలీ డెత్ సర్టిఫికెట్స్, ఆధార్ కార్డ్స్, పాన్ కార్డ్స్ లు సృష్టించి రిజిస్ట్రేషన్ లు చేపిస్తున్న 6గురిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అధికారులను బురిడీ కొట్టిస్తు, ఫేక్ ల్యాండ్ డాక్యుమెంట్లు సృష్టించి అమాయకులను మోసం చేస్తున్నారు. ఈ వ్యవహారంలో కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలుగా చలామణి అవుతున్న పద్మజ రెడ్డి అలియాస్ కుత్బుల్లాపూర్ పద్మక్క ప్రధాన నిందితురాలు. గత కొంత కాలంగా బ్రతికున్న వారిని చనిపోయినట్లుగా చిత్రీకరిస్తూ, వారి పేర్లతో ఉన్న భూములపై నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి మోసాలకు పాల్పడుతున్నారు. పద్మజతో పాటు మరో ఐదుగురు ప్రేమ్ కుమార్(37), నరేంద్ర(25), వట్రం రవి శంకర్(38),మేకల హరీశ్ (36), రేపాక కరుణాకర్(34) నిందితుల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు.వారి వద్ద నుండి ఆదార్ కార్డు మోడీఫికేశన్ మిషన్, ఫేక్ డాక్యుమెంట్లు స్వాధీన పరుచుకుని రిమాండ్ కు తరలించారు. గతంలో వీరిపై రాచకొండ, హైదారాబాద్, సైబరాబాద్ కమిషనరేట్ల లోని పలు పోలీస్ స్టేషన్లలో మూడు కేసులు ఉన్నాయని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా బాల నగర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.

## మహా రైతు ధర్నా- చలో కందుకూర్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**విశ్వంభర, మహేశ్వరం:** మహా రైతు ధర్నా- చలో కందుకూర్ కార్యక్రమానికి ప్రజలంతా పాల్గొనాలని ఎమ్మెల్యే సబితా అన్నారు. పూర్తిగా రుణమాఫీ చేయడంతో పాటు రైతు భరోసా క్రింద ఎకరానికి 15000 రూపాయలు రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శాసన సభ్యురాలు సబితా ఇంద్రా రెడ్డి ఆధ్వర్యంలో జరుగు మహా రైతు ధర్నా విజయవంతం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరవుతారని అన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాయకులకు, కార్యకర్తలకు ప్రజలకు పిలుపునిస్తూ ప్రతిఒక్కరు హాజరు కావాలని ఎమ్మెల్యే సబితా అన్నారు.

# పంట అమ్మిన 48 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బు జమ

- సన్న, దొడ్డు రకాల వడ్లకు ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు
- కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు జరిగితే చట్టపరమైన చర్యలు
- సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



**విశ్వంభర, సూర్యాపేట:** ధాన్యం కొనుగోలు అయిన 48 గంటలలో రైతు ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూర్యాపేట కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై జిల్లాలోని వ్యవసాయ అధికారులు, ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డెటా ఎంట్రి ఆపరేటర్లతో కలెక్ట సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న రకం వడ్లకు మద్దతు ధరపై ప్రభుత్వం రూ. 500 బోనస్ ప్రభుత్వం ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో 63 కొనుగోలు కేంద్రాలు, ఐకేపీ ఆధ్వర్యంలో 129, మెప్మా ఆధ్వర్యంలో 13 మొత్తం 206 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరమైతే మరిన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. మండల స్థాయిలో తహసీల్దార్, ఎంపిడిఓ, ఎస్ఐ, మండల వ్యవసాయ అధికారి, ఏఈఓలు, ఏపీఎం, పీఏసీఎస్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ లు, సీఈఓ, మెప్మా అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేశామని, ఈ కమిటీ ద్వారానే మండలంలో దొడ్డు రకం, సన్న రకం వడ్లు కొనుగోలు కేంద్రాలు ఎన్ని ఏర్పాటు చేయాలో మూడు రోజులలో తెలియపర్చాలని సూచించారు. అలాగే అక్టోబర్ 15 లోపు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలలో తేమ కొలిచే మిషన్, ధాన్యం శుద్ధి చేసే యంత్రం, మైక్రో మీటర్, ట్యాబ్, గన్ని సంచులు, తాగు నీరు, టార్పాలిన్ పట్టాలు లాంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. వడ్లు తాలుగా మారకుండా ఉందేందుకు హార్వెస్టర్ యజమానులతో మండల స్థాయి కమిటీలు సమావేశం నిర్వహించి పంట పచ్చిగా ఉన్నప్పుడు కోయకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన రోజు నుంచి కొనుగోలు ముగిసే వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ కొనుగోలు విజయవంతం చేసి రాష్ట్రం లోనే జిల్లాకి మంచి పేరు తీసుకొని రావాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్ కార్యాలయంలో 24 గంటలు పని చేసేలా హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు చేస్తామని, రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే దానికి ఫోన్ చేసి తెలియపర్చాలని కోరారు. వెంటనే ఆ సమస్యలు పరిష్కరించే విధంగా ప్రయత్నిస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా అధికారులతో పర్యవేక్షణ బృందాలు ఏర్పాటు చేసి అన్ని సెంటర్ లను ఆకస్మిక తనిఖీలు చెపడతామని ఏమైనా అవకతకలు జరిగినట్లు తెలిస్తే సంబంధిత నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. తదుపరి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఉన్నా, కొత్త కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నా మండల స్థాయి కమిటీ ద్వారా జిల్లా అధికారులకి తెలియజేసి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. అలాగె పచ్చిగా ఉన్నపుడు పంట కోయకుండా రైతులలో అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఐకేపీ కేంద్రాలలో మహిళలు మాత్రమే కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలని, వారి భర్తలు ఎవరైనా నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీ ఏపీడీ వి వి అప్పారావు, జిల్లా సివిల్ సప్లై అధికారి డి రాజేశ్వరరావు, సివిల్ సప్లై డీయం టీఎన్ఎస్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఇంచార్జి జిల్లా సహకార అధికారి శ్రీనివాస్, ఏఈఓ లు, పీఏసీఎస్ అధికారులు, ఐకేపీ నిర్వాహకులు, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దుల వద్ద సౌకర్యాలను అప్ గ్రేడ్ చేస్తున్న భారత్

## వాయుసేన చీఫ్ ఏపీ సింగ్



డిల్లి: వాస్తవాధీన రేఖ వెంబడి చైనా శరవేగంగా మౌలిక వసతులు, నిర్మాణాలు చేపడుతోందని వాయుసేన చీఫ్, ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ శుక్రవారం వెల్లడించారు. భారత్ కూడా అదే స్థాయిలో వేగంగా సరిహద్దుల వద్ద సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేస్తోందన్నారు. దళాల వద్ద దేశీయ తయారీ ఆయుధ వ్యవస్థలు ఉండటం చాలా ముఖ్యమని సింగ్ అభిప్రాయపడ్డారు. 2047 నాటికి భారత దళాల వద్ద పూర్తిగా దేశీయ ఆయుధాలే ఉండాలని ఎయిర్ మార్షల్ సింగ్ సూచించారు. ఎయిర్ ఫోర్స్‌డే రానున్న నేపథ్యంలో ఆయన ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలను వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధాలను దృష్టిలోపెట్టుకొని.. భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోవాలంటే దేశీయ ఆయుధాలు ఉండటం ముఖ్యమన్నారు. ఇప్పటికే రష్యా నుంచి మూడు యూనిట్ల ఎస్-400 వ్యవస్థలు దిగుమతి అయ్యాయని.. వచ్చే ఏడాది మిగిలినవాటిని కూడా అందజేస్తామని మాస్కో చెప్పినట్లు ఏపీ సింగ్ వెల్లడించారు. ఇక 114 మల్టీరోల్ ఫైటర్ జెట్ల కొనుగోళ్లపై స్పందిస్తూ.. "మనం ఏ మార్గంలో కొనాలన్నది నిర్ణయించుకోవాల్సి ఉంది. ప్రస్తుతం మనం 114 విమానాల కోసం డీఏపీ-2020 అంశాన్ని చూస్తున్నాం. కానీ, వాటిని దేశీయంగా తయారుచేస్తే బాగుంటుందని భావిస్తున్నాం. వాయుసేన 2047 నాటికి పూర్తిగా దేశీయ ఆయుధాలతోనే ఉండాలి. ఉపరితలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే దీర్ఘశ్రేణి క్షిపణి కుష వంటి వాటిని ప్రవేశపెట్టే అంశాన్ని పరిశీలిస్తున్నాం. మనవద్ద పెద్దసంఖ్యలో ఆకాశ్ క్షిపణులు ఉన్నాయి. ఇప్పుడు ఆకాశ్ ఎన్‌జీ కోసం చూస్తున్నాం. మీరు బయటి వాటికోసం ఆధారపడితే.. ఎప్పుడైనా అవి ఇబ్బంది పెట్టొచ్చు. యుద్ధం చేయాలంటే.. కనీసం 200 నుంచి 300 క్షిపణులు ప్రయోగించాల్సి ఉంటుంది. అందుకే వాటిని దేశీయంగా తయారుచేసుకోవడం ఉత్తమం.ఇప్పటికే తేజస్‌లో జాప్యం జరిగిన విషయం మీకు తెలుసు. మనం ఏటా 24 విమానాలను ఉత్పత్తి చేయగలిగితే.. దానిని నివారించవచ్చు. మనం ప్రైవేటు సంస్థల వైపు మళ్లాల్సిన అవసరం ఉంది. హెచ్‌ఏఎల్‌కు కూడా పరిమితులున్నాయి. ఉత్పత్తిలో సవాళ్లను ఎదుర్కోవాలంటే ప్రైవేటు రంగం అవసరం చాలా ఉంది" అని సింగ్ వెల్లడించారు. ఇప్పటివరకు తూర్పు లద్దాఖ్‌లో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వాయుసేన చీఫ్ పేర్కొన్నారు. మనకు నయోమాలో సరికొత్త ఎయిర్ ఫీల్డ్‌లు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటికే మనకు ఉన్న సామర్థ్యాలను బలోపేతం చేసుకొన్నాం. సెంట్రల్ సెక్టార్‌లో ఎయిర్ ఫీల్డ్‌లను అప్‌గ్రేడ్ చేస్తున్నామన్నారు.

# రైల్వే ప్రైవేటీకరణ ప్రశ్నే లేదు

## దృష్టంతా సేవలపైనే

## రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్



**నాసిక్:** రైల్వేలను ప్రైవేటీకరించే ప్రశ్నేలేదని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. తమ దృష్టంతా తక్కువ ధరకు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం పైనే ఉందన్నారు. మహారాష్ట్రలోని నాసిక్‌లో జరిగిన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ రైజింగ్ డే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రూ. 400 కన్నా తక్కువ ఖర్చుతోనే ప్రజలు వెయ్యి కి.మీల వరకు సౌకర్యవంతంగా ప్రయాణించేలా చూడటమే తమ లక్ష్యమని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో రైల్వేలో పూర్తిస్థాయిలో మార్పులు వస్తాయన్నారు. వందేభారత్, నమో భారత్ వంటి రైళ్లతో పాటు రైల్వే రక్షణ యంత్రాంగం కవచ్ ఏర్పాటు ద్వారా ఈ మార్పులు తీసుకోస్తామని చెప్పారు. ఇది రైల్వేల పరివర్తన యుగంగా అభివర్ణించారు. రైల్వేలను ప్రైవేటీకరించే ప్రశ్నే లేదని, రైల్వేలు, రక్షణ వ్యవస్థ భారత దేశానికి వెన్నెముక లాంటివన్నారు. ఈ విషయాన్ని అసత్యాలు ప్రచారం చేస్తున్నవారు గుర్తు పెట్టుకోవాలని సూచించారు. రైల్వేల రాజకీయాకరణకు ప్రధాని నరేంద్ర మోదీ చెక్ పెట్టారని, ప్రస్తుతం పనితీరు, భద్రత, సాంకేతికత, అందరికీ తక్కువ ధరలకే సేవలందించడంపైనే దృష్టి కేంద్రీకరించినట్లు తెలిపారు. ఆర్‌పీఎఫ్ జోనల్ సెంటర్ల అప్‌గ్రేడ్‌కు రూ.35 కోట్లు కేటాయించామన్న మంత్రి వైష్ణవ్.. సర్వీస్ నిబంధనలు, ప్రమోషన్లు వంటి డిమాండ్లను పరిశీలిస్తున్నామన్నారు. గత పదేళ్లలో 31 వేల కి.మీల మేరకొత్తట్రాక్‌లు నిర్మించినట్లు వెల్లడించారు.

# పాకిస్థాన్ పర్యటనకు కేంద్రమంత్రి జైశంకర్

## షాంఘై సహకార సంఘం సమావేశానికి హాజరు



**ఢిల్లీ:** కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ పాకిస్థాన్ పర్యటనకు వెళ్లనున్నారు. అక్టోబర్ 15-16 తేదీల్లో ఇస్లామబాద్ వేదికగా జరగనున్న వార్షిక షాంఘై సహకార సంఘం సమావేశానికి ఆయన హాజరుకానున్నారు. ఈ విషయాన్ని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ వెల్లడించారు. ఈసారి ఎస్‌సీవో సదస్సుకు ఆతిథ్యం ఇస్తోన్న పాకిస్థాన్ నుంచి ఆహ్వానం అందినట్లు ఆగస్టు 30న కేంద్రం ధ్రువీకరించింది. ఈ శిఖరాగ్ర సమావేశంలో ఎస్‌సీవో సభ్య దేశాలకు చెందిన ప్రతినిధులు ఆయా దేశాల మధ్య ఆర్థిక, సామాజిక-సాంస్కృతిక, మానవతా సహకారంపై దృష్టి సారించనున్నారు. దీంతో పాటు పలు రౌండ్లలో సీనియర్ అధికారుల సమావేశాలూ జరగనున్నాయి. షాంఘైలో 2001లో జరిగిన శిఖరాగ్ర సదస్సులో ఎస్‌సీవో ఏర్పాటైంది. తొలుత ఇందులో రష్యా, చైనా, కిర్గిజ్ రిపబ్లిక్, కజికిస్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్‌లు ఉండగా.. 2017లో భారత్, పాకిస్థాన్‌లు శాశ్వత సభ్యత్వం పొందాయి. గతేడాది భారత్ ఆతిథ్యంలో వర్చువల్‌గా జరిగిన ఈ సదస్సు సందర్భంగా ఇరాన్ శాశ్వత సభ్య దేశంగా చేరింది.

# మా శత్రువుల ప్రణాళికలు భగ్నం చేస్తాం

## ఇజ్రాయెల్ వ్యతిరేక పోరాటాలకు మద్దతు

## ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ

**టెహ్రాన్:** ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా లెబనాన్, పాలస్తీనాలలో జరుగుతోన్న పోరాటాలకు మద్దతు ఇస్తున్నామని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ పేర్కొన్నారు. ఈ క్రమంలో తమ శత్రువుల ప్రణాళికలను భగ్నం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఐదేళ్లలో తొలిసారిగా శుక్రవారం ఉపన్యాసంలో ప్రసంగించిన ఆయన.. ఇజ్రాయెల్‌పై ఇటీవల చేసిన క్షిపణి దాడులను సమర్థించుకున్నారు. హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా మరణం తమనెంతో బాధించిందన్నారు. "హమాస్, హెజ్‌బొల్లాలపై ఇజ్రాయెల్ ఏ విధంగానూ విజయం సాధించదు. సయ్యద్ హసన్ నస్రల్లా మన మధ్య లేనప్పటికీ ఆయన సూచించిన మార్గం ఎప్పటికీ స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. ఆయన బలిదానం వృథా కాదు. శత్రువు ప్రణాళికలను భగ్నం చేస్తాం. వారికి వ్యతిరేకంగా మనమందరం ఏకం కావాలి" అని సుప్రీం లీడర్ ఖమేనీ పిలుపునిచ్చారు. హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లాను ఇజ్రాయెల్ ఇటీవల అంతమొందించిన విషయం తెలిసిందే. నస్రల్లా సంస్మరణగా టెహ్రాన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించిన ఇరాన్ సుప్రీం ఖమేనీ.. ఇజ్రాయెల్‌పై చేసిన క్షిపణి దాడులు ప్రజాసేవలో భాగమేనని సమర్థించుకున్నారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది మద్దతుదారులు హాజరయ్యారు. ఇదిలాఉంటే, ఇరాన్ క్షిపణి దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయెల్ ఇప్పటికే హెచ్చరించింది. సుప్రీం లీడర్ అలీ ఖమేనీ ఇజ్రాయెల్‌కు ప్రధాన లక్ష్యంగా ఉన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన మర్రి నిరంజన్ రెడ్డి



**విశ్వంభర, ఆదిబట్ల:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. మున్సిపాలిటీ నిధులు 35 లక్షల రూపాయలతో రెండు, నాలుగు, ఆరు, పదకొండవ వార్డులలో సీసీ రోడ్లు, వాటర్ పైప్ లైన్ పనులను ముఖ్యఅతిథిగా విచ్చేసి మర్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆదిబట్ల మున్సిపాలిటీని అభివృద్ధిలో రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చి దిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కుంట్ల మౌనిక ఉదయపాల్ రెడ్డి, కృష్ణంరాజు, జంగయ్య, రాములు, వసంత మల్లేష్, వివిధ శాఖల అధికారులు, డి.ఈ వెంకన్న, ఏఈ వీరాంజనేయులు పాల్గొన్నారు.

# రూ. వెయ్యి కోట్ల రుణం తీసుకుని..

## మూసీ ప్రక్షాళన వద్దంటారా?




**విశ్వంభర, హైదరాబాద్:** మూసీ ప్రక్షాళన చేస్తామని జైకా నుంచి రూ. వెయ్యి కోట్లు రుణం తీసుకున్న బీఆర్ఎస్ నాయకులు.. అధికారం పో. మూసీ పరీవాహక ప్రాంతంలోని ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతుంటే.. రాజకీయాలు తగదని ఆయన ప్రతిపక్షాలకు సూచించారు. శుక్రవారం అసోచాం ఆధ్వర్యంలో.. హెచ్ఐసీసీ నోవాటెల్ లో జరిగిన "అర్బన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ 2024"కు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ప్రతిపక్ష పార్టీల ద్వంద్వ విధానాలపై మండిపడ్డారు. స్థిరమైన మౌలిక వసతుల నిర్మాణం, రాష్ట్ర సుస్థిరాభివృద్ధి కోసం ప్రగతి శీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని.. గత పదేండ్ల తెలంగాణ విధ్వంసాన్ని సరిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తూ.. సమ్మిళిత, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలవైపు సాగుతున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న అర్బన్ కల్చర్‌కు అనుగుణంగా తెలంగాణలో కూడా పట్టణీకరణ జరగవలసిన ఆవశ్యకత ఉందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అందుకోసం కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు, అభివృద్ధికి బలమైన పునాదులు వేయడంతో పాటు రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చేసేందుకు అనేక మౌలిక సదుపాయాలను నిర్మిస్తున్నదని ఆయన వివరించారు. హైదరాబాద్ దశా-దిశను మార్చేందుకు మా ప్రభుత్వం కంకణం కట్టుకుందని చెప్పిన మంత్రి. అందులో భాగంగానే రోడ్లు, ఆర్‌ఓబీలు, ఆర్.యూ.బీలు, కొత్త లింక్ రోడ్లు నిర్మించడం వంటి కీలకమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నదని చెప్పారు. అంతేకాకుండా అర్బన్ ఏరియాల్లో ఘన వ్యర్థాల నిర్వహణ సవాల్ తో కూడుకున్నదని చెప్పిన మంత్రి.. అందుకోసం ఎస్టీపీలు నిర్మించి మెరుగైన మురుగునీటి వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఓఆర్ఆర్ పరిధిలో దాదాపు 40% జనాభా నివసిస్తుందని.. ఇది 2028 నాటికి 50% దాటే అవకాశం ఉందని.. అందుకు అనుగుణంగా హైదరాబాద్‌లో పట్టణ విస్తరణ, మౌలిక వసతులను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. దేశంలో పరిమితమైన ప్రాంతంలో అపరిమితమైన ఫ్లోర్ స్పెస్ అందించే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని చెప్పిన మంత్రి అందుకు అనుగుణంగా అగ్నిమాపక వ్యవస్థ, ట్రాఫిక్ నియంత్రణ, మౌలిక వసతులు, సౌకర్యాల కల్పనవంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా మంత్రుల బృందమంతా కలిసి మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేసేందుకు స్పీడ్ (స్మార్ట్, ప్రొయాక్టివ్, ఎఫీషియంట్, ఎఫెక్టివ్ డెలివరీ) వంటి ప్రణాళికలతో 19 ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తిచేసేందుకు ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే, ముసి రివర్ ఫ్రంట్ అభివృద్ధి, కొత్త విమానాశ్రయాల నిర్మాణం, శాటిలైట్ టౌన్స్ ఏర్పాటు, మెట్రో విస్తరణ, జీహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణ, సికింద్రాబాద్, ఇతర నగరాల్లో ఎలివేటెడ్ కారిడార్లు, రీజినల్ రింగ్ రోడ్, హైకోర్ట్ భవన నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ఉస్మానియా నూతన భవన నిర్మాణం వంటి ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. అంతేకాదు, హైకోర్టు భవనంలో పీపీపీ మోడల్‌లో పార్కింగ్ నిర్మించే అంశంపై ఆలోచన చేస్తున్నట్లు ఆయన చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం ఇప్పటికే బడ్జెట్ లో రూ. 10,000 కోట్లు కేటాయించడమే కాకుండా.. ప్రపంచంలో అత్యంత నివాసయోగ్యమైన నగరంగా మార్చడానికి అనేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో పర్యావరణ సుస్థిరతను మెరుగుపరచడమే లక్ష్యంగా.. మా ప్రభుత్వం వరల్డ్ బ్యాంక్‌తో కలిసి నెట్ జీరో ఎమిషన్స్ లక్ష్యంగా కృషిచేయడంతో పాటు.. యువతను స్కిల్డ్ మ్యాన్ పవర్‌గా మార్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెంటర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, మౌలిక సదుపాయాల కల్పన అనేది రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేస్తుందని.. మేం గతంలో అధికారంలో ఉన్నప్పుడు.. ప్రస్తుతం ఎప్పుడూ.. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడానికి అహర్నిశలు శ్రమిస్తున్న విషయాన్ని ప్రజలు గమనించారని ఆయన చెప్పారు. ప్రజలు, మరియు వివిధ సంస్థల భాగస్వామ్యంతో.. సమిష్టిగా శ్రమించి తెలంగాణను ప్రగతిపథంలో నడిపిస్తామని ఆయన చెప్పారు. అమెరికన్ కాన్సుల్ జనరల్ (చీఫ్ పొలిటికల్ఎకానమిక్ సెక్షన్), హైదరాబాద్ ఫ్రాంక్ పి టల్లూటో, ఫోనిక్స్ గ్రూప్ ఛైర్మన్ సురేష్ చుక్కపల్లి, అలార్డ్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ పూనమ్ కశ్యప్, రాంబాబు బూరుగు, అసోచాం రాష్ట్ర ప్రతినిధి దినేష్ తో పాటు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**విశ్వంభర ,ఆత్మకూరు(ఎం):** ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ఇటీవల జరిగిన ఆలేరు మార్కెట్ యార్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవంలో పాల్గొన్న మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ద్వారా సంబంధిత నీటి పారుదల శాఖామాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో గందమల్ల రిజర్వాయర్ నీళ్లను ఆలేరు నియోజకవర్గంలో ప్రధానంగా ప్రవహించే పెద్ద వాగుకు మల్లించడం పట్ల ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య అంకితభావానికి నిదర్శనం అని ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెసు పార్టీ ఓబీసీ మండల అధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్య గౌడ్ అన్నారు. వారికి మా ప్రాంత రైతులు, ప్రజల తరపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

# రెండవ రోజు బ్రహ్మచారిణి అలంకారం



**విశ్వంభర, భూపాలపల్లి:** భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయంలోని శుభానంద దేవి , సరస్వతి అమ్మవార్లు నవరాత్రుల సందర్భంగా రెండవ రోజు బ్రహ్మచారిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో అమ్మవార్లను అలంకరించి విశేష పూజలు జరిపారు.

# పిరమిడ్ ట్రస్ట్ సభ్యుడు ప్రేమయ్య మృతి తీరనిలోటు



**విశ్వంభర, కడ్తాల్:** మహేశ్వర మహాధ్యాన పిరమిడ్ ట్రస్ట్ సభ్యుడు ప్రేమయ్య శుక్రవారం గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి రావుల చంద్రశేఖర రావు, రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్, కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ప్రేమయ్య మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు. మాజీసర్పంచ్ హరిచంద్‌నాయక్,డైరెక్టర్‌సేవ్యనాయక్, భీమన్ పాల్గొన్నారు.

# దేవస్థాన అభివృద్ధి పనులపై సబ్ కలెక్టర్ సమీక్ష

**విశ్వంభర, భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ఆలయం ఈఓ కార్యాలయంలో దేవస్థానం అభివృద్ధి పనులపై అధికారులతో కలిసి కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. దేవస్థానం అభివృద్ధి పనులలో పంచాయత్ రాజ్ అధికారుల పని తీరుపై సమావేశంలో పలువురు నాయకులు మండిపడ్డారు. వంద గదుల నిర్మాణంలో మరి కొన్ని నిధుల కోసం అధికారులు ప్రతిపాదించగా పలువురు నాయకులు ఆక్షేపించారు. వంద గదుల నిర్మాణం గత ఐదు సంవత్సరాలుగా ప్రారంభానికి నోచుకోకపోగా తిరిగి దానిపై మళ్ళీ నిధుల ప్రస్తావన తీసుకురావడంతో పంచాయత్ రాజ్ అధికారుల పనితీరుపై తీవ్రంగా మండిపడ్డారు. క్షేత్రంలోని గోదావరికి వెళ్ళే రహదారిలో గల డ్రైనేజీ వ్యవస్థ తీరుపై పలువురు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళగా సమావేశం అనంతరం పరిశీలించిన కలెక్టర్ వెంటనే డ్రైనేజీకి సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. అనంతరం పుష్కర ఘాట్ ను సందర్శించి పుష్కర ఘాట్ తీరం వద్ద గోదావరి ని కలుషితం చేస్తున్న మరుగుదొడ్లు తీసివేయాలని, మహిళల కోసం దుస్తుల మార్పిడి కోసం ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని, తీరం వద్ద జల్లు స్నానాలకు ఏర్పాటు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆలయ ఈవో మారుతి, తహశీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, డిప్యూటీ తహశీల్దార్ కృష్ణ, పీఆర్డీఈ సాయిలు, ఆలయ మాజీ చైర్మన్ కోట రాజబాపు, వామన్ రావ్, పాక్స్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కామిడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కామిడి రాంరెడ్డి, మాజీ ధర్మకర్త మెంగాని అశోక్, మండల కాంగ్రెస్ నాయకుడు పవన్ శర్మ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్‌కు సన్మానం



**విశ్వంభర, తలకొండపల్లి:** కల్వకుర్తి సూర్యలత స్పిన్నింగ్ మిల్లు కార్మిక ఎన్నికల్లో కార్మిక సంఘం అధ్యక్షుడిగా ఘన విజయం సాధించిన సూర్య ప్రకాష్ రావుని ఆయన నివాసంలో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, బీసీ నాయకుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్‌సన్మానించారు. కార్మిక నాయకుడిని గెలిపించినందుకు మిల్లు కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, శృతిలయ కల్చరల్ అకాడమీ అధ్యక్షులు చిత్తరంజన్ దాస్, బీఆర్ఎస్వీ కల్వకుర్తి అధ్యక్షుడు ధారమోని గణేష్, యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్,భగత్ సింగ్,రామకృష్ణ,నాగరాజు, అల్లుడు కృష్ణ, శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.


# నిరుపేద కుటుంబానికి యువకుల సహాయం

## ఆపద ఉన్న గిరిజనులకు అండగా యువకులు



**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని వెంకం భావి తండా గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం కరంటోత్ హస్య అనారోగ్యంతో మరణించారు. తండాలో ఉన్న కరంటోతు బాషా, రవి కొందరు యువకులు కలిసి నిరుపేదలుగా భావించిన వారి కుటుంబానికి 9,100 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలకు నిరుపేద గిరిజన బిడ్డలకు అండగా ఉంటామని తెలిపారు. తండాల్లో ఎలాంటి సమస్యలున్న మాలాంటి వారి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తండా గిరిజనులకు మనో ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తండాలో ఉన్న యువకులు పాల్గొన్నారు.

# రత్నాకర్ రావు విగ్రహం ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు



**విశ్వంభర, కోరుట్ల:** కోరుట్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మాజీ మంత్రి కీర్తిశేషులు జువ్వాడి రత్నాకర్ రావు జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎంపీలు వంశి, కిరణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆహుతులు రత్నాకర్ రావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రత్నాకర్ రావు సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భువన డెవలపర్స్‌ను ప్రారంభించిన కార్పొరేటర్లు



**విశ్వంభర, ఎల్బీనగర్:** హస్తినాపురం డివిజన్లోని టీచర్స్ కాలనీ పేస్ 3 లో నూతనంగా ఏర్పాటు చేసిన భువన డెవలపర్స్ కార్యాలయంను వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి ,బి.యన్.రెడ్డి మొద్దులచ్చిరెడ్డి, లీడ్ ఇండియా హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో వంశీ, ఆర్కె ఇన్ఫ్రా డెవలపర్స్ ఎండి మద్ది రామకృష్ణారెడ్డి నిర్వాహకులు సీతారాంతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. భువన డెవలపర్స్ కుటుంబ సభ్యులు, విజయ్ రాజు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డూ వివాదంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

## ప్రత్యేక సిట్ ఏర్పాటుకు ఆదేశాలు సుప్రీంకోర్టు కీలక నిర్ణయాన్ని స్వాగతించిన చంద్రబాబు



**విశ్వంభర, తిరుమల:** తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై స్వతంత్ర బృందంతో విచారణ జరిపించడం మంచిదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఐదుగురు సభ్యులతో దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని జస్టిస్ బీఆర్ గవాయి తెలిపారు. ఇద్దరు సీబీఐ, ఇద్దరు రాష్ట్ర పోలీసు అధికారులు, ఒక ఫుడ్ సేఫ్టీ అధికారితో సిట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ బృందాన్ని సీబీఐ డైరెక్టర్ సూపర్ వైజ్ చేయాలన్నారు. తిరుమల లడ్డూ వ్యవహారం కోట్లాది భక్తులకు సంబంధించిన అంశమని.. ఇందులో రాజకీయ డ్రామా వద్దని సుప్రీంకోర్టు కోరింది.తిరుపతి లడ్డూ వివాదంపై శుక్రవారం ఉదయం జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిష్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం (సిట్)ను కొనసాగించాలా? లేదా ప్రత్యేక స్వతంత్ర దర్యాప్తు సంస్థను ఏర్పాటు చేయాలా అన్న అంశంపై కేంద్రం తరఫున అభిప్రాయం చెప్పాలని గత విచారణలో సుప్రీంకోర్టు అడిగిన దానికి ఆయన బదులిచ్చారు. లడ్డూ వ్యవహారంలో ఆరోపణలు నిజమైతే అది ఆమోదయోగ్యం కాదని అన్నారు. ఈ కేసు విచారణకు సిట్ విచారణ ఒక్కటే సరిపోదని అభిప్రాయం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి పర్యవేక్షణ ఉండటం మంచిదని తెలిపారు..వైవీ సుబ్బారెడ్డి తరఫున కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. నెయ్యి కల్తీ జరిగింది టీడీపీ సమయంలోనే అని ఆయన కోర్టుకు తెలిపారు. నెయ్యిలో కల్తీ ఉంటే లోపలికి ఎందుకు అనుమతించారని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై సీఎం మాట్లాడరని.. నిన్న మరొకరు మాట్లాడరని చెప్పారు. ఇలాంటి సమయంలో సిట్ దర్యాప్తును సరికాదని పేర్కొన్నారు. దీంతో వాదనలు విన్న ధర్మాసనం.. ఐదుగురు సభ్యులతో సిట్ ఏర్పాటు చేయాలని సూచించింది.

### సుప్రీంకోర్టు కీలక నిర్ణయాన్ని స్వాగతించిన చంద్రబాబు



తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై స్వతంత్ర బృందంతో విచారణకు సుప్రీంకోర్టు తీసుకున్న కీలక నిర్ణయాన్ని ఏపీ సీఎం చంద్రబాబు స్వాగతించారు.తిరుమల : తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై స్వతంత్ర బృందంతో విచారణకు సుప్రీంకోర్టు తీసుకున్న కీలక నిర్ణయాన్ని ఏపీ సీఎం చంద్రబాబు స్వాగతి ంచారు. ఇద్దరు సీబీఐ, ఇద్దరు రాష్ట్ర పోలీసు అధికారులు, ఒక ఫుడ్ సేఫ్టీ అధికారితో సిట్ ఏర్పాటు చేయాలని తీసుకున్న నిర్ణయం సరైనదని అన్నారు. 'సత్యమేవ జయతే,' ' ఓం నమో వెంకటే శాయ ' అంటూ ట్విట్ చేశారు. శుక్రవారం సుప్రీంకోర్టులో విచారణకు వచ్చిన పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిష్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.తిరుమల లడ్డూ వ్యవహారం కోట్లాది భక్తులకు సంబంధించిన అంశమని.. ఇందులో రాజకీయ డ్రామా వద్దని కోర్టు స్పష్టం చేసింది. ఈ సందర్భంగా కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం (సిట్)ను కొనసాగించాలా? లేదా ప్రత్యేక స్వతంత్ర దర్యాప్తు సంస్థను ఏర్పాటు చేయాలా అన్న అంశంపై కేంద్రం తరఫున అభిప్రాయం చెప్పాలని గత విచారణలో సుప్రీంకోర్టు అడిగిన దానికి ఆయన బదులిచ్చారు.లడ్డూ వ్యవహారంలో ఆరోపణలు నిజమైతే అది ఆమోదయోగ్యం కాదని అన్నారు. ఈ కేసు విచారణకు సిట్ విచారణ ఒక్కటే సరిపోదని, కేంద్రం నుంచి పర్యవేక్షణ ఉండటం మంచిదని అభిప్రాయం వ్యక్తం చేశారు.

### తిరుపతి లడ్డూ వ్యవహారంలో సుప్రీం ఆదేశాలపై టీటీడీ మాజీ చైర్మన్లు ఏమన్నారంటే ?



తిరుపతి లడ్డూ కల్తీ వ్యవహారంలో సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను టీటీడీ మాజీ చైర్మన్లు ఎంపీ వైవీ సుబ్బారెడ్డి , భూమన కరుణాకర్‌రెడ్డి ,స్వాగతించారు. ప్రత్యేక దర్యాప్తునకు కోర్టు ఆదేశాలు ఇవ్వడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. విచారణ వల్ల వాస్తవాలు వెలుగులోకి వస్తాయని భూమన కరుణాకర్‌రెడ్డి వెల్లడించారు. కేవలం దురుద్దేశ ఆలోచనలతో తమపై కూటమి నేతలు నిందలను వేశారని , ఇది అన్యాయమని అన్నారు.లడ్డూపై ఆరోపణలద్వారా 140 కోట్ల హిందూవుల మనోభావాలను, ఆలయ ప్రతిష్టకు మచ్చ వచ్చే విధంగా చేశారని ఆరోపించారు. లడ్డూ తయారిలో నెయ్యికి బదులుగా జంతువుల కొవ్వును వాడారని చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై సీబీఐ విచారణ, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మొదటి నుంచి కోరుతున్నామని తెలిపారు. ఈరోజు భగవంతుడు రూపంలో సుప్రీంకోర్టు అదే రకంగా ఆదేశాలు ఇవ్వడం ఆనందంగా ఉందని అన్నారు. సుప్రీం నిర్ణయంపై కొందరు తమను విమర్శించిన వాళ్లు కూడా స్వాగతించినట్లు నటిస్తున్నారని,

**తమ హయాంలో ఏఆర్ కంపెనీ బిడ్లు కూడ వేయలేదు..**

తాము అధికారంలో ఉన్న ఐదేండ్లలో ఏఆర్ కంపెనీ నెయ్యి సరఫరాకు టెండర్లలో బిడ్లు కూడా వేయలేదని వైవీ సుబ్బారెడ్డి వెల్లడించారు. ఆ కంపెనీ నెయ్యి సరఫరా చేయలేదని స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా కోడ్ అమలులో ఉన్న సమయంలో నెయ్యి టెండర్లు పిలిచారు. ఆ సమయంలో ఉన్న అధికారులు తీసుకున్న నిర్ణయంపై విచారణ చేపట్టాలని మొదటి నుంచి తాము డిమాండ్ చేస్తున్నామన్నారు.ఏఆర్ సప్లై చేసిన నెయ్యిలో కల్తీ జరిగిందా లేదా , జరిగితే ఎవరి హయాంలో జరిగింది, ఏ పదార్థాలు కల్తీ జరిగాయి అనే విషయాలు విచారణ ద్వారా బయటకు వస్తాయని, ఆరోపణలు ఎదుర్కొంటున్న తమకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నామని తెలిపారు.

# చంద్రబాబుకు ఉన్న లక్ ఎవరికీ లేదు

## చింతా మోహన్ సంచలన వ్యాఖ్యలు



**విశ్వంభర, అమరావతి:** ఏపీ సీఎం చంద్రబాబుపై కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత చింతా మోహన్ కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు తనకు 50 ఏండ్ల నుంచి తెలుసని.. ఆయనకు ఉన్నంత లక్ ఎవరికీ లేదని ఆయన తెలిపారు. చంద్రబాబు చాలా అదృష్టవంతుడని అన్నారు. దేశ రాజకీయాలు ఇప్పుడు చంద్రబాబు చేతిలో ఉన్నాయని అన్నారు. విశాఖపట్నంలో శుక్రవారం నాడు చింతా మోహన్ పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీతో చంద్రబాబు మాట్లాడితే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపడం సాధ్యమవుతుందని అభిప్రాయడం వ్యక్తంచేశారు .వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను రక్షించేది కేవలం చంద్రబాబు మాత్రమే అని చింతా మోహన్ అన్నారు. ఉక్కు కార్మిక సంఘాల నేతలు ఈ విషయం తెలుసుకోవాలని చెప్పారు. అందుకే ఉక్కు కార్మికులు వైజాగ్‌లో దీక్షలు చేయడం మాని.. చంద్రబాబు ఇంటి ముందు దీక్షలు చేయాలని సూచించారు.

జగన్‌ను దెబ్బకొట్టాలంటే ఆ పనిచేయండి.. అంతేకానీ దేవాలయాల జోలికి వెళ్లొద్దు..

తిరుమల లడ్డూపై ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపైనా చింతా మోహన్ స్పందించారు. పవిత్రమైన తిరుమల పుణ్యక్షేత్రాన్ని రాజకీయాల్లోకి తీసుకురావడం మంచిది కాదని సూచించారు. శ్రీవారి లడ్డూలో కల్తీ జరగలేదని.. నెయ్యి స్థానంలో పామాయిల్, వంట నూనె కలిసి ఉండొచ్చనే అనుమానం వ్యక్తం చేశారు. లడ్డూ వివాదంపై సీఎం చంద్రబాబు మాట్లాడకూడదని అన్నారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు.. 100 రోజులు అయినా ఒక్క హామీని కూడా ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. తిరుపతి సభలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలనూ చింతా మోహన్ తప్పుబట్టారు. మాజీ సీఎం జగన్‌ను రాజకీయాల్లో దెబ్బతీయాలంటే.. బెయిల్ రద్దయ్యేలా చూడాలని సలహా ఇచ్చారు. అంతే తప్ప దేవాలయాలను వివాదాల్లోకి తీసుకురావద్దని సూచించారు.

# వైసీపీ ఎంపీ నందిగం సురేశ్‌కు హైకోర్టులో ఊరట

## టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో బెయిల్ మంజూరు



**విశ్వంభర, గురువారం:** వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. నందిగం సురేశ్‌తో పాటు శ్రీనివాస రెడ్డికి బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలిచ్చింది.టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో అరెస్టయి గుంటూరు జైలులో ఉన్న నందిగం సురేశ్ బెయిల్ కోసం ఇటీవల ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. మాజీ ఎంపీ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్నాడని.. ఈ కేసు ఇంకా విచారణ దశలోనే ఉండటంతో సురేశ్‌కు బెయిల్ ఇవ్వద్దని ప్రభుత్వ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న ధర్మాసనం.. తీర్పును శుక్రవారానికి రిజర్వ్ చేసింది. ఈ క్రమంలో షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.కాగా, గుంటూరు జైలులో ఉన్న సురేశ్ రిమాండ్ గురువారంతో ముగిసిన నేపథ్యంలో ఆయన్ను మంగళగిరి కోర్టులో నిన్న హాజరుపరిచారు. బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో తీర్పు రిజర్వ్‌లో ఉండటంతోనందిగం సురేశ్ రిమాండ్‌ను ఈ నెల 17వ తేదీ వరకు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే

# సనాతన ధర్మం గురించి ఓనమాలు అయినా తెలుసా

## పవనానంద స్వామిపై భూమన సెటైర్లు



**విశ్వంభర, తిరుపతి:** తిరుపతి వారాహి డిక్లరేషన్ సభలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మండిపడ్డారు. హైందవ సంస్కృతిని పవన్ కల్యాణ్ కించపరుస్తున్నారని విమర్శించారు. అసలు సనాతన ధర్మం గురించి పవన్ కల్యాణ్‌కు ఓనమాలు అయినా తెలుసా అని ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ ఒక క్షుద్ర రాజకీయ నాయకుడు అని.. మతం ముసుగులో నాటకం ఆడాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తిరుపతిలో నిర్వహించిన వారాహి డిక్లరేషన్ సభలో పవన్ కల్యాణ్‌ను చూస్తుంటే కెవ్వుకేక పాట గుర్తొచ్చిందని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు పీఠాధిపతి పవననానంద స్వాముల వారు తిరుపతికి వేంచేసినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. రాజకీయాలు మాట్లాడనంటూనే.. తన మీద, వైఎస్ జగన్ మీద ఇష్టానుసారంగా రాజకీయ ప్రేలాపనలు చేశారని మండిపడ్డారు. కోర్టులను కూడా హెచ్చరిస్తున్నట్లుగా పవన్ మాట్లాడిన తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశారు.సనాతన ధర్మం తన వల్లే కాపాడబడుతున్నట్లుగా పవన్ కల్యాణ్ కలరింగ్ ఇచ్చారని భూమన అన్నారు. హైందవ సంస్కృతిని పవన్ కల్యాణ్ కించపరుస్తున్నారని మండిపడ్డారు. సనాతన ధర్మం గురించి ఓనమాలు కూడా తెలియని వ్యక్తి పవన్ కల్యాణ్ అని విమర్శించారు. పీఠాధిపతులంతా తమ జీవితాలను త్యాగం చేశారు.. కానీ ఈ పీఠాలకు ఏ విలువ లేదన్నట్లుగా పవన్ మాట్లాడారని అన్నారు. ఆయన మాటలు విని వారంతా భయపడిపోతారని చెప్పారు. పవన్ భాష మతి చలింపేజేసేలా ఉందని.. ఇప్పటివరకు ఎవరూ సనాతన ధర్మాన్ని పరిరక్షించలేదని పవన్ మాట్లాడారని మండిపడ్డారు. సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటుపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. అయితే దాన్ని పవన్ కల్యాణ్ ఏర్పాటు చేయడమే తమకు అభ్యంతరమని పేర్కొన్నారు.14 ఏండ్లుగా తన కుమార్తెలను దైవ దర్శనానికి తీసుకురాని వ్యక్తి.. ఇప్పుడు సనాతన ధర్మ ఆచార్యులు అయ్యారని భూమన విమర్శించారు. సనాతన ధర్మంలో పిల్లలకు 9 నెలలకే తలనీలాలు తీయడం ఆనవాయితీ.. కానీ ఎప్పుడూ అలా చేయని పవనానంద స్వామి ఇప్పుడు సనాతన ధర్మ పరిరక్షుడు అయ్యాడని విమర్శించారు.పవన్ కల్యాణ్ మనసంతా విషంతో నిండి ఉన్నదని భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. పవన్ క్షుద్ర రాజకీయ నాయకుడు అని మండిపడ్డారు. మతం ముసుగులో నాటకం ఆడాలని అనుకుంటున్నాడని విమర్శించారు. హైందవ సంస్కృతికి పవన్ కల్యాణ్ చేస్తున్న అన్యాయం అంతా ఇంతా కాదని మండిపడ్డారు. శ్రీవారి లడ్డూలో కల్తీ జరిగితే తాను ఏ శిక్షకైనా సిద్ధమని స్పష్టం చేశారు. శ్రీవాణి ట్రస్టుపై చేసిన ఆరోపణలు నిజమేనని దేవుడిపై ప్రమాణం చేసి చెప్పాలని పవన్ కల్యాణ్‌కు సవాలు విసిరారు. రాజకీయంగా ఎదగడం కోసమే పవన్ కల్యాణ్ కాషాయం ధరించాడని.. సుప్రీంకోర్టును సైతం ప్రభావితం చేయడానికే పవన్ కల్యాణ్ మాట్లాడారని విమర్శించారు. మాజీ ఈవో ధర్మారెడ్డి ఎక్కడ ఉన్నారో పవనానంద స్వాముల వారు తమ దివ్యశక్తితో కనుక్కోవాలని కోరుతున్నానని ఎద్దేవా చేశారు.

# జాతీయ రహదారిపై ఒకదానికొకటి ఢీకొన్న నాలుగు బస్సులు.. డీసీఎం



**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట జిల్లాలో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఒకదానికొకటి ఐదు వాహనాలు ఢీకొన్నాయి. శుక్రవారం తెల్లవారుజామున జిల్లాలోని మునగాల మండలం ఆకుపాముల వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకున్నది. ఆకుపాముల వద్ద ముందు వెళ్తున్న ఓ బస్సు ఒక్కసారిగా ఆగింది. దీంతో వెనుక వస్తున్న బస్సు దానిని ఢీకొట్టింది. ఇలా మరో రెండు బస్సులు, ఓ డీసీఎం ఒకదానికి ఒకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. 80 మంది సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు.

## జగన్‌తో దీక్ష చేయించగలవా.. భూమనకు బీజేపీ నేత భాను ప్రకాశ్ రెడ్డి సవాలు



టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిపై బీజేపీ నేత భానుప్రకాశ్ రెడ్డి మండిపడ్డారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దీక్షపై విమర్శలు చేయడం సరికాదని హితవు పలికారు. పవన్‌ను స్వామి అని విమర్శించిన భూమన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిపై బీజేపీ నేత భానుప్రకాశ్ రెడ్డి మండిపడ్డారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దీక్షపై విమర్శలు చేయడం సరికాదని హితవు పలికారు. పవన్‌ను స్వామి అని విమర్శించిన భూమన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.సనాతన ధర్మంపై పవన్ కల్యాణ్ చిత్తశుద్ధిని స్వాగతిస్తున్నామని భాను ప్రకాశ్ రెడ్డి అన్నారు. సనాతన ధర్మంపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను సమర్థిస్తున్నామని తెలిపారు. సనాతన ధర్మంపై మాట్లాడే నైతిక హక్కు భూమనకు లేదని అన్నారు. పవన్‌ను స్వామి అని విమర్శించిన భూమన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. టీటీడీలో భూమన చేసిన అక్రమాలను తొందరలోనే బయటపెడతామని తెలిపారు. సనాతన ధర్మంపై అంత నమ్మకం ఉంటే మీ పార్టీ అధినేత జగన్‌తో దీక్ష చేయించగలరా అని సవాలు విసిరారు.

## బ్రహ్మోత్సవాల వేళ తిరుమలలో అపశ్రుతి..

### ధ్వజస్తంభంపై విరిగిన కొక్కి!

**విశ్వంభర, తిరుమల:** శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల ప్రారంభానికి ముందు తిరుమలలో అపశ్రుతి చోటుచేసుకుంది. ఆలయానికి ముందు ఉన్న ధ్వజస్తంభంపై ఇనుప కొక్కి విరిగిపడింది. బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవంలో భాగంగా ధ్వజారోహణం ఘట్టానికి సంబంధించి ఏర్పాట్లను పరిశీలిస్తుండగా గరుడ పతాన్ని ఎగురవేయాల్సిన ఇనుప కొక్కి విరిగిపోయినట్లుగా అర్చకులు గుర్తించారు. దీంతో ఆందోళన చెందిన అర్చకులు వెంటనే అధికారులకు సమాచారం అందించారు. ఆందోళన చెందిన టీటీడీ అధికారులు వెంటనే మరమ్మతు పనులను చేపట్టారు.

## ఆ ఫర్నీచర్‌ను తక్షణమే తీసుకెళ్లండి.. ఏపీ ప్రభుత్వానికి వైసీపీ లేఖ



**విశ్వంభర, అమరావతి:** మాజీ సీఎం జగన్ క్యాంపు కార్యాలయంలో వినియోగిస్తున్న ప్రభుత్వ ఫర్నీచర్‌ను వెంటనే తీసుకెళ్లాలని సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ)కి వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి లేఖ రాశారు. జీఏడీ డిప్యూటీ సెక్రటరీకి రాసిన ఈ లేఖలో లేళ్ల అప్పిరెడ్డి పలుకీలక విషయాలను ప్రస్తావించారు.జగన్ క్యాంపు కార్యాలయంలో వినియోగిస్తున్న ప్రభుత్వ ఫర్నీచర్‌ను తిరిగి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే నాలుగు సార్లు లేఖలు రాశామని లేళ్ల అప్పిరెడ్డి తెలిపారు. ఈ ఏడాది జూన్ 15, జూన్ 19, జూలై 1, జూలై 29వ తేదీల్లో జీఏడీకి లేఖలు రాశామని వివరిం చారు. దీనిపై వైసీపీ తరఫున కార్యాలయ ఇన్‌ఛార్జి కూడా వ్యక్తిగ తంగా సంప్ర దింపులు జరిపారని పేర్కొన్నారు. అసలుఆ ఫర్నీచర్‌ను తీసుకునే ఉద్దే శం ఉందా? లేదా? అని ప్రశ్నించారు. వైసీపీ, మాజీ సీఎం జగన్‌పై కేవలం నిందలు మోపడం కోసమే ఈ విషయంలో స్పందించడం లేదా? అని జీఏడీని లేళ్ల అప్పిరెడ్డి ప్రశ్నించారు. ఫర్నీచర్‌ను తీసుకెళ్లడంమీకు వీలుకాకపోతే..ఎక్కడికి పంపించాలో చెబితే.. అక్కడికే పంపిస్తామని చెప్పారు. ఒకవేళ ఫర్నీచర్‌ను తీసుకో వడం ఇష్టం లేకపోతే..వాటికి విలువ కట్టి చెబితే డబ్బులు చెల్లిస్తా మని తెలిపారు. ఈ ఫర్నీచర్ కారణంగా కార్యాలయంలో స్థలభావం ఏర్పడిందని.. అందుకే సాధ్యమైనంత తొందరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో సజ్జల రామకృష్ణారెడ్డికి ఊరట



**విశ్వంభర, అమరావతి :** మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో సజ్జల రామకృష్ణారెడ్డికి ఊరట లభించింది. సజ్జలను అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ ఏపీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది . ఈ సందర్భంగా దర్యాప్తునకు సహకరించాలని ఆయనకు ఆదేశించింది. కాగా సజ్జల ప్రధాన బెయిల్‌పై ఈనెల 25కు విచారణను వాయిదా వేసింది.టీడీపీ కార్యాలయం పై దాడి కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ గురువారం సజ్జల రామకృష్ణారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.కార్యాలయంపై దాడి ఘటనలో తనకు ఎలాంటి సంబంధమూ లేదన్నారు. ఈ కేసులో సహ నిందితులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా నన్ను 120వ నిందితుడిగా చేర్చారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక వైసీపీ నాయకులు, కార్యకర్తలను వేధిస్తూన్నారని ఆందోళన వ్యక్తం చేశారు.సీఆర్‌పీసీ సెక్షన్ 41 ఏ నోటీసు నిబంధల ప్రకారం నేను రక్షణ పొందకుండా అడ్డుకునేందుకే, హత్యాయత్నం సెక్షన్‌ను చేర్చారని, తాను అమాయకుడిని, తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని సజ్జల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## మీకు చివాట్లు పెడితే.. మాపై తప్పుడు ప్రచారం చేస్తారా?

### టీడీపీపై వైఎస్ జగన్ సీరియస్



**విశ్వంభర, తాడేపల్లి:** ఏపీ సీఎం చంద్రబాబు నిజస్వరూపాన్ని సుప్రీంకోర్టు ఎత్తిచూపిందని మాజీ సీఎం వైఎస్ అన్నారు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి మత విశ్వాసాలను ఎలా రెచ్చగొడుతున్నారో సుప్రీంకోర్టు అర్థం చేసుకున్నదని తెలిపారు. అందుకే తిరుమల లడ్డూ కల్తీ అంశంలో చంద్రబాబు వేసిన సిట్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసిందని పేర్కొన్నారు. దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దని హితవు చెప్పిందన్నారు. రాజకీయ డ్రామాలు చేయవద్దని కోర్టు హెచ్చరించిందన్నారు.రాజకీయ దుర్బుద్ధితోనే తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని ఏపీ సీఎం చంద్రబాబు ప్రచారం చేశారని వైఎస్ జగన్ విమర్శించారు. తిరుమల ప్రతిష్ఠను చంద్రబాబు అపవిత్రం చేశారని అన్నారు. మత విశ్వాసాలను ఎలా రెచ్చగొడుతున్నాడో సుప్రీంకోర్టు అర్థం చేసుకుందని.. అందుకే ఆయనకు మొట్టికాయలు వేసిందని తెలిపారు. చంద్రబాబు, టీటీడీ ఈవో శ్యామల రావు ప్రకటనలకు వ్యత్యాసం ఉందని ఆయన వివరించారు. కల్తీ జరగలేదని టీటీడీ ఈవోనే చెప్పారని గుర్తు చేశారు. తిరుమల లడ్డూపై చంద్రబాబు చెప్పింది తప్పని ఈవో ప్రకటనలో తెలిపిసోతుందని చెప్పారు. చంద్రబాబుకు దేవుడంటే భయం, భక్తి లేవని వైఎస్ జగన్ అన్నారు. చంద్రబాబులో పశ్చాత్తాపం కనిపించడం లేదని విమర్శించారు. దేవుడిపై భక్తి ఉంటే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేవుడిపై తప్పు జరిగిందని తెలిసినా ఇప్పటికీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సుప్రీంకోర్టు చివాట్లు పెడితే వాళ్లు మాత్రం మాపైనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. కోర్టు వ్యాఖ్యలు, ఆదేశాలను వక్రీకరిస్తున్నారని.. భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బావ, బాబాయి, మామ అంటూ వక్రీకరిస్తున్నారని జగన్ మండిపడ్డారు. ఇంత దారుణంగా వక్రీకరిస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కోహ్లీని ప్రశంసించిన హర్భజన్ సింగ్




**విశ్వంభర, క్రీడావిభాగం:** టీమ్ఇండియా రన్ మెషీన్ విరాట్ కోహ్లీ కెప్టెన్సీపై భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ప్రశంసలు కురిపించాడు. టెస్టుల్లో జట్టును కోహ్లీ నడిపించిన విధానం అద్భుతమని కొనియాడాడు. విదేశీ గడ్డపైనా గెలవాలనే కసిని టీమ్ఇండియా ఆటగాళ్లలో పెంచాడని పేర్కొన్నారు. అందుకు ప్రత్యక్ష ఉదాహరణ బోర్డర్ గావస్కర్ 202122 ట్రోఫీ అని వివరించాడు. ఇప్పుడు ఆటగాడిగానూ అదే దూకుడు కొనసాగించడం అభినందనీయమని అభిప్రాయపడ్డాడు. ఓ ఇంటర్వ్యూలో కోహ్లీ నాయకత్వంపై హర్భజన్ కీలక వ్యాఖ్యలు చేశాడు.

'ఆయన గొప్ప నాయకుడు కాకుండా పోడు'

అలాగే టీమ్ ఇండియాలో కింగ్ కోహ్లీ పోరాటపటిమను నింపాడని భజ్జీ కొనియాడాడు. తన కెప్టెన్సీలో ఒక్క ఐసీసీ ట్రోఫీ లేనంత మాత్రాన గొప్ప నాయకుడు కాకుండా కోహ్లీ పోడని అభిప్రాయపడ్డాడు. "కోహ్లీ సారథ్యంలో భారత్ ఐసీసీ ట్రోఫీగానీ, వరల్డ్ కప్ గానీ గెలవలేదు. అయితే అదేమీ అతడిని అద్భుతమైన నాయకుడిగా పిలవకుండా ఆపలేదు. జట్టులో విజయం సాధించాలనే కాంక్షను కోహ్లీ రేకెత్తించాడు. రెండో ఇన్నింగ్స్ లో దాదాపు 400 పరుగుల టార్గెట్ ను ఛేదించడమంటే సాధారణ విషయం కాదు. అలాంటప్పుడు ఎలాంటి ఆందోళన లేకుండా టీమ్ ఇండియా విజయం సాధించిందంటే దానికి కారణం కెప్టెన్ గా ఉన్న కోహ్లీ. జట్టులోని ప్రతి క్రికెటర్ కూ అలాంటి గట్స్ ను నేర్పించాడు. గబ్బాలో శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్ ఆడిన తీరు ఎప్పటికీ మరువలేం. అప్పట్నుంచే భారత జట్టు ఆలోచనా విధానం పూర్తిగా మారిపోయింది. విదేశాల్లోనూ టీమ్ ఇండియాను చూస్తే ప్రత్యర్థులు హడలెత్తేలా చేయడంలో కోహ్లీ విజయవంతం అయ్యాడు." అని హర్భజన్ వ్యాఖ్యానించాడు.

కెరీర్ పరంగా

కాగా, 2008లో అంతర్జాతీయ క్రికెట్ లోకి అరంగేట్రం చేసిన కింగ్ కోహ్లీ అన్ని ఫార్మాట్లలో కలిపి 27వేలకు పైగా పరుగులు చేశాడు. అందులో 114 టెస్టుల్లో కింగ్ కోహ్లీ 8871 రన్స్ చేశాడు. అందులో 29 సెంచరీలు, 30 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే 295 వన్డేల్లో 13,906 పరుగులు సాధించాడు. అందులో 50 శతకాలు, 72 అర్ధ శతకాలు ఉన్నాయి. 125 టీ20ల్లో 4,188 పరుగులు చేశాడు. అందులో ఒక సెంచరీ, 38 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. కాగా, టీ20లకు కింగ్ కోహ్లీ ఇటీవలే గుడ్ బై చెప్పాడు. వన్డే, టెస్టుల్లో కొనసాగుతున్నాడు.

## చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్ కౌర్..!




**విశ్వంభర, క్రీడావిభాగం:** భారత మహిళల క్రికెట్ టీమ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ చరిత్ర సృష్టించింది. మహిళల టీ20 ప్రపంచకప్ 2024లో భాగంగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి మ్యాచ్‌తో అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. హర్మన్‌ప్రీత్ కౌర్‌కు కెప్టెన్‌గా ఇది నాలుగో టీ20 ప్రపంచకప్. ఈ క్రమంలోనే అత్యధిక టీ20 ప్రపంచకప్ ఎడిషన్స్‌లో టీమిండియాను నడిపించిన కెప్టెన్‌గా చరిత్రకెక్కింది. హర్మన్‌ప్రీత్ కౌర్‌కు ముందు మిథాలీ రాజ్ మూడు ఎడిషన్లలో టీమిండియాను నడిపించగా.. జులన్ గోస్వామి రెండు ఎడిషన్స్‌లో టీమిండియాకు సారథ్యం వహించింది. 2018, 2020, 2023, 2024 టీ20 ప్రపంచకప్‌ల్లో హర్మన్‌ప్రీత్ కౌర్ టీమిండియా కెప్టెన్‌గా వ్యవహరించగా.. 2012, 2014, 2016 ఎడిషన్స్‌లో మిథాలీ రాజ్, 2019, 2010లో జులన్ గోస్వామి టీమిండియా కెప్టెన్లుగా వ్యవహరించారు. అయితే ఇప్పటి వరకు భారత మహిళల జట్టు టీ20 ప్రపంచకప్ గెలవలేదు.

జులన్ గోస్వామి సారథ్యంలో రెండు సార్లు సెమీఫైనల్లో వెనుదిరిగింది. మిథాలీ రాజ్ సారథ్యంలో గ్రూప్ దశలోనే ఇంటిదారి పట్టింది. హర్మన్ ప్రీత్ కౌర్ సారథ్యంలో మెరుగైన ప్రదర్శన చేసిన భారత్ 2018, 2023లో సెమీఫైనల్లో వెనుదిరిగింది. 2020లో ఫైనల్ చేరి ఆస్ట్రేలియా చేతిలో ఓటమిపాలైంది. ఈ సారైనా టైటిల్ గెలవాలని హర్మన్‌సేన భావిస్తోంది.

ఇక అత్యధిక టీ20 ప్రపంచకప్‌లు ఆడిన తొలి భారత మహిళా ప్లేయర్‌గా హర్మన్‌ప్రీత్ కౌర్ రికార్డ్ సాధించింది. తాజా ఎడిషన్‌తో కలిపి ఆమె మొత్తం 9 ఎడిషన్స్ ఆడింది. ప్రపంచంలో ఆరుగురు ప్లేయర్లు మాత్రమే ఈ రికార్డు సాధించగా.. అందులో హర్మన్‌ప్రీత్ ఒకరు. 2009 నుంచి హర్మన్‌ప్రీత్ కౌర్‌తో పాటు సోఫీ డివైన్, సుజీ బేట్స్, ఎల్లిస్ పెర్రీ, స్టెఫైన్ టేలర్, చమరి ఆటపట్టు ప్రతీ ఎడిషన్ ఆడుతున్నారు.

అత్యధిక టీ20 మ్యాచ్‌లు ఆడటంతో పాటు సారథ్యం వహించిన ప్లేయర్‌గా హర్మన్‌ప్రీత్ కౌర్ చరిత్రకెక్కింది. ఇప్పటి వరకు 174 మ్యాచ్‌లు ఆడిన హర్మన్‌ప్రీత్ కౌర్.. 119 మ్యాచ్‌కు సారథ్యం వహించింది. న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో టీమిండియా టాస్ ఓడి ఫీల్డింగ్‌కు దిగింది. ఈ టోర్నీలో గ్రూప్‌ఏలో ఉన్న టీమిండియా.. ఆదివారం పాకిస్థాన్‌తో.. అక్టోబర్ 9న శ్రీలంకతో, అక్టోబర్ 13న ఆస్ట్రేలియాతో తలపడనుంది.

# తొలి మ్యాచ్‌లో భారత్ ఓటమి




**దుబాయి :** మహిళల టీ20 వరల్డ్ కప్ తొలి పోరులోనే భారత జట్టుకు ఊహించని షాక్. పది రోజుల ప్రత్యేక క్యాంప్‌లో పక్కా సన్నద్ధతతో యూఏఈ వెళ్లిన టీమిండియా బ్యాటర్ల సమిష్టి వైఫల్యంతో భారీ ఓటమి మూటగట్టుకుంది. ఎన్నో ఆశలతో తొలి కప్ వేటను ఆరంభించిన హర్మన్‌ప్రీత్ కౌర్ బృందానికి న్యూజిలాండ్ పెద్ద షాకిచ్చింది. మొదట బ్యాటుతో బాదేసి.. ఆ తర్వాత బంతితో చెలరేగిన కివీస్ భారత్‌ను లో స్కోర్‌కే కట్టడి చేసింది. ఓ పది.. ఇరవై పరుగుల తేడాతో కాదు.. ఏకంగా పరుగుల తేడాతో మర్చిపోలేని పరాజయం మూటగట్టుకుంది. టాప్ షోతో సూపర్ విక్టరీ కొట్టిన కివీస్ రెండు పాయింట్లతో పాటు మంచి రన్ రేటు సాధించింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ప్రత్యర్థికి కొండంత స్కోర్ చేసే అవకాశమిచ్చిన భారత జట్టు ఛేదనలో దారుణంగా తడబడింది. 160 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా ఏ దశలోనూ విజయం దిశగా సాగలేదు. 8కి పైగా రన్ రేటుతో ఆడాల్సిన దశలో షాక్ డేంజరస్ ఓపెనర్ షఫాలీ వర్మ(2)ను ఈడెన్ కార్సన్ ఔట్ చేసింది. తన తొలి ఓవర్ మొదటి బంతికే రిటర్న్ క్యాచ్‌తో షఫాలీని ఆమె వెనక్కి పంపింది. 11 పరుగులకే తొలి వికెట్ పడిన దశలో మరో ఓపెనర్ స్మృతి మంధాన(12), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(15)లు ఆచితూచి ఆడారు.

కానీ.. మంధాన వికెట్ సాధించిన కార్సన్ మరోసారి భారత్‌ను దెబ్బకొట్టింది. రన్‌రేటు అమాంతం పెరుగుతుండడంతో భారీ షాట్లకు దిగిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ ఎల్బీగా వెనుదిరిగింది. దాంతో.. టీమిండియా గెలుపు భారం మిడిలార్డర్, టెయిలెండర్లపై పడింది. కానీ, స్వల్ప వ్యవధిలోనే జెమీమా రోడ్రిగ్స్(13, రీచా ఘోష్(12), అరుంధతి రెడ్డి(1)లు కూడా ఔట్ కావడంతో భారత్ ఓటమి దాదాపు ఖాయమైంది. ఆఖరి వికెట్‌గా రేణుకా సింగ్ వెనుదిరగడంతో కివీస్ 58 పరుగుల తేడాతో గెలుపొందింది. న్యూజిలాండ్ బౌలర్లలో రోస్‌మేరీ మెయిర్(419) అద్భుతంగా రాణించింది.

## గ్వాలియర్‌లో ప్రాక్టీస్ మొదలు పెట్టిన టీమిండియా

**సచిన్ డబుల్ సెంచరీ చేసింది ఇక్కడే**



**విశ్వంభర, క్రీడావిభాగం:** ఇటీవలే బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌ను టీమ్ ఇండియా వైట్ వాష్ చేసింది. ఈ నేపథ్యంలో త్వరలో జరగనున్న టీ20 సిరీస్‌పై కూడా కన్నేసింది. అక్టోబరు 6న గ్వాలియర్ నగరంలో కొత్తగా నిర్మించిన 'శ్రీమంత్ మాధవరావు సింధియా క్రికెట్ స్టేడియం'లో భారత్, బంగ్లాదేశ్ జట్లు తొలి టీ20లో తలపడనున్నాయి. అందులో భాగంగా ఇరు జట్లు గ్వాలియర్ చేరుకున్నాయి. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియా నెట్ సెషన్‌లో విపరీతంగా చెమటలు పట్టిస్తుంది. ఈ సందర్భంగా టీమిండియా ఫీల్డింగ్ కోచ్ టి.దిలీప్ ఆధ్వర్యంలో ఫీల్డింగ్‌లో కొన్ని టిప్స్ చెప్పాడు. క్యాచ్ లు పట్టడం, త్రో చేయడం వంటివి ప్రాక్టీస్ చేశారు. అయితే 14 ఏళ్ల తర్వాత గ్వాలియర్ నగరంలో ఇంటర్నేషల్ క్రికెట్ మ్యాచ్ జరగనుండటం గమనార్హం.

**సచిన్ డబుల్ సెంచరీ తర్వాత నో మ్యాచ్**

గ్వాలియర్ నగరంలో 14 ఏళ్ల తర్వాత అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ జరగబోతోంది. ఇక్కడ చివరి మ్యాచ్ 2010లో జరిగింది. రూప్ సింగ్ స్టేడియం వేదికగా జరిగిన ఆ మ్యాచ్‌లో భారత్‌దక్షిణాఫ్రికా జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో టీమ్ ఇండియా దిగ్గజం సచిన్ టెండూల్కర్ వన్డే క్రికెట్‌లో మొదటి డబుల్ సెంచరీని చేశాడు. దీంతో టీమ్ ఇండియా 153 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే గ్వాలియర్ లో సుదీర్ఘ కాలం తర్వాత అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ జరగనుండటం వల్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

షెడ్యూల్ మార్పుతో గ్వాలియర్‌కు అవకాశం అయితే తొలుత భారత్ బంగ్లాదేశ్ మధ్య తొలి టీ20ని హిమాచల్ ప్రదేశ్ లోని ధర్మశాలలో నిర్వహించాలని బీసీసీఐ భావించింది. అక్కడ స్టేడియం పునరుద్ధరణ పనులు జరుగుతుండడం వల్ల వేదికను ఇటీవలే మార్చింది. గ్వాలియర్ లోని 'శ్రీమంత్ మాధవరావు సింధియా క్రికెట్ స్టేడియం'లో నిర్వహించేందుకు సిద్ధమైంది. దీంతో 14 ఏళ్ల తర్వాత గ్వాలియర్ నగరంలో అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ జరగనుంది.

**గ్వాలియర్‌లో 10 వన్డేలు ఆడిన భారత్**

గ్వాలియర్ నగరంలోని రూప్ సింగ్ స్టేడియంలో మొదటి అంతర్జాతీయ మ్యాచ్ 1988లో జరిగింది. ఆ మ్యాచ్ లో భారత్ పై వెస్టిండీస్ 73 పరుగుల తేడాతో విజయం సాధించింది. గ్వాలియర్ లో ఇప్పటివరకు టీమ్ ఇండియా మొత్తం 10 వన్డేలు ఆడగా, అందులో 8 గెలిచింది. రెండింట్లో ఓటమిపాలైంది.

## వెస్టిండీస్‌పై సఫారీల ఘన విజయం




**దుబాయ్:** మహిళల టీ20 ప్రపంచకప్ 9వ ఎడిషన్‌లో దక్షిణాఫ్రికా శుభారంభం చేసింది. గ్రూప్‌బిలో భాగంగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో సఫారీ అమ్మాయిలు 10 వికెట్ల తేడాతో మాజీ ఛాంపియన్ వెస్టిండీస్‌ను చిత్తుగా ఓడించారు. ఈ మ్యాచ్‌లో ముందు బ్యాటింగ్ చేసిన వెస్టిండ్‌కు దక్షిణాఫ్రికా బౌలర్లు కట్టుదిట్టమైన బౌలింగ్‌తో హడలెత్తించారు. వీరి ధాటికి కరీబియన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 118 పరుగులే చేసింది. స్టేఫనే టేలర్ (44; 41 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్) మినహా మిగతా బ్యాటర్లు రాణించలేక పోయారు. సఫారీ బౌలర్లలో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ నొన్కులులెకో లబా 4 వికెట్లతో విజృంభించగా.. మారిజానే కాప్ పొదుపుగా బౌలింగ్ చేసి 2 వికెట్లు పడగొట్టింది. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన దక్షిణాఫ్రికాకు ఓపెనర్లు తంజీమ్ బ్రిట్స్, కెప్టెన్ లౌరా వొల్వార్డ్ట్ అదిరే ఆరంభాన్ని అందించారు. తొలి బంతి నుంచే చెలరేగి ఆడిన వీరు అజేయ అర్ధ శతకాలతో తమ జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించారు. దీంతో సఫారీ జట్టు 17.5 ఓవర్లలోనే వికెట్ నష్ట పోకుండా ఆడుతూ పాడుతూ భారీ విజయాన్ని నమోదు చేసుకుంది. చివరి వరకు అజేయంగా నిలిచిన లౌరా 55 బంతుల్లో 7 ఫోర్లతో 59 పరుగులు చేయగా.. తంజీమ్ 52 బంతుల్లో 6 ఫోర్ల సహాయంతో 57 పరుగులు చేసింది.




## నేటి నుండి భారత్-బంగ్లా టీ20 టిక్కెట్లు విక్రయం

### హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు

**విశ్వంభర, హైదరాబాద్:** ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఈనెల 12వ తేదీన జరగనున్న భారత్‌బంగ్లాదేశ్ మూడో టీ20 మ్యాచ్ టిక్కెట్లను శనివారం నుంచి విక్రయిస్తున్నట్టు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు వెల్లడించారు. టిక్కెట్లను పూర్తిగా ఆన్‌లైన్‌లోనే విక్రయిస్తున్నామని, ఆఫ్‌లైన్ కౌంటర్లలో టిక్కెట్లు అమ్మడం లేదని పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం 12.30 గంటల నుంచి పేటీఎం ఇన్‌సైడర్ యాప్ లేదా వెబ్‌సైట్‌లో టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చునని తెలిపారు. టిక్కెట్ల ప్రారంభ ధర రూ.750 కాగా గరిష్ఠ ధర రూ.15 వేలు వరకు ఉన్నాయని, సామాన్య అభిమానులను దృష్టిలో పెట్టుకుని ప్రారంభ టిక్కెట్‌ను రూ.750కే విక్రయిస్తున్నామని చెప్పారు. ఆన్‌లైన్‌లో బుక్ చేసిన టిక్కెట్లను ఈనెల 8 నుంచి 12 తేదీ వరకు సికింద్రాబాద్‌లోని జింఖానా స్టేడియంలో రిడంషన్ చేసుకోవాలని చెప్పారు. ఉదయం 11 నుంచి రాత్రి 7 గంటల వరకు ఆన్ లైన్ బుక్ చేసిన టిక్కెట్ ప్రింట్, ప్రభుత్వ గుర్తింపు గల ఏదైనా ఐడీ కార్డు చూపించి టిక్కెట్లు తీసుకోవచ్చు అని తెలిపారు.

## టెస్టు ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి జస్ప్రీత్ బుమ్రా



**విశ్వంభర, క్రీడా-విభాగం:** టెస్టు ర్యాంకింగ్స్ లో టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ప్రపంచ టాప్ ఫాస్ట్ బౌలర్‌గా నిలిచాడు. ఆ తర్వాత.. మరో టీమిండియా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఉన్నాడు. బుమ్రా ఇటీవల బంగ్లాదేశ్‌తో ఆడిన రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. దీంతో.. ఐసీసీ తాజా టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. మరోవైపు.. యువ బ్యాట్స్‌మెన్ యశస్వి జైస్వాల్, వెటరన్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ కూడా టెస్ట్ ర్యాంకింగ్స్‌లో మెరుగుపడ్డారు. భారత్, బంగ్లాదేశ్ మధ్య జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో బుమ్రా 11 వికెట్లు పడగొట్టాడు. దీంతో.. ఒక్క స్థానానికి ఎగబాకి అగ్రస్థానానికి చేరుకున్నాడు. 870 పాయింట్లతో నెంబర్ వన్ స్థానంలో ఉన్నాడు. అశ్విన్ రెండో స్థానంలో 869 పాయింట్లతో ఉన్నాడు. టెస్ట్ ర్యాంకింగ్స్‌లో బుమ్రా అగ్రస్థానానికి చేరుకోవడం ఇది రెండోసారి. అంతకుముందు ఈ ఏడాది ఫిబ్రవరిలో, ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్ తర్వాత మొదటి స్థానంలో నిలిచాడు. ఆ తర్వాత మూడు స్థానాలు దక్కించుకున్నాడు. టాప్ టెస్ట్ బౌలర్‌గా అవతరించిన తొలి భారత ఫాస్ట్ బౌలర్‌గా నిలిచాడు. బుమ్రా కంటే ముందు.. భారత మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ టెస్ట్ బౌలర్లలో అత్యధిక ర్యాంక్ సాధించిన ఏకైక భారతీయ బౌలర్‌గా ఉన్నాడు. డిసెంబర్ 1979, ఫిబ్రవరి 1980 మధ్య రెండవ స్థానంలో నిలిచాడు. ఇదిలా ఉంటే.. బంగ్లాదేశ్‌కు చెందిన మెహదీ హసన్ మిరాజ్ నాలుగు స్థానాలు ఎగబాకి 18వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. స్పిన్నర్ షకీబ్ అల్ హసన్ 28వ స్థానంలో ఉన్నాడు. మరోవైపు.. బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన యువ బ్యాట్స్‌మెన్ యశస్వి జైస్వాల్ రెండు స్థానాలు ఎగబాకి మూడో స్థానానికి చేరుకున్నాడు. 792 పాయింట్లతో ఉండగా.. నాలుగు ఇన్నింగ్స్‌ల్లో అతను 47.25 సగటుతో 189 పరుగులు చేశాడు. అందులో మూడు అర్ధ సెంచరీలు సాధించాడు. బ్యాట్స్‌మెన్ టెస్టు ర్యాంకింగ్స్‌లో జో రూట్ అగ్రస్థానంలో ఉండగా, కేన్ విలియమ్సన్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. మరోవైపు.. కోహ్లీ ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో టాప్ 10 లో ఉన్నాడు. కాన్పూర్ టెస్టులో 47, 29* పరుగుల ఇన్నింగ్స్‌లు ఆడి భారత విజయంలో ముఖ్యమైన పాత్ర పోషించాడు. దీంతో ఐసీసీ తాజా టెస్టు ర్యాంకింగ్స్‌లో ఆరో స్థానంలో ఉన్నాడు. పంత్ మూడు స్థానాలు కోల్పోయి.. తొమ్మిదో స్థానంలో ఉన్నాడు.

## టీ-20 మ్యాచ్.. పటిష్ట బందోబస్తు



**విశ్వంభర, హైదరాబాద్:** ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో అక్టోబర్ 12 న భారత్ బంగ్లాదేశ్ మధ్య మూడో టీ20 మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీసీపీలు, ఏసీపీలు, జీహెచ్ఎంసీ, ఫైర్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మ్యాచ్ నిర్వహణకు అవసరమైన అన్ని రకాల భద్రత పరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం గొప్ప అవకాశం అని, ఎన్ని సవాళ్ళు ఎదురైనా తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్టు పేర్కొన్నారు.

టికెట్ల పంపిణీలో ఎటువంటి గందరగోళం లేకుండా చూడాలని నిర్వహణ బృందానికి సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. సాధారణ వాహనదారుల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా, ఉప్పల్ ప్రధాన రహదారి మీద ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

స్టేడియం పరిసరాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరి కదలికలూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. నకిలీ టికెట్లు అమ్మేవారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని, టికెట్ల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, ఎటువంటి పుకార్లనూ నమ్మవద్దని తెలిపారు.

# మార్కెట్‌లోకి నిస్సాన్ కొత్త మాగ్నైట్




**విశ్వంభర, బిజినెస్ :** సరికొత్త రూపం సంతరించుకున్న నిస్సాన్ మాగ్నైట్ ఎట్టకేలకు భారత్‌లో విడుదలైంది. దీని ధర (ఎక్స్‌షోరూమ్) రూ. 5.99 లక్షల నుండి ప్రారంభమవుతుంది. ఇది విసియా, విసియా ప్లస్, ఏసెంటా, ఎన్‌కనెక్టా, టెక్నా, టెక్నా ప్లస్ అనే ఆరు వేరియంట్‌లలో, రెండు ఇంజన్ ఆప్షన్‌లతో లభిస్తుంది. నిస్సాన్ మాగ్నైట్ తొలిసారిగా 2020లో పరిచయమైంది. అప్పటి నుంచి కంపెనీలో ప్రధాన మోడల్ కారుగా ఉంటూ వచ్చింది. 2023 ఏప్రిల్‌లో ఈ మోడల్‌ను కంపెనీ నిలిపేసింది. ఎగుమతులతో కలుపుకొని మొత్తం 1.5 లక్షల మాగ్నెట్ కార్లను విక్రయించినట్లు కంపెనీ చెబుతోంది. ఆకర్షణీయమైన లుక్‌తో ఉండే ఈ కారును మరింత ఆకర్షణీయంగా ఫేస్‌లిఫ్ట్ చేసి 2024 మోడల్‌గా కంపెనీ విడుదల చేసింది.

తాజా నిస్సాన్ మాగ్నైట్ పాత ఫీచర్లతోనే వచ్చినప్పటికీ డిజైన్ పరంగా కొన్ని మార్పులు చేశారు. ముందు భాగంలో సరికొత్త ఫ్రంట్ బంపర్‌తో పాటు ఫ్రంట్ గ్రిల్ ఇచ్చారు. అలాగే ఆటోమెటిక్ ఎల్ఈడీ హెడ్‌లైట్లు బై ఫంక్షనల్ ప్రొజెక్టర్‌తో ఇచ్చారు. అల్లాయ్ వీల్స్ కొత్త డిజైన్లో ఉన్నాయి. వెనకవైపు టెయిల్ ల్యాంప్స్ ప్రత్యేకమైన డీటైలింగ్, స్మోక్‌డ్ ఎఫెక్ట్‌తో ఇచ్చారు. రియర్ బంపర్ డిజైన్ కూడా మార్చారు.

ఇక ఇంటీరియర్ విషయానికి వస్తే.. క్యాబిన్ మొత్తానికి మార్చకుండా చిన్నపాటి మార్పులు చేశారు. లోపలవైపు లెదర్ ట్రీట్‌మెంట్ ఇచ్చారు. ఆటో డిమ్మింగ్ ఐఆర్‌వీఎం, వైర్‌లెస్ చార్జర్ సరికొత్త ఆకర్షణగా చెప్పుకోవచ్చు. మరోవైపు సేఫ్టీ ఫీచర్లలో భాగంగా ఆరు ఎయిర్ బ్యాగులు, హైస్పీడ్ అలర్ట్ సిస్టమ్, ఐసోఫిక్స్ చైల్డ్ సీట్ మౌంట్‌లు, హిల్ స్టార్ట్ అసిస్ట్, హైడ్రాలిక్ బ్రేక్ అసిస్ట్ వంటి ఫీచర్లు ఉన్నాయి.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**విశ్వంభర, బిజినెస్ :** శుక్రవారం దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలతో ప్రారంభమయ్యాయి. ట్రేడింగ్ ప్రారంభంలోనే సెన్సెక్స్ 354 పాయింట్లు, నిఫ్టీ 114 పాయింట్లు కోల్పోయాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతుండడం, అంతర్జాతీయ మార్కెట్లలో ముడిచమురు ధరలు అమాంతం పెరగడం వల్ల దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాలను చవిచూశాయి. ఈ ప్రభావం శుక్రవారం కూడా కొనసాగింది.

బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాప్ రెండు రోజుల క్రితం రూ.475 లక్షల కోట్లు కాగా, శుక్రవారం మార్కెట్ ముగిసిన తర్వాత రూ.461 లక్షల కోట్లకు పడిపోయింది. రెండు ట్రేడింగ్ సెషన్లలోనే భారత ఇన్వెస్టర్లు రూ.14 లక్షల కోట్లకు పైగా నష్టపోయారు.

సెన్సెక్స్ శుక్రవారం 808 పాయింట్లు నష్టపోయి 81,688 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 235 పాయింట్లు క్షీణించి 25,014 వద్ద స్థిరపడింది. మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, నెస్లే, ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఐటీసీ, హెచ్‌యూఎల్, పవర్ గ్రిడ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, రిలయన్స్, బజాజ్ ఫిన్ సర్వ్, ఐసీఐసీఐ బ్యాంకు, ఎన్టీపీసీ టాప్ లూజర్‌గా నిలిచాయి. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, విప్రో, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంకు, టీసీఎస్, ఎస్బీఐ టాప్ గెయినర్లుగా నిలిచాయి.

మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 550 పాయింట్లు, నిఫ్టీ స్మాల్ క్యాప్ 193 పాయింట్లు క్షీణించింది. రంగాలవారీగా చూస్తే ఆటో, ఫిన్ సర్వీస్, ఫార్మా, ఎఫ్ఎంసీజీ, మెటల్, రియాల్టీ, ఎనర్జీ, సర్వీసెస్ రంగాలు నష్టాల్లో ముగిశాయి.

# జాన్వీ నటన అద్భుతం

## అనన్య పాండే




కమర్షియల్ సినిమాలు చేయడం సులభం కాదన్నారు నటి అనన్య పాండే. తన తాజా చిత్రం 'కంట్రోల్' ప్రమోషన్స్‌లో భాగంగా మీడియాతో మాట్లాడుతూ ఆమె జాన్వీకపూర్ నటించిన 'దేవర' పస్తావన తెచ్చారు. 'దేవర'లో జాన్వీ పాత్ర నిడివి తక్కువ ఉందని కొందరు విమర్శించిన విషయం తెలిసిందే. ఈక్రమంలో అనన్య దీని గురించి మాట్లాడారు. ''కమర్షియల్ సినిమాల్లో నటించడం సులభమని ప్రేక్షకులు భావిస్తారు. కానీ, అలాంటి సినిమాల్లో నటించడం అనేది ఒక కళ. జాన్వీ ఇటీవల వచ్చిన 'దేవర'లో అద్భుతంగా నటించారు. ప్రత్యేకించి 'చుట్టమల్లే..' సాంగ్‌లో ఆమె హావభావాలు చాలా బాగున్నాయి. ఒకే సమయంలో డ్యాన్స్‌లో అన్ని ఎక్స్‌ప్రెషన్స్ ఇవ్వడం కష్టం'' అని ప్రశంసించారు. ఇక తన కెరీర్ గురించి అనన్య మాట్లాడుతూ.. ''కంట్రోల్'లో కొత్తగా ప్రయత్నించాను. యాక్షన్ చిత్రాలతో పాటు హారర్ సినిమాల్లోనూ నటించాలనుంది. స్క్రిప్ట్ చదువుతున్నప్పుడు నేను ప్రేక్షకుడి కోణం నుంచి ఆలోచిస్తాను. దాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారని నమ్మినప్పుడే అంగీకరిస్తాను. నటీనటులు కొత్తగా ప్రయత్నిస్తేనే ఎదుగుదల ఉంటుంది. ప్రస్తుతం హాలీవుడ్ తరహా చిత్రాలు ఇక్కడ కూడా రూపొందుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది' అని చెప్పారు. అనన్య తాజా చిత్రం 'కంట్రోల్' విషయానికొస్తే.. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఇది అందుబాటులో ఉంది. ఇందులో అవస్థి పాత్రలో అనన్య నటించగా.. విహాన్ సుమత్ కీలకపాత్ర పోషించారు. మన జీవితాలు ఈ డిజిటల్ ప్రపంచం నియంత్రణలో ఉన్నాయా..? లేదా మనమే వాటిని నియంత్రిస్తున్నామా..? అనే ఆసక్తికరమైన అంశాలతో విక్రమాదిత్య మోత్వానే సైబర్ థ్రిల్లర్‌గా దీన్ని రూపొందించారు.

# పాపులర్ విలన్ మోహన్‌రాజ్ కన్నుమూత

సౌత్ సినిమా ఇండస్ట్రీలో విషాదం నెలకొంది. 90లలో పాపులర్ నటుడు, క్రూయల్ విలన్‌గా పేరు దక్కించుకున్న మోహన్‌రాజ్ తుదిశ్వాస విడిచారు. కేరళ రాష్ట్రానికి చెందిన మోహన్ రాజ్ మలయాళంతో పాటు తెలుగు, తమిళ భాషల్లో రెండు వందలకు పైగా సినిమాలు చేశారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న సినీ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. ఆయనకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన సినిమాల గురించి ఆయన అభిమానులు సోషల్ మీడియాలో గుర్తు చేస్తున్నారు. మోహన్‌లాల్ హీరోగా 1989లో వచ్చిన కిరీడామ్ అనే సినిమాతో మలయాళ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఆయన ఆ సినిమాలో జోస్ అనే గ్యాంగ్‌స్టర్ పాత్రలో తన విలనిజంతో ఆడియెన్స్‌ను భయపెట్టారు. ఈ సినిమా మోహన్ రాజ్ సినీ జీవితాన్ని మలుపుతిప్పింది. కిరిక్కాడాన్ జోస్‌గానే అతడు పాపులర్ అయి ఆ పేరుతోనే చాలా సినిమాలు చేశారు. స్టార్ విలన్స్‌లో ఒకరిగా పేరు తెచ్చుకున్నారు. మోహన్‌లాల్, మమ్ముట్టితో సహా సౌత్‌లోని అగ్ర నటీనటులందరితో సినిమాలు చేశారు. ఈ కోవలో 1990 నుంచి 2008 వరకు బ్రేక్ లేకుండా ఏడాదికి ఐదారు సినిమాలు చేస్తూ వచ్చారు.1990లో రాజశేఖర్ హీరోగా వచ్చిన రౌడీయిజం నశించాలి అనే మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. ఆపై బాలకృష్ణ లారీ డ్రైవర్ సినిమాలో గుడివాడ రౌడీ పాత్రతో తెలుగు ప్రేక్షకులకు చేరువయ్యారు. లారీ డ్రైవర్ తర్వాత తెలుగులో ఫుల్ బిజీగా మారిన మోహన్‌రాజ్ తెలుగులో ఎక్కువగా బాలకృష్ణ సినిమాల్లో విలన్‌గా కనిపించారు. వీరి కాంబోలో నిప్పు రవ్వ, బొబ్బిలి సింహం, లారీ డ్రైవర్, రౌడీ ఇన్స్‌పెక్టర్, పవిత్ర ప్రేమ, సమర సింహారెడ్డి, నరసింహా నాయుడు, చెన్నకేశవరెడ్డి. పలనాటి బ్రహ్మ నాయుడు, ఖైదీ ఇన్స్పెక్టర్ వంటి సినిమాలొచ్చాయి.







# ఆరు అవార్డులు సొంతం చేసుకున్న గాయని ఎస్.జె.జనని

ప్రముఖ సంగీత దర్శకురాలు, సినీ నేపథ్యగాయనిగా గుర్తింపు పొందిన ఎస్.జె.జననికి సీఎల్ఈఎఫ్ మ్యూజిక్ అవార్డులు-2024లో పంట పడింది. ఆమె ఏకంగా ఆరు అవార్డులను సొంతం చేసుకున్నారు. తాజాగా ముంబై వేదికగా రేడియో అండ్ మ్యూజిక్ ఆధ్వర్యంలో నాలుగో ఎడిషన్ సీఎల్ఈఎఫ్ అవార్డుల ప్రదానం జరిగింది. ఇందులో ఆమె సంగీతం సమకూర్చిన 'రైల్' చిత్రానికి ఏకంగా నాలుగు విభాగాల్లో అవార్డులు వరించాయి. మరో రెండు అవార్డులను భక్తి పాటల ఆల్బమ్‌కు గెలుచుకున్నారు. ఇందులో జననికి ఉత్తమ సంగీత దర్శకురాలు (రైల్), ఉత్తమ నేపథ్య గాయని (రైల్), ఉత్తమ సినీ గేయం (రైల్), బెస్ట్ మ్యూజిక్ అరేంజర్ (రైల్) కేటగిరీల్లో అవార్డులను అందుకున్నారు. అలాగే, 'శివనే శివనే ఓం' అనే డివోషనల్ ఆల్బమ్‌కు బెస్ట్ కంపోజర్, బెస్ట్ ఆల్బమ్ సాంగ్ విభాగాల్లో మరో రెండు అవార్డులను సొంతం చేసుకున్నారు. ఒకే వేదికపై ఏకంగా ఆరు అవార్డులను గెలుచుకోవడం ఆ దేవుని దయ అని ఆమె ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

# సినిమా ఫ్లాప్ అయితే హీరోయిన్ అన్ లక్కీ అంటారు

**దక్షిణాది చిత్ర పరిశ్రమనుద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు నటి మాళవికా మోహనన్ . హీరోలకు ఇచ్చినంత ప్రాధాన్యత నటీమణులకు ఇవ్వరన్నారు. 'యుధ్రా' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో ఆమె ఈ కామెంట్స్ చేశారు. సినిమా విజయం సాధిస్తే హీరోలకు భారీ కానుకలు అందిస్తారని.. కానీ హీరోయిన్స్‌కు మాత్రం అలా ఏమీ ఇవ్వరని, వారిని పెద్దగా గుర్తించరని తెలిపారు. ఇక ఏదైనా సినిమా పరాజయం పాలైతే హీరోయిన్ అన్ లక్కీ అని.. ఆమె వల్లే సినిమా ఫ్లాప్ అయిందన్నట్లు చూస్తారని వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి. కేరళకు చెందిన మాళవికా మోహనన్ 2013లో నటిగా కెరీర్ ఆరంభించారు. 'పట్టం పోల్' మూవీతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. అనంతరం, మలయాళం, కన్నడ, తమిళ చిత్రాల్లో యాక్ట్ చేశారు. ఆమె నటించిన 'తంగలాన్' ఇటీవల విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. సిద్ధాంత్ చతుర్వేది హీరోగా వచ్చిన 'యుధ్రా'లో ఆమె నటించి హిందీలోనూ మంచి ఫేమ్ సొంతం చేసుకున్నారు. మాళవికా ప్రస్తుతం 'రాజా సాబ్' కోసం వర్క్ చేస్తున్నారు. ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడంపై ఇదే ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడారు. ''రాజాసాబ్ రొమాంటిక్ కామెడీగా రానుంది. ఈ చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నందుకు ఆనందంగా ఉంది. ఇందులో నా పాత్రకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. ఇందులో భాగమైనందుకు అదృష్టంగా భావిస్తున్నా. సినిమా చిత్రీకరణ కూడా చివరి దశలో ఉంది. ప్రభాస్ చాలా మంచి వ్యక్తి. ఆయన ఇంటి భోజనం రుచికరంగా ఉంటుంది'' అని ఆమె తెలిపారు.**







# 'దేవర'లో చేరిన దావుది సాంగ్

దేవర బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో తాజాగా మేకర్స్ ఓ అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు. శుక్రవారం నుంచి దావూది అంటూ సాగే పాటను జత చేస్తున్నట్లు తెలిపారు. మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటించిన భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. కొరటాల శివ దర్శకత్వం, జాన్వీ కపూర్ హీరోయిన్‌గా, బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో నటించగా ఇటీవల ప్రేక్షకుల మందుకు వచ్చిన ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ. సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమా సెప్టెంబర్ 27న వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా విడుదలై కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. ఈ క్రమంలో గురువారం రాత్రి దేవర టీమ్ అంతా హైదరాబాద్ పార్క్ హయత్‌లో గ్రాండ్ పార్టీ చేసుకుంది. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ఓ అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు. సినిమాలో దావూది అంటూ పాటను జత చేస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్, జాన్వీ కపూర్‌లపై చిత్రీకరించిన ఈ లిరికల్ వీడియోను సినిమా విడుదలకు ముందే రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇద్దరూ పోటీపడి మరీ ఈ పాటలో చిందులు వేశారు. తీరా మూవీ రిలీజ్ అయ్యాక చూస్తే సినిమాలో పాట లేకపోవడంతో ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ తిరిగి ఆ పాటను సినిమాలో కలపాలని భావించింది. ఈ క్రమంలో ప్రపంచవ్యాప్తంగా సినిమా ప్రదర్శిస్తున్న అన్ని థియేటర్లలో దావుది పాటను జత చేయనున్నారు.

# ఇమ్యూనిటీ పవర్ పెరగాలంటే పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలు!



**విశ్వంభర, ఫీచర్ :** రోగ నిరోధక శక్తి మనకు ప్రకృతి సిద్ధంగానే వస్తుంది. అయితే, కాలంతోపాటు మన జీవనశైలి, ఆహారపు అలవాట్లు మారిపోతున్నాయి. దీంతో మనలో స్వయం సిద్ధంగా ఉండే రోగ నిరోధక శక్తి తగ్గిపోయి చిన్న ఇన్ఫెక్షన్లకే అనారోగ్యం బారినపడే పరిస్థితులు తలెత్తుతున్నాయి. అసలు రోగ నిరోధక శక్తి అంటే ఏంటి? అది మనకు ఎలా సమకూరుతుంది? ఈ ఇమ్యూనిటీ పవర్ పెరగాలంటే ఎలాంటి ఆరోగ్య సూత్రాలు పాటించాలి? ఏ ఆహారం తీసుకోవాలి? మొదలైన విషయాలను తెలుసుకుందాం.

మన రక్తంలోని తెల్ల రక్తకణాలు శరీరానికి సైనికుల్లా పనిచేస్తాయి. ఇవి బయటి పరిసరాల నుంచి దాడిచేసే ఇన్ఫెక్షన్లు, బ్యాక్టీరియాను శరీరంలోకి చొరబడకుండా రక్షిస్తాయి. ఒకవేళ కొవిడ్ 19 లాంటి వైరస్‌లు శరీరంలోకి ప్రవేశిస్తే, వాటితో తెల్ల రక్తకణాలు పోరాడతాయి. ఈ విధంగా పోరాడే తెల్ల రక్తకణాల సంఖ్యను లేదా శక్తినే రోగ నిరోధక శక్తి అని పేర్కొంటారు. ఇది మనం తీసుకునే రోజువారీ ఆహారం, శారీరక శ్రమతోనే లభిస్తుంది.

**ఇమ్యూనిటీకి బాటలు**

- వ్యక్తిగత పరిశుభ్రత పట్ల శ్రద్ధ చూపాలి. భోజనానికి ముందు, మల, మూత్ర విసర్జన తర్వాత కాళ్లు, చేతులను శుభ్రంగా కడుక్కోవాలి.
- రోగ నిరోధక శక్తికి ఆహారపు అలవాట్లతోపాటు వ్యాయామం, తగినంత నిద్ర చాలా అవసరం.
- నడకకు వెళ్లే వాళ్లు రోజుకు కనీసం ఏడు వేల నుంచి ఎనిమిది వేల అడుగులు వేయాలి.
- డెస్క్ ఉద్యోగాల్లో ఉన్నవాళ్లు గంటకు ఒక్కసారైనా కూర్చున్న చోటు నుంచి లేచి, కొంచెం దూరం నడవాలి.
- స్కిప్పింగ్ వల్ల కాళ్ల కండరాలు, రక్త ప్రసరణ మెరుగుపడుతుంది.
- 60 ఏళ్లు దాటినవాళ్లు స్కిప్పింగ్ చేయలేని పరిస్థితుల్లో సైక్లింగ్ చేయవచ్చు.
- వయసులో ఉన్నవాళ్లయితే జాగింగ్, రన్నింగ్, స్విమ్మింగ్ చేయడం ఉత్తమం. లేదంటే శారీరక, మానసిక ఉల్లాసాన్ని ఇచ్చే ఏవైనా క్రీడలు ఆడాలి.
- యోగా చేస్తే శరీరం ఫ్లెక్సిబిలిటీ పెరుగుతుంది. ప్రాణాయామం వల్ల మెదడు, ఇతర అవయవాలకు తగినంత ఆక్సిజన్ అందుతుంది.

**ఆహారంతో రోగ నిరోధకత**

రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలంటే విటమిన్-సి, విటమిన్-ఇ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి. పల్లీలు, పిస్తాపప్పు, ఎండుద్రాక్ష, కుంకుమపువ్వులో సరిపడా యాంటి ఆక్సిడెంట్స్ ఉంటాయి.

పసుపు, తులసి, అల్లం, వెల్లుల్లిలో యాంటి ఆక్సిడెంట్లతోపాటు యాంటిబ్యాక్టీరియల్ గుణాలు కూడా ఉంటాయి.

**విటమిన్-సి ఉన్న పదార్థాలు**

నారింజ
బత్తాయి
నిమ్మ మొదలైన సిట్రస్ జాతి పళ్లు

విటమిన్-ఇ ఉన్న పదార్థాలు

అవకాడో
కివీ
బాదం
పాలకూర
బొప్పడి పండు

**ఆహారంతోపాటు హైడ్రేషన్..**

వర్షకాలం, చలికాలంలో రోజుకు 2 నుంచి 3 లీటర్ల నీరు, వేసవిలో అయితే 4 లీటర్ల నీరు తప్పనిసరిగా తాగాలి. వానాకాలంలో కూరగాయలు, ఆకుకూరలు శుభ్రంగా కడిగాకే వాడుకోవాలి. వర్షకాలంలో టైఫాయిడ్ సహా వివిధ వ్యాధులు రావడానికి కలుషితమైన నీరే ప్రధాన కారణం. కాబట్టి వర్ష రుతువులో బయటి ఆహార పదార్థాలను సాధ్యమైనంత వరకు దూరం పెట్టడమే ఉత్తమం. ఇక మాంసాహారులు మాంసాన్ని చక్కగా శుభ్రం చేసి బాగా ఉడికించి తినాలి. చేపల్లో విటమిన్- ఇ, ఒమేగా- 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండెకు మేలుచేస్తాయి.

**మంచి నిద్ర ఎంతో మంచిది**

మనిషికి ఆహారం, వ్యాయామం ఎంత ముఖ్యమో నాణ్యమైన నిద్ర అంతే ప్రధానం. ప్రతిరోజూ వయసుతో నిమిత్తం లేకుండా కనీసం ఆరు నుంచి ఎనిమిది గంటల నాణ్యమైన నిద్ర అవసరం. రాత్రివేళ త్వరగా పడుకుని పొద్దునే తొందరగా లేచి చేసే వ్యాయా మం మంచి ఫలితాలను ఇస్తుందని వివిధ అధ్యయనాలు వెల్లడించాయి.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

ఫ్లూ వంటి విషజ్వరాలు వ్యాపించకుండా ఉండాలంటే బయటికి వెళ్లినప్పుడు మాస్క్ ధరించాలి. ప్రతి సంవత్సరం ఫ్లూ లాంటి విషజ్వరాలకు టీకాలు వేయించుకుంటే ఇన్ఫెక్షన్ల వల్ల తలెత్తే ఇబ్బందులు చాలావరకు తగ్గుతాయి. పెంపుడు జంతువులకు టీకాలు వేయించాలి. జంతువుల ద్వారా సోకే ఇన్ఫెక్షన్ల గురించి అవగాహన పెంచుకోవాలి. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. రోజూ పొద్దునే ఓ ఇరవై నిమిషాలపాటు ఎండలో గడిపితే శరీరంలో విటమిన్ డి తగినంతగా ఉత్పత్తి అవుతుంది. రోగ నిరోధక శక్తి నిర్వహణలో విటమిన్- డి కూడా కీలకపాత్ర పోషిస్తుంది.

విటమిన్- డి తక్కువ ఉన్నవాళ్లు డాక్టర్ల సూచన మేరకు సప్లిమెంట్స్ తీసుకోవాలి. జ్వరం, దగ్గు, జలుబు, ర్యాషెస్ వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

రోగ నిరోధక శక్తి పెరగడానికి వ్యాయామం, ఆహారం మాత్రమే కాకుండా ఇతర జాగ్రత్తలు కూడా తీసుకోవాలి.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com